

2లో...

## యూరియాను వ్యవసాయానికి కాకుండా ఇతర పనులకు మళ్లిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం

నల్గొండ జిల్లాలో ఎరువులకు ఎలాంటి కొరత లేదు : కలెక్టర్ ఇలా త్రిపాఠి


# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 23, జూలై 2025 16 పేజీలు




# రైతులను ఇబ్బందులు పెడితే చర్యలు

కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రులు పొంగులేటి, పొన్నం, అడ్లూరి, కొండా సురేఖ

ప్రభాతవార్త, నడిగూడెం, (సూర్యాపేట)

జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సీఎస్ రామ కృష్ణా రావు, ఇతర కార్యదర్శులతో కలిసి మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ భూ భారతిదరఖాస్తుల తిరస్కారానికి సరైన కారణాలు చూపాలన్నారు. ఆగస్టు 15 నాటికి అన్ని దరఖాస్తులు పరిష్కరించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో పేదవాడికి ఏసమస్యా రాకూడదని స్పష్టం చేశారు.

- దరఖాస్తుల తిరస్కరణకు సరైన కారణాలు చూపాలి
- భూభారతి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి
- గురుకులాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి
- సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి
- వన మహోత్సవంలో పెద్ద ఎత్తున మొక్కలు నాటాలి

2 లో..

### చేయూత పెన్షన్‌దారుల మహాగర్జనను

# జయప్రదం చేయండి

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ

భువనగిరి రూరల్ జూలై 22 ప్రభాతవార్త :

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు 6 వేలు, వృద్దులు, వితంతువులు,ఒంటరి మహిళలు, నేత, గీత,బీడీ కార్మికులతో పాటు అన్ని రకాల చేయుత పెన్షన్లను రూ.4 వేలకు

2వ పేజీలో..



# మూగ.. రోధన

వేధిస్తున్న సిబ్బంది కొరత..

భువనగిరి, ప్రభాతవార్త

పశువైద్యం గాలిలో దీపంలా మారింది. నోరుండి చెప్పుకోలేని మూగ జీవాలు మందుల కొరతతో మృత్యువాత పడాల్సిన దుస్థితి నెలకొంది. గత మూడేళ్లుగా నట్టల నివారణ మందులను నిలిపివేయడంతో మూగ జీవాల ఎదుగుదల పూర్తిగా నిల్చిపోయింది. ప్రతి మూడు మాసాలకు ఒక్కసారి పశువైద్య శాలలకు అవసరమైన మందులు, వైద్య సామాగ్రి సరఫరా చేయాల్సినా మొక్కుబడిగా పంపిణీ చేస్తూ చేతులు దులుపుకుంటున్నారు. వైద్యంకు వచ్చిన పశువులు, జీవాలు, కుక్కల లాంటి వాటికి అవసరమైన మందులు బయటకు రాసిస్తున్నారని జీవాల కాపరులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రదమ చికిత్స చేయడానికి కూడా చాలా ఆస్పత్రుల్లో అత్యవసర మందులు(లైఫ్ సేవింగ్ డ్రగ్స్)తో పాటు ప్రాణాంతకమైన వ్యాధుల నివారణ కోసం ఖరీదైన మందులు అందుబాటులో లేని దుస్థితి నెలకొంది.

వివరాలు 2 లో..

- పశువైద్యానికి మందుల కొరత
- మూడేళ్లుగా నిల్చిన నట్టల నివారణ మందులు
- జీవాల్లో నిల్చిపోతున్న ఎదుగుదల
- అవస్తల పాలౌతున్న పాడి రైతులు



# మూగ రోధన

(మొదటి పేజీ తరువాయి..)

**వేధిస్తున్న సిబ్బంది కొరత..**

మూగ జీవాలకు వైద్య సేవలు అందించాల్సిన సిబ్బంది కొరత నెలకొనడంతో పాడి రైతులు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో 427 గ్రామ పంచాయతీలు ఉన్నప్పటికీ వాటి పరిధిలో గల పాడి సంపదకు వైద్య సేవలు అందించాల్సిన సిబ్బంది కొరత ఒకవైపు, మందుల కొరత మరోవైపు వెంటాడుతుంది. పాడి సంపద పటిష్టతకు కట్టుబడి ఉంటామని పాలకుల మాటలు నీటిమీద రాతలుగానే మారుతున్నాయే తప్పా పాడి రైతులు వెన్నుదండుగా మూగ జీవాలకు వైద్యం చేయించుకోవడానికి పడరాని పాట్లు పడుతున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో జీవాల పెంపకంపై ఆదారపడి జీవన పోరాటం కొనసాగిస్తున్న గొల్ల కురుమలకు గత మూడేళ్లుగా నట్టల నివారణ మందుల పంపిణీ సమస్య వేటాడుతున్నా కనికరం చూపే నాధుడే కరువయ్యాడు. పశువైద్య శాఖ పరిధిలో కొనసాగే ఆస్పత్రుల్లో మూగ జీవాలకు వైద్యం అందించడానికి సుమారుగా 50 రకాల మందులను పంపిణీ చేయాల్సి ఉంది. మూడు నెలలకు ఒక్క సారి పశువైద్య శాలలకు మందులను సరఫరా చేయాల్సి ఉంటుంది. అందులో ఏరియా పశువైద్య శాలలకు రూ.1.80 లక్షలు, ప్రాథమిక పశువైద్య శాలలకు రూ.1.20 లక్షలు, ఉప కేంద్రాలకు రూ.80 వేల విలువచేసే మందులను సరఫరా చేయాల్సి ఉంది. మొక్కుబడిగా మందులను సరఫరా చేస్తుండటంతో స్థానిక పశువైద్య శాఖ సిబ్బంది బయటకు మందులు రాయాల్సిన పరిస్థితి దాపురించింది.

**యాదాద్రి భువనగిరి జిల్లాలో పాడి సంపద వివరాలు..**

యాదాద్రి భువనగిరి జిల్లాలో 4,47,331 గొర్రెలు, 83,783 మేకలు, సూర్యాపేట జిల్లాలో 7,79,920 గొర్రెలు, 1.40 లక్షల మేకలు, నల్లగొండ జిల్లాలో 12.50 లక్షల జీవాలు ఉన్నట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి.

సూర్యాపేట జిల్లాలో 95,148 ఆవులు, 2,89,870 గేదెలు, దున్నలు, 19.90 లక్షల కోళ్లు ఉన్నట్లు గణాంకాలు వెల్లడిస్తున్నప్పటికీ అందుకు సరిపోయే సిబ్బంది, మందుల కొరత నెలకొనడంతో పాడి రైతులు పడరాని పాట్లు పడుతున్నారు.

**అందిన కాడికి దోచుకుంటున్న ప్రైవేటు మెడికల్ ఏజెన్సీలు..**

ప్రభుత్వ పశువైద్య శాలలో మందుల కొరత వేటాడుతుండటంతో ప్రైవేటు మెడికల్ ఏజెన్సీ నిర్వాహకులు అందిన కాడికి దోచుకుంటూ మూడు పూలు.. ఆరు కాయలుగా దోచుకుంటున్నారన్న ఆరోపనలు లేకపోలేదు. వేసవి సీజన్ ముగిసి నీరు ఇంకి పోయే దశలో నట్టల బెడద ఎక్కువగా ఉంటుండటంతో దాహార్తిని తీర్చుకోవడానికి జీవాలు మురుగునీటిని తాగుతున్న తరుణంలో జలగల వ్యాధి వెంటాడుతుంది.

ఈ సమస్య నుంచి బయట పడటానికి జీవాల కాపరులు నట్టల నివారణ మందులను ప్రైవేటు మెడికల్ ఏజెన్సీల నుంచి కొనుగోలు చేయాల్సిన దుస్థితి నెలకొన్నా పట్టించుకున్న నాధుడే కరువయ్యాడు. జీవాల కాపరులకు అత్యంత ప్రాధాన్యత కలిగిన నట్టల నివారణ మందులను ముచ్చటగా మూడేళ్ల కాలం నుంచి నిలిపివేసినా ప్రత్యామ్నయ చర్యలు తీసుకోకుండా సంబంధిత అధికారులు మీనావేశాలు లెక్కిస్తున్నారని జీవాల కాపరులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు.

# రైతులను ఇబ్బంది పెడితే చర్యలు

(మొదటి పేజీ తరువాయి..)

లబ్దిదారులకు దగ్గరలోని రీచ్ ల నుండి ఉచిత ఇసుక ఇవ్వాలని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల ఆలోచనలు, ఆకాంక్షలకు అనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రూపుదిద్దుకున్న భూభారతి చట్టం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, పకడ్బందీగా అమలు చేయాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్లదేనని మంత్రి స్పష్టం చేశారు. భూ సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన అద్భుతమైన భూ భారతి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసినప్పుడే దాని ఫలితాలు సామాన్యులకు అందుతాయని అన్నారు. మూడు దఫాలుగా నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించడానికి సామాన్యులను ముఖ్యంగా రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తప్పవని, సస్పెండ్ చేయడానికైనా వెనుకాడబోమని హెచ్చరించారు. క్షేత్రస్థాయిలో రైతులను ఇబ్బంది పెడితే చర్యలు తప్పవని, సమస్యలు పునరావృతం కాకుండా చూడాలని కలెక్టర్లకు సూచించారు. రెవెన్యూ సదస్సుల్లో 8.65 లక్షల దరఖాస్తులు వచ్చాయని ఇందులో ప్రధానంగా సాదాబైనామా, సర్వేనెంబర్ మిస్సింగ్, అసైన్డ్ ల్యాండ్ , అసైన్డ్ ల్యాండ్ రెగ్యులరైజేషన్, సక్సెషన్ కు సంబంధించి సుమారు 6 లక్షల దరఖాస్తులు వచ్చాయని వీటిని ఐదు విభాగాలుగా విభజించి ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలన జరిపి ఆగస్టు 15వ తేదీలోగా పరిష్కరించాలన్నారు. సాదాబైనామాల అంశం ప్రస్తుతం కోర్టు పరిధిలో ఉందని కోర్టు తీర్పుకోసం వేచిచూడకుండా దరఖాస్తులను పరిశీలించి పరిష్కారం కోసం సిద్ధం చేసుకోవాలన్నారు. జిల్లాలోని అసైన్డ్ల్యాండ్, లబ్దిదారుల వివరాలను ఈ నెల 30వ తేదీ లోగా ప్రభుత్వానికి పంపించాలని కలెక్టర్లకు సూచించారు. దరఖాస్తుల సంఖ్యను తగ్గించుకో వడానికి ఇష్టం వచ్చిన రీతిలో తిరస్కరి ంచకూడదని, తిరస్కారానికి గల కారణాలను లిఖిత పూర్వకంగా స్పష్టంగా దరఖాస్తుదారునికి తెలియజేయాలని సూచించారు. ఇందుకు సంబంధించి రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ఈ నెల 27వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా జిపివోలకు , జె ఎన్ టి యు ఆధ్వర్యంలో లైసెన్స్ డ్ సర్వేయర్లకు పరీక్ష నిర్వహిస్తున్నామని ఇందుకు అవసరమైన ఏర్పాట్లను పకడ్బందీగా చేసి పరీక్ష సజావుగా నిర్వహించాలన్నారు. పేదవాని సొంతింటి కల నిజం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. మేస్త్రి ధరలు, చెల్లింపులు, ఇసుక, సిమెంట్, ఇనుము విషయంలో ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఏలాంటి సమస్య రాకుండా చూడాలని తెలిపారు. అలాగే ధరల నియంత్రణ కమిటీ చురుగ్గా పనిచేసేలా కలెక్టర్లు నిత్యం పర్యవేక్షి ంచాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం అవసరమైన ఇసుకను ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని , ఇది సరైన విధంగా లబ్దిదారులకు అందేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలన్నారు. లబ్దిదారులపై రవాణా భారం అధికంగా పడకుండా వీలైనంత దగ్గరలో ఇసుక అందేవిధంగా చూడాలన్నారు. బేస్మెంట్ నిర్మాణం కోసం అక్కడక్కడ అందుబాటులో ఉన్న మట్టిని తీసుకెళ్తున్న లబ్దిదారులపై పోలీసులు కేసులు నమోదుచేయడం సరైన చర్య కాదని ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా కలెక్టర్లు, ఎస్పీలు చర్యలు తీసుకోవాలన్నారు. నిరుపేదలైతే ఇల్లు కేటాయించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులున్నా కూడా ప్రతి సోమవారం చెల్లింపులు జరుపుతున్నామని అయితే సాంకేతిక సమస్యలతో కొంతమంది లబ్దిదారుల ఖాతాలో డబ్బులు జమ కావడం లేదని ఇటువంటి సమస్యలను గుర్తించి లబ్దిదారునికి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. రెండు పడక గదుల ఇండ్లకు సంబంధించి స్పెషల్ డ్రైవ్ నిర్వహించి అర్హులైన లబ్దిదారులకు కేటాయించాలన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గురుకుల పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, నాణ్యమైన భోజనం, విద్య అందించేందుకు కృషి చేయాలని అన్నారు. విద్యార్థుల బాగోగులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని అదనపు కలెక్టర్లు పరిశీలించాలని తెలిపారు. వంట గదులను శుభ్రం గా ఉంచేవిధంగా చర్యలు తీసుకోవాలని పారిశ ుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. విద్యార్థుల తల్లి దండ్రులతో పాజిటివ్ నెస్ వచ్చే విధముగా చర్యలు తీసుకోవాలని సూచించారు. మంచి భోజనం , మంచి విద్య , పరిశుభ్రత ఉంటుందని తల్లిదండ్రులు నమ్మే విధంగా వసతి గృహాలు ఉండాలని పేర్కొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించి సలహాలు సూచనలు తీసుకోవాలని అన్నారు. నెలలో ఒక్క హాలిడే రోజు జిల్లా కలెక్టర్ ప్రధానోపాధ్యాయులతో సమీక్ష నిర్వహించాలని తెలిపారు. ఒక మంచి వాతావరణాన్ని గురుకుల పాఠశాల లలో కల్పించాలని సూచించారు. ఉచిత బస్సు పథకం ప్రయాణం ద్వారా 2 కోట్ల మంది ప్రయాణించారని అన్ని బస్ డిపోలల్లో వేడుకలు చేయాలని తెలిపారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూవిద్యార్థుల ఆహార సమస్యలుపై ఎక్కడో ఒక్కచోట సమస్య తలెత్తుతుందిని, డైట్ సప్లయర్ లతో జిల్లా కలెక్టర్లు సమావేశం నిర్వహించాలని తెలిపారు. పప్పులు కూరగాయలు, మాంసం ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ నాణ్యత పాటించేలా చూడాలని అన్నారు. వంటశాలలో స్టీల్ పాత్రలను వాడేవిధంగా చూడాలని, ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి వేల కోట్ల రూపాయలు ఖర్చుపెడుతుందని ప్రభుత్వ లక్ష్యం మేర పని చేయాలని తెలిపారు. మెడికల్ డిపార్ట్మెంట్ ద్వారా కచ్చితంగా నెలలో ఒక్కసారి మెడికల్ క్యాంపు లు నిర్వహించాలని విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని అన్నారు. ప్రభుత్వం విద్యార్థుల కోసం ప్రత్యేక దృష్టి సారిస్తుందని, సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉంటూ జిల్లా కలెక్టర్లు గురుకుల పాఠశాలలలో నిరంతర తనిఖీలు చేపట్టాలన్నారు. ఆగస్టు మొదటి వారంలో దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ ముఖ్యమంత్రి చేయనున్నారని జిల్లాల్లో ఏర్పాట్లు చేయాలని తెలిపారు. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ మొక్కలు నాటు కార్యక్రమాన్ని ఉద్యమంలా చేపట్టాలన్నారు. అర్బన్ పార్కు లను అభివృద్ధి చేయాలని తెలిపారు. వన మహోత్సవంలోపెద్ద ఎత్తున మొక్కలు నాటాలని తెలిపారు. గత సంవత్సరం 95 శాతం లక్ష్యాన్ని సాధించామని ఈ సంవత్సరం నూరు శాతం లక్ష్యాన్ని సాధించాలని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన విధంగా అన్ని శాఖల అధికారులు లక్ష్యం మేర మొక్కలు నాటాలని, మొక్కల లెక్క లు పక్కాగా ఉండేందుకు జియా ట్యాగింగ్ చేయాలని తెలిపారు. మంత్రులు, కలెక్టర్లు పాల్గొ నే అధికారిక కార్యక్రమాల్లో మొక్కలు నాటాలని సూచించారు. పర్యావరణానికి మెట్టు ఇంటికో చెట్టు అనే నినాదంతో విరివిగా మొక్కలు నాటా లని స్పష్టం చేశారు. విద్యుత్తు తీగల క్రింద పెద్ద చెట్లు నాటొద్దని, పెద్దవి కాగానే కొట్టాల్సి వస్తు ందని తక్కువ ఎత్తు పెరిగే మొక్కలు వేయా లన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రోజు మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని అందుకు షెడ్యూల్ తయారు చేయాలని అధికారులకు సూచించారు.

# యూరియాను వ్యవసాయానికి కాకుండా ఇతర పనులకు మళ్లిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం

నల్గొండ ప్రతినిధి, ప్రభాతవార్త జూలై 22

యూరియాను వ్యవసాయ పనులకు కాకుండా ఇతర పనులకు దారిమళ్లిస్తే సంబంధిత ఎరువుల దుకాణం యజమానితోపాటు, సంబంధితుల పై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరించారు. నల్గొండ జిల్లాలో ఎరువులకు ఎలాంటి కొరతలేదని స్పష్టం చేశారు. మంగళవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎరువుల పై ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన"ఎరువుల ఫిర్యాదుల కేంద్రాన్ని" ,టోల్ ఫ్రీ నెంబర్ (18004251442 ) ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆగస్టు మొదటి వారంలో నాగార్జునసాగర్, మిర్యాలగూడ నియోజకవర్గాలకు సాగునీరు వస్తున్నప్పటికీ, అలాగే జిల్లా వ్యాప్తంగా ముమ్మర వ్యవసాయ సాగు, విత్తనాలు ,నాట్లు వేసే సమయంలో సైతం అవసరమైనన్ని ఎరువులను సరఫరా చేసేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని తెలిపారు. ఎరువులకు ఎవరూ కంగారు పడాల్సిన పని లేదని అన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశాల మేరకు ఎరువులను అందుబాటులో ఉంచడం జరిగిందని ,ఎవరికైనా ఎరువులకు సంబంధించి ఇబ్బంది ఉంటే ప్రత్యేకంగా ఎరువుల పై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 18004251442 కు ఫోన్ చేయాలని తెలిపారు. ఒకేసారి 30 లేదా 40 బస్తాల ఎరువులను తీసుకువెళ్లే వారి పై చర్య తీసుకుంటామన్నారు. ఎరువుల పర్యవేక్షణ కై ప్రతి మండలానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించడం జరిగిందని, తహసిల్దారులు, మండల వ్యవసాయ అధికారులు ఎరువుల దుకాణాలను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని ఆదేశించారు. మిర్యాలగూడ ఎరువుల గోదామును ఎప్పటికప్పుడు తాము సందర్శిస్తున్నామని , ఈ నెలాఖరులోగా జిల్లాకు 3000 మెట్రిక్ టన్నుల యూరియా రానున్నదని స్పష్టం చేశారు. ఎరువుల దుకాణం యజమానులు దుకాణం ముందు తప్పనిసరిగా ఎరువుల నిల్వలపై బోర్డులను ఏర్పాటు చేయాలని ,అందరికీ తెలిసే విధంగా ఎరువుల వివరాలు ప్రదర్శించాలని, ఏరోజుకారోజు ఎరువుల స్టాక్ వివరాలను అబోర్డుపై నమోదు చేయాలని చెప్పారు. ఎవరైనా ఎరువుల విషయంలో అక్రమాలకు పాటుపడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, కలెక్టర్ కార్యాలయ ఏవో మోతిలాల్, తదితరులు ఉన్నారు.

# చేయూత పెన్షన్ దారుల మహాగర్జనను జయప్రదం చేయాలి

## ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ

భువనగిరి రూరల్ జూలై 22 ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు 6 వేలు, వృద్ధులు, వితంతువులు,ఒంటరి మహిళలు, నేత, గీత,బీడీ కార్మికులతో పాటు అన్ని రకాల చేయుత పెన్షన్లను రూ.4 వేలకు పెంచాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. భువనగిరి పట్టణంలోని ఎ ఆర్ గార్డెన్స్ లో మంగళవారంవికలాంగుల, వృద్ధుల, వితంతువుల,వికలాంగుల, చేయూత పెన్షన్ దారులు నిర్వహించిన జిల్లా మహాసభకు ముఖ్య అతిథిగా హాజరైన మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ " ఎమ్మార్పీఎస్ ఉద్యమం మాదిగల కోసమే ఏర్పడిన అనేక సామాజిక సమస్యల మీద పోరాటం చేస్తూ అన్ని వర్గాల ప్రజల పక్షాన పోరాడుతుందని అన్నారు. ఎస్సీ ఎస్టీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు,తెల్లరేషన్ కార్డులకు రూ 6 కిలోల బియ్యం పెంపు, మహిళ అత్యాచారాల నిరోధానికి 36 ఫాస్ట్ ట్రాక్ కోర్టులు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ పునరుద్ధరణ మొదలగు వాటి మీద పోరాడి పాలకుల మెడలు వంచి సాధించడం జరిగిందని అన్నారు. నేడు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమానికి శ్రీకారం చుట్టామని అన్నారు. ఆగస్టు 13 న లక్షలాది మంది పెన్షన్ దారులతో మహా గర్జనను నిర్వహించి తాడోపేడో తేల్చుకుంటామని అన్నారు. ప్రతి గ్రామం నుండి చేయూత పెన్షన్ దారులు స్వచ్ఛందంగా కదలి రావాలని పిలుపునిచ్చారు. రేపటి నుండి ప్రతి గ్రామంలో నూతన ఎమ్మార్పీఎస్ కమిటీలను ఏర్పాటు చేసి దండోరా జెండా ఆవిష్కరణలు చేయాలని ఉద్యమ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి గడ్డం కాసీమ్, జిల్లా అధ్యక్షులు ధరణికోటనర్సింహ్మ, ఎమ్మార్పియస్ జిల్లా ఇంచార్జీ బీర్ల మహేందర్ మాదిగ, కో ఇంచార్జీ పల్లెర్ల సుధాకర్ మాదిగ, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగఎమ్మార్పియస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్మాదిగ, ఎమ్మార్పియస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ, దళిత ఐక్య వేదిక చైర్మన్ భట్టు రాంచంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మానవ అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు

మానవ అక్రమ రవాణా చేస్తున్న ఏనిమిది మంది అరెస్టు..

32 మంది వలస కార్మికులు

నలుగురు బాల కార్మికులను ని వెట్టి చాకిరి చెర నుంచి విముక్తుల్ని చేసిన నల్గొండ పోలీసులు ..

కేసు వివరాలు వెల్లడించిన నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్






**నల్లగొండ ప్రతినిధి, జూలై 22, ప్రభాతవార్త:** మానవ అక్రమ రవాణాకు పాల్పడ్డ బాల కార్మికులను పనిలో పెట్టుకున్నా కఠిన చర్యలు తప్పవని నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ హెచ్చరించారు. ఇతర రాష్ట్రాల నుండి వ్యక్తులను దళారుల ద్వారా రవాణా చేసుకొని వారికి వేతనాలు ఇవ్వకుండా వెట్టి చాకిరి చేయించు కుంటున్న 8 మంది పై కేసు నమోదు చేసినట్లు , నలుగురు బాల కార్మికులతో సహా 36 మంది వెట్టిచాకిరి బాధితులను రక్షి ంచినట్లు నల్గొండ జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం మీడియా సమావేశం లో ఎస్పీ శరత్ చంద్ర పవార్ వివరాలు వెల్లడించారు. కృష్ణా నది పరివాహక ప్రాంతంలో చేపల వట్టి విక్రయించే గుడిపల్లికి చెందిన జబ్బార్ అలియాస్ జవహర్ లాల్, రమేష్ ,శివలు హైదరాబాదు, విజయవాడ లలో ఏజెంట్లు గా రాజు,జగన్, లోకేశ్ లను ఏర్పాటు చేసుకున్నాడు . ఇందుకు ఒక్కొక్క కులీకి రూ 5000 లు కమీషన్ గా ఇచ్చేవారు . వీరు ఏపీ, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, బీహార్, ఒడిషా రాష్ట్రాల వలస కూలీల ను తక్కువ పని ఎక్కువ జీతం ,ఉచిత మద్యం ఇస్తారని ఆశ చూపించి దేవరకొండ లోని మల్లేపల్లి కి పంపుతారు. అక్కడికి వచ్చిన కూలీల నుంచి సెల్ ఫోన్ లు గుర్తింపు కార్డులు లాక్కొని వారికి సౌకర్యాలు లేని సెల్టర్ లు ఏర్పాటు చేసి కొందరు పనిలో పెట్టుకొనేవారు . రాత్రి సమయంలో వారిని ద్విచక్ర వాహనాల పైన నేరేడు గుమ్ము పోలీస్ స్టేషన్ పరిధిలోని బాణాలకుంట, వైజాగ్ కాలనీ కి తరలించి వారితో అక్కడ తెల్లవారు జాము వరకు నదిలోకి పంపి వలలతో చేపలు పట్టించే వారు . వీరికి ఎటువంటి వేతనం ఇవ్వకుండా భోజనం మాత్రమే పెట్టేవారు. కొద్ది రోజులు వేచి చూసిన కూలీలు తమ పనికి డబ్బులు ఇవ్వాలని అడిగారు . దీంతో సదరు యజ మానులు డబ్బులు ఇవ్వకుండా వీరిని హింసిస్తూ వాతలు పెట్టేవారు. విషయం తెలుసుకున్న పోలీసులు.. రెవెన్యూ, చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ అధికారులు సమన్వయంతో బృందాలుగా ఏర్పడి నది పరిపాక ప్రాంతంలో వెట్టి చాకిరీ చేస్తున్న కార్మికులను వ్యక్తులను గుర్తించి వారికి విముక్తి కల్పించినట్లు ఎస్పీ వివరించారు. వీరితో వెట్టి చాకిరి చేయించుకుంటున్న వద్య జవాహర్ లాల్, రామవత్ రమేష్, మైలపల్లి శివ , కారే సింహ చలం, వంక విశాఖ, ఎరిపల్లి బాబుజీ. చాపల తాత రావు, చాపల బంగారి లను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. వీరికి కూలీల ను సప్లై చేస్తున్న ఏజెంట్లు రాజు, జగన్, లోకేశ్, వెంకన్నల ను పట్టికోవడానికి ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసినట్లు త్వరలో వారిని అదుపులోకి తీసుకొనున్నట్లు ఎస్పీ వెల్లడించారు. ఎవరైనా మైనర్ బాల బాలికలతో వెట్టి చాకిరీ చేయించుకున్న ట్లు గుర్తిస్తే చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్1098, ఉమెన్ హెల్ప్ లైన్ 181, చైల్డ్ కేర్ కి సమాచారం ఇవ్వాలి అని ఎస్పీ సూచించారు. పనిలో పెట్టుకున్న కూలీలను బెదిరించినా , గాయపరిచినా, వారికి వేతనాలు ఇవ్వకుండా చాకిరీ చేయించుకున్నట్లు తమ దృష్టికి వస్తే వారి యజమానులపై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు ఎస్పీ హెచ్చరించారు. రిస్క్యూ ఆపరేషన్ లో పాల్గొన్న దేవరకొండ ఎ ఎస్పి మౌనిక ,డిండి, కొండమల్లేపల్లి సిఐ లు, గుడిపల్లి, నేరేడుగుమ్ము , గుర్రంపోడ్ ఎస్సై లు రెవెన్యూ, చైల్డ్ కేర్,చైల్డ్ లైన్ , సి డబ్లూ సి టీం , నేరేడుగొమ్ము పోలీసు సిబ్బంది పి.మహేశ్, ఆర్.రాజు, వి.పి.ఓ ప్రశాంత్, వై.నరేందర్ రెడ్డి లను జిల్లా ఎస్పీ అభినందించారు .

## నేరాలు-దారుణాలు

### కల్వర్టును ఢీ కొట్టిన కారు అగ్నికి ఆహుతి



**కోదాడ, జూలై 22, ప్రభాతవార్త:** అతివేగంతో కల్వర్టును ఢీకొని కారు దగ్ధమైన సంఘటన మంగళవారం మధ్యాహ్నం పట్టణంలో చోటు చేసుకుంది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాదు నుండి విజయవాడ వైపు వెళ్తున్న కారు అతివేగంతో మున్సిపల్ పరిధి లోని కోమరబండ వై జంక్షన్ వద్ద కల్వర్టును ఢీ కొట్టినట్టు తెలిపారు. ఢీ కొట్టిన మరుక్షణమే కారులో మంటలు వచ్చి కారు దగ్ధమైనట్లు తెలిపారు. కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులు అప్రమత్తంగా వ్యవహరించి బయటకు రావడంతో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదన్నారు. సంఘటన జరిగిన సమాచారంతో ఫైర్ స్టేషన్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని మంటలు ఆర్పి వేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

### దొంగల పట్ల ప్రజలు జాగ్రత్త వహించాలి

**అనుమానితులు కనిపిస్తే పోలీసువారి కి సమాచారం ఇవ్వాలి**

**ఎస్ ఐ ప్రవీణ్ కుమార్**



**మునగాల జూలై 22 ప్రభాతవార్త** మండల పరిధిలో పలుచోట్ల గత వారం చోటు చేసుకున్న చిల్లర దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తమై జాగ్రత్త వహించాలని, ఎవరైనా కొత్తవారు కనిపించిన, అనుమానాస్పదంగా కనిపించినట్లయితే సమాచారం అందించాలని ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్షణమే పోలీసు వారికి సమాచారం అందించాలని, 100కు ఫోన్ చేయాలని తెలిపారు.మండల వ్యాప్తంగా 65 వ నెంబర్ జాతీయ రహదారి పై వివిధ రాష్ట్రాలకు చెందిన కొత్త వ్యక్తులు, దొంగతనాల నే వృత్తిగా ఎంచుకున్న ముఠా సభ్యులు ఈ జాతీయ రహదారిపై ప్రయాణం చేస్తూపలుచోట్ల దొంగతనాలకు పాల్పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. మండల ప్రజలు అప్రమత్తమై ఎవరైనా కొత్త వ్యక్తులు తమ యొక్క వీధిలో కానీ, తమ గ్రామంలో అనుమానాస్పదంగా తిరిగినట్లు తమ దృష్టికి వస్తే తక్షణమే అలసత్వం వహించకుండా పోలీసువారికి సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.తెలియని వ్యక్తులకు ఇతర రాష్ట్రాల వ్యక్తులకు తమ నివాసాలను కిరాయికి ఇవ్వటం కానీ, తాత్కాలికంగా కొత్త వ్యక్తులకు తమ ఇంటి పరిసరాలలో ఆశ్రయం కల్పించవద్దన్నారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత బాధ్యతగా తమ యొక్క విలువైన బంగారం, వెండి ఆభరణాలు నగదు విలువైన వస్తువులు ద్విచక్ర వాహనాలు భద్రపరుచుకోవాలని అన్నారు. ప్రయాణాలు చేసేటప్పుడు తమ ఒంటిపై ఉన్న బంగారు, వెండి ఆభరణాలు తమ యొక్క బ్యాగులో ఉన్నటువంటి నగదు ఇతర విలువైన వస్తువులను భద్రపరచుకోవాలన్నారు, అవసరాల నిమిత్తం వేరే ఊరికి ప్రయాణం చేయాల్సి ఉన్న, శుభకార్యాలకు వెళ్లాల్సి ఉన్న తమ ఇంటిలోని విలువైన వస్తువులను భద్రపరచుకొని వెళ్లాలన్నారు. తమ ఇంటి చుట్టు పక్కల వారికి పోలీసుల కు వారి కి సమాచారం ఇవ్వాలన్నారు, మండలంలో జరుగుతున్న నేరాలు ఇతర దొంగతనాలకు సంబంధించిన సంఘటనల నివారణకు స్థానిక పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యలకు ప్రజలు తమ సంపూర్ణ సహకారాన్ని అందించాలని ఆయన కోరారు.

### దాశరథి కృష్ణమాచార్య రచనలు సమాజానికి స్ఫూర్తిదాయకం



**హాలియా, ప్రభాతవార్త, జూలై 22:** ప్రజా కవి, తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తి ప్రదాత, మహాకవి దాశరథి కృష్ణమాచార్య జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని టి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మందా సైదులు రావు గౌతమ్ అన్నారు. మంగళవారం పీ ఆర్ టి యు టి ఎస్ ఆధ్వర్యంలో కృష్ణమాచార్య శత జయంతి కార్యక్రమాన్ని హాలియా పట్టణంలోని బస్టాండ్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దాశరథి కృష్ణమాచార్య చిత్ర పటానికి పూలమాలలు వేసి పలువురు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తన కలాన్ని ఆయుధంగా చేసుకుని తన రచనల ద్వారా ప్రజలను చైతన్యం చేసిన గొప్ప పోరాట యోధుడు, ప్రజల కవి అని ఆయన రచనలు నాటి సమాజాన్ని మేల్కొలిపి నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడేందుకు దోహదం చేశాయని ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన ప్రజల కవి దాశరథి కృష్ణమాచార్య అని అన్నారు. కార్యక్రమంలో కందుల మదన్ రెడ్డి, కందుల నారాయణరెడ్డి, నీలా ప్రభాకర్, రమావత్ చెన్నా నాయక్, రామవత్ కళ్యాణ్ నాయక్, గురజాల రాకేష్, ఇరిగి సోమేష్, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా గోరింటాకు మహోత్సవం



**పెద్దవూర జూలై 22 ప్రభాత వార్త** మండల పరిధిలోని పొట్టివాణితండా ప్రాథమిక పాఠశాల విద్యార్థినీలు ఉపాధ్యాయులు కలిసి ఆషాడ మాస గోరింటాకు మహోత్సవం ను మంగళవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇరుమాది పాపిరెడ్డి మాట్లాడుతూ ఈ గోరింటాకు పండుగ అనేది మన దేశంలో ప్రాచీనమైన సాంస్కృతిక సాంప్రదాయ ఆచార వ్యవహారములలో భాగంగా జరుపు ్కుంటున్నారన్నారు. ప్రత్యేకంగా ఈ ఆషాడ మాసం మహిళలకు ఆడపిల్లల కు ప్రత్యేక మాసము ఈ మాసంలో అందరూ తమ అలంకారంలో భాగంగా గోరింటాకుతో అందంగా అలంకరించుకవడం ఆనవాయితి అన్నారు. గోరింటాకు ఎన్నో ఆయుర్వేద వైద్య గుణాలు కలిగి యుండి ముఖ్యంగా వేడిని హరించి వేసి శరీరంలో కాలానుగుణంగా మార్పులు తెస్తుందని మన ఋషులు తెలిపారు అన్నారు. దీనివల్ల ఉపాధ్యాయులు విద్యార్థులు అనే భేదం లేకుండా అందరూ కలిసి గోరింటాకు పెట్టుకోవడం వల్ల విద్యార్థినీలలో కళా నైపుణ్యాల అభివృద్ధి చెందుతాయన్నారు. అలాగే పాఠశాల ఉపాధ్యాయురాలు గంగమ్మ విద్యార్థులకు వివిధ రకాలుగా అందంగా గోరింటాకుతో అలంకరించారు.

### ఆదర్శ పాఠశాల, కేతేపల్లి ని సందర్శించిన ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి

**ప్రభాతవార్త కేతేపల్లి జూలై 22** నల్గొండ జిల్లా కేతేపల్లి మండలం కొర్లపహాడ్ ఈ రోజు ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి ఎమ్మెల్సీగా ఎన్నికైన తర్వాత మొదటి సారిగా ఆదర్శ పాఠశాల, కేతేపల్లిని సందర్శించారు, ఈ సందర్భంగా పలు ఉపాధ్యాయ సమస్యలపై చర్చించారు.మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు త్వరలో 010 పద్దు ద్వారా వేతనాలు, నోషనల్ సర్వీసు హెల్త్ కార్డులు వర్తింపచేస్తానని హామీ ఇచ్చారు, ఈ సందర్భంగా పి ఆర్ టి యు సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించి ఇతర ఉపాధ్యాయ సమస్యలపై మాట్లాడటం జరిగింది,ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మమత, పిఆర్ టియు రాష్ట్ర బాధ్యులు,జిల్లా మండల బాధ్యులు,ఇతర కార్యవర్గ సభ్యులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### శ్రావణమాసం సందర్భంగా కరపత్రం ఆవిష్కరించిన ఎమ్మెల్యే దంపతులు

**చిట్యాల, జూలై 22, ప్రభాతవార్త** శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని ఈనెల 25 నుండి స్థానిక కనకదుర్గ దేవాలయం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు దేవాలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్ తెలిపారు. కార్యక్రమాలకు సంబంధించిన కరపత్రాలను ఎమ్మెల్యే వేముల వీరేశం పుష్ప దంపతులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అర్చకులు వాసుదేవ శర్మ ఎమ్మెల్యే దంపతులను ఆశీర్వచనం అందజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు గంజి వెంకటేశం బుద్ధ విమల కృష్ణమూర్తి రుద్రారపు లింగయ్య తదితరులు ఉన్నారు.

### తరాల పరమానందంకు పలువురి నివాళులు

**కట్టంగూర్, జూలై 22, ప్రభాతవార్త,** కట్టంగూర్ మాజీ జడ్పీటీసీ తరాల బలరామ్ తండ్రి తరాల పరమానందం మృతి చెందడంతో మంగళవారం కట్టంగూర్ టిఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి, పామనుగుండ్ల మాజీ సర్పంచ్ వడ్డె సైదిరెడ్డి పూలమాలలు ఘనంగా నివాళులర్పించారు. నివాళులు అర్పించిన వారిలో మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ జానిపాషా, గ్రామ శాఖ అధ్యక్షుడు గుండల శ్రీను తాజా మాజీ ఉప సర్పంచ్ చెరుకు నరసింహ, పార్టీ నాయకులు కనుకుల శంకర్ రెడ్డి, బండారు విజయ్ కుమార్, భీమనబోయిన నరసింహ, నక్క మహేష్, గుండాల పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.



## కార్యదర్శులకు తప్పని ఇబ్బందులు

*నడిగూడెం, జూలై 22, ప్రభాతవార్త:*

ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామ కార్యదర్శులకు ఇబ్బందులు తప్పడం లేదని స్వంత ఖర్చు పెట్టుకుని గ్రామాల్లో అభివృద్ధి పనులు చేయించాల్సి వస్తుందని మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. మంగళవారం స్థానికంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ విద్యుత్ మోటార్లు కాలిపోతే మరమ్మతులు జరిపించాలంటే అందుకు అయ్యే ఖర్చు కార్యదర్శులే భరించాల్సి వస్తుందన్నారు. వీధిలైట్లు వెలగకపోయినా కొత్త లైట్లు వేయించడం ఏ సమస్య వచ్చిన పరిష్కారం బాధ్యత కార్యదర్శులకు అప్పగించడంతో నిధులు లేక సొంత ఖర్చులతో పనులు చేస్తూ అప్పుల పాలవుతున్నారన్నారు. గ్రామాలలో సీజనల్ వ్యాధులు వ్యాపిస్తున్నాయని కుక్కల బెడద తీవ్రంగా ఉందని అన్నారు. మనుషులపై కుక్కలు దాడి చేయడంతో పాటు గొర్రెలు మేకలను చంపుతున్నాయని కుక్కల బెడదను నివారించాలన్నారు. గ్రామ కార్యదర్శులకు రావలసిన నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మాజీ సర్పంచులు గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులకు నిధులు మంజూరు కాకపోవడంతో అప్పుల పాలయ్యారని వెంటనే పెండింగ్ బిల్లులు చెల్లించాలన్నారు.

## చదరంగంలో ప్రతిభ చాటిన కోదాడ క్రీడాకారుడు

*కోదాడ, జూలై 22, ప్రభాతవార్త:*



ఈనెల 20న నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిగిన ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి విద్యార్థుల చదరంగం పోటీలలో పట్టణానికి చెందినపశ్య జతిన్ రెడ్డి ప్రథమ బహుమతి సాధించినట్లు విద్యార్థి తండ్రి పశ్య నవీన్ రెడ్డి మంగళవారం తెలిపారు. అండర్ 11 బాలుర విభాగంలో ఈ బహుమతి సాధించినట్లు ఆయన తెలిపారు. విజేతలకు నల్గొండ జిల్లా చెస్ అసోసియేషన్ సెక్రెటరీ కె. కరుణాకర్ రెడ్డి , ఛీప్ అడ్వైసర్ యం. విశ్వ ప్రసాద్ లు బహుమతులు, ట్రోఫీ అందజేశారు. జతిన్ రెడ్డిని పట్టణానికి చెందిన పలువురు రైస్ మిల్లర్లు, కమీషన్ వ్యాపారులు, పుర ప్రముఖులు అభినందించారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



*మునగాల జులై 22 ప్రభాతవార్త*

సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా గ్రామస్తులు ఇంటి పరిసర ప్రాంతాలను శుభ్రపరుచుకోవాలని ఎంపీడీవో రమేష్ దీన్ దయల్ అన్నారు. మండల పరిధిలోని తాడ్వాయి గ్రామాన్ని మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం పారిశుధ్య లోపం తో అనేక కుటుంబాలు జ్వరన బారిన పడి అనేక ఇబ్బందులు గురయ్యారన్నారు. తిరిగి పునరువృత్తం జరగకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండి ఎవరి ఇంటి వద్ద వారి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, మురుగునీరు నిల్వ ఉండటం వలన దోమలు ఈగలు వ్యాపించి డెంగు మలేరియా వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు. జాగ్రత్తలు పాటించాలని మురుగునీరు నిల్వ ఉన్న ప్రదేశాన్ని పరిశీలించి వెంటనే నీటిని తొలగించిలని గ్రామ కార్యదర్శి కి ఆదేశించారు. గ్రామంలో ఉన్న పల్లె దవఖాన ని సందర్శించి జ్వరం బారిన పడిన వారి పట్ల తీసుకుంటున్న జాగ్రత్తలు గురించి అడిగి తెలుసుకున్నారు .గ్రామంలో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కోల ఉపేందర్ రావు కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి జిల్లేపల్లి వెంకటేశ్వర్లు యూత్ కాంగ్రెస్ నాయకులు జిల్లేపల్లి వినయ్ కోట ప్రవీణ్ గ్రామ కార్యదర్శి రాము ఏపీఓ డిపిఎమ్ఓ అమరేందర్ కోదాడ సబ్ యూనిట్ ఆఫీసర్ సురేందర్ డాక్టర్ వైష్ణవి ఏఎన్ఎం సుచరిత ,పావని ఆశ వర్కర్లు మయూరి, కలమ్మ తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పథకాలు వర్తింపు

*నడిగూడెం, జూలై 22, ప్రభాతవార్త:*

కొత్తగా రేషన్ కార్డులు పొందిన వారికి మహాలక్ష్మి ${}$ ్మ, గృహ జ్యోతి పథకాలు వర్తించనున్నాయి. జిల్లాలో కొత్తగా 23,570 మంది రేషన్ కార్డులు పొందారు. మహాలక్ష్మి ్మ పథకం కింద 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల లోపు విద్యుత్తు వాడితే జీరో బిల్లు వర్తించాలంటే రేషన్ కార్డులు తప్పనిసరి అయింది. కొత్తగా రేషన్ కార్డులు పొందడంతో వారు ఈ రెండు పథకాలకు దగ్గరవుతున్నారు. దీంతో లబ్ధిదారులు ఎంపీడీవో కార్యాల యాల్లో దరఖాస్తులు చేస్తున్నారు. జిల్లాలో 3.24 లక్షల మంది అర్హులు ఉండగా అందులో కేవలం 1.62 మందికి మాత్రమే మహాలక్ష్మి ్మ గృహజ్యోతి పథకాలు వర్తిస్తున్నాయి. ప్రస్తుతము కొత్తగా కార్డులు పొందిన వారికి ఈ రెండు పథకాలు వర్తించడంతో దరఖాస్తులు చేసుకుంటున్నారు.

## అభయాంజనేయ స్వామి



## దేవాలయంలో అన్నదానం

*.కోదాడ, జులై 22, ప్రభాతవార్త:*

పట్టణంలోని వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో కొలువై ఉన్న అభయాంజనేయ స్వామి ఆలయంలో!! మంగళవారం కావడంతో!! భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో భక్తుల కొరకు వీడాల వీరభద్రరావు జ్ఞాపకార్థం సతీమణి సరస్వతి కుమార్తెలు, అల్లుళ్లు భారతీ, అంజలి, మాధవి, సంధ్యారాణి లతో పాటు ఇతర దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదానాన్ని దాతలు, ఆలయ కమిటీ సభ్యులు కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు జూకురి అంజయ్య,ఆలయ సెక్రటరీ కోట. తిరుపతయ్య, అన్నదాన నిర్వాహకులు దేవరశెట్టి. హనుమంతరావు,!! ఆలయ కమిటీ సభ్యులు కృష్ణమూర్తి, సత్యం,



బ్యాటరీ చారి, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాది మృతి కి సంతాపం.

*కోదాడ, జూలై 22 ప్రభాతవార్త:*

పట్టణానికి చెందిన యువ న్యాయవాది యాతాకుల క్రాంతి మరణానికి సంతాప సూచికగా మంగళవారం కోదాడ కోర్టులో జడ్జిలు కోర్టు రిపరెన్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి కె.సురేష్ మాట్లాడుతూ క్రాంతి మంచి భవిష్యత్తు ఉన్న యువ న్యాయవాదన్నారు.ఆమె అకాల మరణం ఆమె కుటుంబానికి తీరని లోటన్నారు.ఆమె చిన్నప్పటి నుండి లాయర్ కావాలనే ఆలోచనతో చదివి,ఇంకాఎంతో స్థాయికి ఎదగాలని కోరుకున్నారని, కానీ అర్ధంతరంగా అనారోగ్యంతో మరణించడం భాధాకరమన్నారు. న్యాయవాదులు తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలని సూచించారు. ముందుగా ఒక నిముషం మోనం పాటించి, జడ్జిలు 30 నిముషాలు పెన్ డౌన్ చేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంతాప సభ నిర్వహించారు ఈ సభకు అధ్యక్షత వహించిన బార్ అసోసియేషన్ అధ్యక్షుల్ను లక్ష్మీ ్మనారాయణ రెడ్డి మాట్లాడుతూ క్రాంతి తండ్రి కోర్టు ఉద్యోగం చేస్తూ కూతురు ఉన్నత చదువులు చదివించారని,ఆమెను కోర్టు ఆఫీసర్ గా చూడాలనుకున్నప్పటికి చిన్న వయసులోనే చనిపోవడం బాధాకరమన్నారు.ఆమె కుటుంబానికి బార్ అసోసియేషన్ అండగా ఉంటుందన్నారు. ఆమె మరణానికి సంతాప సూచికగా మంగళవారం అడ్వకేట్స్ వర్క్ సస్పెండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఉయ్యాల నర్సయ్య, కార్యదర్శి రామిశెట్టి రామకృష్ణ, సీనియర్ న్యాయవాదులు వై సుధాకర్ రెడ్డి, ఎస్ రాధాకృష్ణ మూర్తి,మేకల వెంకట్రావు, టి హనుమంతరావు,ఎస్.శరత్ బాబు, చింతకుంట్ల రామిరెడ్డి, గట్ల నర్సింహారావు,ఈ దుల కృష్ణయ్య,వి రంగారావు, రంజాన్ పాషా,కొండల్ రెడ్డి,




## నట్టల నివారణ మందుల పంపిణీ



*నడిగూడెం, జూలై 22, ప్రభాతవార్త:*

మండలంలోని సిరిపురం గ్రామంలో గొర్రెలు, మేకలకు సామూహిక నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతి రెడ్డి నిధులను విడుదల చేయడంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు పశు వైద్యాధికారి ఎం. రవికుమార్ తెలిపారు. గొర్రెలు, మేకల పెంపకం దారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈనెల 28 వరకు మండలంలోని అన్ని గ్రామాలలో నటల నివారణ మందుల పంపిణీ కొనసాగుతుందన్నారు. గ్రామాల్లో పశు వైద్య శిబిరాలను నిర్వహించి నట్టల నివారణ మందుల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది లతీఫ్, శ్రీను, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు. గ్రామంలో 1450 గొర్రెలు మేకలకు నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు.

## చైర్మన్ చొరవతో సమస్యకు పరిష్కారం

*నడిగూడెం, జూలై 22, ప్రభాతవార్త:*



మండల కేంద్రమైన నడిగూడెం నుండి బరాకత్ గూడెం వెళ్లే మార్గమధ్యంలో రహదారి పై పెద్ద గుంత ఏర్పడి రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుంది. నిత్యం ఈ రహదారి గుండా వందలాది వాహనాలు ప్రయాణిస్తుంటాయి. రహదారిపై మధ్యలో గుంత పడడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ద్విచక్ర వాహన చోదకులు కింద పడిన సంఘటనలు ఉన్నాయి. సంబంధిత అధికారులకు పలుసార్లు విన్నవించినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది. తాత్కాలిక మరమ్మతులు జరిపించినప్పటికీ వర్షాలు కురిసినప్పుడు తిరిగి యదాస్థితికి చేరుతుంది. నీరు నిల్వ ఉండడంతో తెలియక వాహన చోదకులు ప్రయాణిస్తూ కిందపడి గాయాల పాలవుతున్నారు. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు గుంత మరింత పెద్దదిగా తయారై నీరు నిల్వ ఉండి రాకపోకలకు ఇబ్బందిగా మారింది. దీంతో స్పందించిన కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ గుంతను పూడ్పించే చర్యలు చేపట్టారు. కంకర తెప్పించి ప్రొక్లైన్తో గుంతను పూడిపించి రాకపోకలకు ఇబ్బంది కలగకుండా చూశారు. మంగళవారం చైర్మన్ దగ్గర నుండి గుంత మరమ్మతులు జరిపించారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సహకారంతో ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరము కృషి చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండు మహేందర్, నాయకులు పల్లపు నాగేశ్వరరావు, పందిరి శ్రీనివాస్ రెడ్డి, విజయ్, దున్న శ్రీకాంత్, వంశీ, రాజా, శ్రీరామ్, మేకల వీరేశం, హరీష్, విశ్వప్రసావ్ పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలి

*అనంతగిరి జులై 22 ప్రభాత వార్త:*

సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని అనంతగిరి వైద్యాధికారిని పుష్పలత కోరారు.మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యసిబ్బందితో మంగళవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో వారు మాట్లాడారు వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా,పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు.ఇంటి పరిసరాల్లో నీరు నిలవకుండా ఉండేటట్లు చూసుకునే విధంగా గ్రామాల్లో పర్యటించి అవగాహన కలిగించాలని,అదేవిధంగా నీరు నిలిచిన ప్రాంతంలో,కుంటల్లో ఆయిల్ బాల్స్ వేయాలని తెలిపారు.ఆయా గ్రామాలలో గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి దోమ నివారణ చర్యలను చేపట్టాలని సూచించారు.కార్యక్రమంలో పిహెచ్ఎన్ అనంతలక్ష్మి ్మ,ఉపేందర్,సూపర్వైజర్ ఉమామహేశ్వరి,యాతాకుల మధుబాబుప్రాథమిక వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు

# యువత అచ్యుతానందన్ ను ఆదర్శంగా తీసుకోవాలి

## ఎండి జహంగీర్ సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు

*భువనగిరి రూరల్ జూలై 22 ప్రభాతవార్త*



:కేరళ మాజీ ముఖ్యమంత్రి అచ్యుతానందన్ మరణం దిగ్భ్రంతిని గురిచేసిందని ఆదర్శమూర్తిగా అచ్యుతానందన్ వెలిగారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి జహంగీర్ అన్నారు. మంగళవారం జిల్లా కార్యాలయంలో అచ్యుతానందన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కమ్యూనిస్టు తొలిదశ నాయకునిగా, కార్మిక వర్గ దృక్పథంతో కార్మిక పక్షపాతిగా పేద వర్గం నుండి కేరళ రాష్ట్ర ముఖ్యమంత్రి స్థాయి వరకు ఎదిగారని,కమ్యూనిస్టు విలువలకు కట్టుబడి ఉండి అనేక ఆటుపోట్లను ఎదురుదాడులను ఎదుర్కొని పార్టీని కాపాడడంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. నేటి తరం కమ్యూనిస్టులకు అచ్యుతానందన్ ఆదర్శమూర్తిగా ఉన్నారని వారి ఆశయసాధన కోసం నేటి యువకులు ప్రజా ఉద్యమాలలో పాల్గొని ప్రజా సమస్యలపై పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, దాసరి పాండు, జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, మాయ కృష్ణ, బోలగాని జయరాములు, గడ్డం వెంకటేష్, పల్లెర్ల అంజయ్య, కొండమడుగు నాగమణి, బందెల ఎల్లయ్య, వనం రాజు, వల్లబుదాసు రాంబాబు, గడ్డం వాణి పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి.. పేదలకు పెన్నిధి

*బీబీనగర్, జూలై 22 ప్రభాతవార్త:*



సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిదని జైనపల్లి గ్రామశాఖ అద్యక్షుడు దూడల మధు గౌడ్ అన్నారు. మండలంలోని జైనపల్లి గ్రామని కి చెందిన జట్ల వినయ్ కు 24,000,నక్కిర్త విజయలక్ష్మి ౄ 19,500 లకు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ సహాయం తో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వైద్యం పరంగా ఆపదలో ఉన్న వారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నామన్నారు. చెక్కు అందుకున్న వారు మాట్లాడుతూ వైద్య సహాయం కోసం సీఎం రేవంత్ రెడ్డి అందించిన నిధులు తమకు అందిన కృషిచేసిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల మాజీ సర్పంచ్ బెజ్జంకి నరేందర్ రెడ్డి,మోరిగాడి బాల్ నర్సింహ్మా గౌడ్, దొడ్డి వెంకటేష్, నకిర్త రామచందర్,మోరిగాడి భాను,గంగారి శ్రీనివాస్,కరుణాకర్ మైలారం మహేష్,అరుముల్ల రాజు, మాయ వేంకటేష్,గంగరి గణేష్,దొడ్డి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్య సిబ్బంది సమయ పాలన పాటించాలి

*వలిగొండ జులై 22 ప్రభాతవార్త:*



వైద్య సిబ్బంది సమయపాలన పాటించి ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్యాధికారులు, సిబ్బంది అందుబాటు ఉండి మెరుగైన వైద్యం అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మంగళవారం వలిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ హనుమంత రావు ఆకస్మిక తనిఖీ చేశారు. అటెండెన్స్ రిజిస్టర్ ను పరిశీలి ఎంతమంది సిబ్బంది హాజరయ్యారని సంబంధిత అధికారులు అడిగి తెలుసుకున్నారు.డాక్టర్స్ సమయ పాలన పాటించాలని ఆదేశాలు జారీ చేశారు.సమయ పాలన పాటించని వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.అత్యవసర విభాగం సిబ్బంది అందరూ అందుబాటులో ఉండాలని, శానిటేషన్ సిబ్బంది హాస్పిటల్ ని శుభ్రంగా ఉంచుకోవాలని,ఓపి ని తనిఖీ చేశారు.ఆసుపత్రి కి వచ్చిన పేషంట్ కు వివిధ పరీక్షల నిమిత్తం ప్రవేట్ ల్యాబ్ కి పంపిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రికార్డులను, ఫార్మసీ రూములు పరిశీలించారు, అవసరమైన మందులను అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. వర్షాకాలం ప్రారంభమైనందున సీజనల్ వ్యాధులు శోకకుండా అత్యవసర మందులను అందుబాటులో ఉంచుకోవాలని, నిత్యం వైద్యులు అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని అన్నారు. ఆస్పత్రికి వచ్చే పేషెంట్లతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.


# నేటి నుండి తెలంగాణ వ్యవసాయ కార్మిక రాష్ట్ర కమిటీ సమావేశాలు

*బీబీనగర్, జులై 22 ప్రభాతవార్త:*

మండల కేంద్రంలో మూడు రోజుల పాటు సాగే తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సమావేశాలకు విచ్చేయుచున్న ప్రతినిధులకు సమావేశాలకు ఆతిథ్యం ఇవ్వడానికి పి.ఆర్.జి ఫంక్షన్ హాల్ ముస్తాబ్ అవుతున్నట్లు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా తెలియజేశారు .మంగళవారం బీబీనగర్ మండల కేంద్రంలో జరుగుచున్న రాష్ట్ర కమిటీ సమావేశాల ఏర్పాట్లను నాయకత్వం తో కలిసి నర్సింహ పరిశీలన చేసిన అనంతరం మాట్లాడుతూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా అనేక భూ పోరాటాలు నిర్వహించి భూమిలేని పేదలకు వేలాద ఎకరాల భూములను పంచడం జరిగిందని అన్నారు. ఇప్పటికీ పేదలు ప్రభుత్వ భూములను సాగు చేసుకుంటున్నా వారికి పట్టాలు ఇవ్వాలని పోరాటాలను నేటికీ కొనసాగిస్తుందని తెలియజేశారు. రాష్ట్రంలో 80 కేంద్రాలకు పైగా లక్షలాదిమంది గుడిసెలు వేసుకొని ఇంటి పట్టా కోసం ఎదురుచూస్తున్నారని వారందరికీ పట్టాలు ఇవ్వాలని, ఇందిరమ్మ ఇల్లు కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు. మరోవైపు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కూలీ రేట్లు పెంచాలని, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పట్టణ కేంద్రాల్లోని పేదలకు అమలు చేయాలని, ఉపాధికి నిధులు కేటాయించి పథకానికి రక్షణ కల్పించాలనే ఉద్యమాలు కూడా కొనసాగిస్తున్నామని తెలియజేశారు. రాష్ట్రంలో కూలీలు, పేదలు నివసిస్తున్న వాడల అభివృద్ధి చేయాలని, విద్య, వైద్యం కూడా ప్రభుత్వ రంగంలో అందించాలని వ్యవసాయ కార్మిక సంఘం నిరంతరం పోరాటాలను కొనసాగిస్తుందని తెలిపారు. బీబీనగర్ లో నిర్వహిస్తున్న రాష్ట్ర కమిటీ సమావేశాల్లో ప్రధానంగా ఉపాధి హామీ పథకం కేంద్రంలోని మోడీ ప్రభుత్వ వైఖరి, రాష్ట్రంలో మిగులు భూముల పంపకం, కనీస వేతనాలు జీవో అమలు కోసం తీసుకోబోవు పోరాటాల గురించి చర్చించి రాష్ట్రవ్యాపిత ఉద్యమాలను చేపట్టేందుకు కార్యక్రమాన్ని రూపొందిస్తామని నర్సింహ తెలియజేశారు. ఈ సమావేశాలకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రాష్ట్ర కమిటీ సభ్యులతోపాటు అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి. వెంకట్, రాష్ట్ర అధ్యక్షులు జి. నాగయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు పాల్గొంటున్నారని తెలియజేశారు. ఈకార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు గాడి శ్రీనివాస్, రైతు సంఘం మండల నాయకులు రేస్ రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## భువనగిరి వార్త



# ప్రాథమికోన్నత పాఠశాలకు బెంచీలు అందజేత

*వలిగొండ జులై 22 ప్రభాతవార్త :*



మండలంలోని నాగారం గ్రామం లోని ప్రాథమికోన్నత పాఠశాలకు అదే గ్రామానికి చెందిన కట్ట అశోక్ తన తల్లిదండ్రులు కట్ట లక్ష్మమ్మ హ న్నమయ్య జ్ఞాపకార్థం మంగళవారం పాఠశాలకు 15 బెంచీలను బహుకరించారు. గంగా ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జీవనజ్యోతి మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి కట్ట అశోక్ ను ఆదర్శంగా చేసుకొని దాతలు ముందుకు రావాలని ఈ సందర్భంగా అశోకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సలీం, బొడిగ చందు, బుంగ ప్రవీణ్, రేఖ శివకుమార్, మైసొల్ల వెంకటేశం, తాళ్ల మచ్చ గిరి, గొల్ల వెంకటేశం, రాచకొండ వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ

*రామన్నపేట, జూలై 22 ప్రభాతవార్త*

రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ గా కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన వారికి అందిస్తూనే ఉంటుందని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం స్పష్టం చేశారు. మంగళవారం స్థానిక జేపీ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన నూతన రేషన్ కార్డులను, కళ్యాణ లక్ష్మి ౄ చెక్కులను, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లాకు పదేళ్లపాటు జగదీశ్వర్ రెడ్డి మంత్రిగా ఉండి కూడా కనీసం వారి నియోజకవర్గ అభివృద్ధికి ఏమాత్రం కృషి చేయలేదని, అలాగే నకిరేకల్ నియోజకవర్గ అభివృద్ధి కోసం కనీసం దృష్టి సారించలేదని వారు ఆరోపించారు. అనంతరం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన వారు అందుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ హనుమంతరావు మండలంలోని అర్హులైన లబ్ధిదారులకు 887 నూతన రేషన్ కార్డులను, 3073 అదనంగా సభ్యులను చేర్చి, 42 కళ్యాణ లక్ష్మి ౄ, షాదీ ముబారక్ చెక్కులను, మందికి ఎన్ ఎఫ్ బి ఎస్ ఆర్డర్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు వారు అందజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్, ఆర్డీవో వీరారెడ్డి, తాసిల్దార్ లాల్ బహుదూర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి, నాయకులు గంగుల రాజిరెడ్డి, జినుకల ప్రభాకర్ ,గుత్త నర్సిరెడ్డి, గోదాసు పృథ్వీరాజ్, ఎండి అక్రమ్, ఎండి జమీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# వలిగొండలో గుర్తుతెలియని జంతువు సంచారం.

*వలిగొండ జూలై 22 ప్రభాతవార్త:*

మండలంలోని పడమటి వారి గూడెం గ్రామంలోని పత్తి చేలల్లో గత రెండు రోజులుగా గుర్తు తెలియని జంతువు పాదముద్రలు కనిపిస్తుండడంతో అవి పులివా, చిరుత పులివా, క్రూర జంతువా అని రైతులు, వ్యవసాయ కూలీలు, గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. పత్తి చేలలో కనిపించిన పాదముద్రల గురించి రైతులు ఫారెస్ట్ అధికారులకు సమాచారాన్ని అందించారు. మంగళవారం ఫారెస్ట్ అధికారులు పాదముద్రలు ఉన్న ప్రాంతాన్ని పరిశీలించారు. పాదముద్రలు, గోర్ల ముద్రలను పరిశీలించి అవి హైనా, నక్కకు సంబంధించినవని అభిప్రాయం వ్యక్తం చేశారు. మొత్తానికి ఫారెస్ట్ అధికారులు అవి పులివి, చిరుతపులివి కాదని తెలియజేసినప్పటికీ పాదముద్రలు ఉన్నటువంటి జంతువు కనిపించకపోవడంతో రైతులు వ్యవసాయ కూలీలు గ్రామస్తులు కొంత ఆందోళన కలిగి ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ శిక్షణ అధికారి రాగ్య నాయక్ రైతులు అనిల్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాలకు ఇందిరమ్మ ఇల్లు

## ఇందిరమ్మ రాజ్యం పేదలకు వరం



*మోటకొండూర్ జూలై 22 ప్రభాతవార్త*

అర్హులు అందరికీ విడుదలవారీగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్లా ఐలయ్య అన్నారు ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అర్హులైన ప్రతి ఒక్కరికీ విడతల వారీగా ఇళ్లు మంజూరు చేస్తామని అన్నారు మండలంలోని వివిధ గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు మొత్తం అభివృద్ధి కార్యక్రమాలకు 1 కోటి,22 లక్షల 75 వేల రూపాయల తో కార్యక్రమాలు చేపట్టారు కాటేపల్లి గ్రామంలో సిసిరోడ్డు శంకుస్థాపన , ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ .కదిరేని గూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో, పాల్గొని వారికి పట్టు వస్త్రాలు, గొర్రె పొట్టేల్ ను అందజేశారు. ముత్తిరెడ్డి గూడెం గ్రామంలో బస్టాండ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన, చాడ గ్రామంల్9 బీసీ కమ్యూనిటీ హాల్ , స్కూల్ భవనాన్ని, చామాపూర్ గ్రామంలో పాఠశాల ప్రహరీ గోడ పనులకు శంకుస్థాపన చేసి పలువురికి ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్ లబ్ధిదారులకు అందజేశారు..తెర్యాల గ్రామంలో సిసిరోడ్లు , వాటర్ ప్లాంట్ ని, పెద్ద బావి, చాకంపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ, అంగన్వాడీ భవనం శంకుస్థాపన, అమ్మానాబోలు గ్రామంలో అంగన్వాడీ భవనం శంకుస్థాపన చేశారు..ఇక్కుర్తి గ్రామంలో సీసీ రోడ్డు పనులకు , అండర్ డ్రైనేజీ పనులకు , పాఠశాల ప్రహారి గోడ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ కృష్ణారెడ్డి తహసిల్దార్ నాగదివ్య, ఎంపీ ఓ చంద్రశేఖర్,హౌసింగ్ ఏఈ రవిచంద్ర, ఏవో రమాదేవి ,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఎల్లంల సంజీవరెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మదార్ గౌడ్,మాజీ జెడ్పిటిసి కొంతం మోహన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గంగాపురం మల్లేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కరుని రఘునాథరాజు, కంకల ఎలేందర్ ,గ్రామ శాఖ అధ్యక్షులు బుగ్గ కొమురయ్య మాజీ మండల పార్టీ అధ్యక్షులు సిరబోయిన మల్లేష్ యాదవ్, జూకంటి మధు ,మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి మహేందర్, శశిధర్ రెడ్డి , పైళ్ళ సుధాకర్ రెడ్డి, బోయిని ఝాన్సీ, వంగాల మల్లేష్ గౌడ్ , జల్తార్ రాజు ఉపేందర్ వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## జువెలర్స్ షాప్ యజమానులతో ఎస్. ఐ. సమావేశం

*రాజాపేట, జూలై 22 ప్రభాతవార్త*

మండలంలోని జువెలర్స్ దుకాణాల యజమానులతో మంగళవారం సాయంత్రం ఎస్సై అనిల్ కుమార్ పోలీస్ స్టేషన్ లో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఎస్సై పలు సూచనలు ఇచ్చారు. తప్పకుండా సీసీ కెమెరాలు లోపల బయట ఏర్పాటు చేసుకోవాలని, అధిక మోతాదులో బంగారం దుకాణాలలో ఉండకూడదని, అపరిచితులు వస్తే సమాచారం ఇవ్వాలని వివరించారు.

## నూతన రేషన్ కార్డుల పంపిణీ

*తుర్కపల్లి, జూలై 22 ప్రభాతవార్త*

త్తుర్కపల్లి మండలం రుస్తాపురం గ్రామంలో నూతన రేషన్ కార్డులను కాంగ్రెస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మారగోని శ్రీరామ్ మూర్తి ,గజ్జి వెంకటేష్, బింగి శ్రీధర్, వల్లందాసు బాలు, వంగరి ప్రసాద్, మచ్చ నరేష్ ,లబ్ధిదారులు పాల్గొన్నారు

## బనకచర్ల పై విద్యార్థులకు అవగాహన సదస్సు

*ఆలేరు జులై 22 ప్రభాతవార్త*

ఆ్తలేరులోని వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో బనకచర్లపై విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. జిల్లా బీఆర్ఎస్వీ అధ్యక్షుడు దరిపెల్లి ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ.పోలవరం ప్రాజెక్టు నుంచి 200 టీఎంసీల గోదావరి జలాలను రాయలసీమకు తరలించడం కోసం ఏపీ నిర్మించ తలపెట్టిన అక్రమ ప్రాజెక్ట్ పోలవరంబనకచర్ల లింక్ ప్రాజెక్టు గోదావరి, కృష్ణా నదుల యాజమాన్య బోర్డులు, కేంద్రం జల సంఘం, అనుమతులు లేకుండా.. ఆపెక్స్ కౌన్సిల్ లో చర్చ జరగకుండా ప్రాజెక్టు నిర్మించకూడదు.అని, ఏపీ సీఎం చంద్రబాబు నిబంధనలు విరుద్ధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన చట్టాన్ని తుంగలో తొక్కుతూ బవకచర్ల ప్రాజెక్టు నిర్మాణానికి సన్నాహాలు చేస్తున్నారని,. ఈ అక్రమ ప్రాజెక్టును ఆదుకోవాల్సిన బిజెపి అడ్డుకోకపోగా పూర్తి సహకారం అందిస్తున్నది. ప్రాజెక్టుకు కావాల్సిన నిధులు కూడా సమకూరుస్తున్నది.అని, తెలంగాణ నీటి హక్కులు కాపాడాల్సిన ముఖ్యమంత్రి రేవంత్ చంద్రబాబుకు, బీజేపీకి తొంగిపోయి లోపాయకారిగా సహకరిస్తున్నాడు మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఆలేరు నియోజకవర్గ అధ్యక్షుడు ర్యాకల రమేష్ మండల అధ్యక్షుడు మామిడాల భానుచందర్, కుతాటి అంజన్, ఈశ్వర్, పాయజ్, తదితరులు పాల్గొన్నారు

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలి

*చింతలపాలెం (ప్రభాత వార్త) జూలై 22:*



కేంద్ర అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విరివిగా తీసుకోవాలని బీజేపీ రాష్ట్ర నాయకులు బొబ్బ భాగ్య రెడ్డి అన్నారు. మంగళవారం దొండపాడు గ్రామంలో మండల అధ్యకుడు పత్తిపాటి విజయ్ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల మండల స్థాయి కార్యశాల సమావేశంలో మాట్లాడుతూ గ్రామ స్థాయి నుండి, జిల్లా స్థాయి వరకు ప్రతి ఓటును గెలవాలంటే కార్యకర్తలు , నాయకులు ప్రజల్లోకి వెళ్లి పార్టీ విధి విధానాలు, పార్టీ చేస్తున్న అభివృద్ధిని ప్రజలకు వివరించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాయమాటలు చెప్పి గద్దెనెక్కి ప్రజలను మోసం చేస్తుందని , ఇచిన ప్రతి ఒక్క హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఎన్నికల నిర్వహణ, బూత్ స్థాయి సమావేశాలు, ఓటర్ల విశ్లేషణ, సోషల్ మీడియా వినియోగం వంటి అంశాలపై చర్చించినట్లు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల మండల ప్రభారీ బాల వెంకటేశ్వర్లు, లింగరాజు, నాగరాజు, రమేష్, వెంకటేశ్వర్లు, నరసింహారావు, మస్తాన్, చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు.

*కోదాడ, జూలై 22, ప్రభాతవార్త:*

స్థానిక కె ఆర్ ఆర్ ప్రభుత్వ అటానమస్ అర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులకు అతిథి ప్రాతిపదికన దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హదస రా ణి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో ఖాళీగా ఉన్న జువాలజీ, ఇంగ్లీష్, కంప్యూటర్ సైన్స్ సబ్జెక్టులు బోధించేం దుకు సంబంధిత సబ్జెక్టులో పీజీ తో పాటు పీహెచ్ డి, నెట్, సెట్ అదనపు అర్హతతో పాటు బోధన అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ఈ పోస్టుకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులకు ఓసి, బీసీ విద్యార్థులకు సంబంధిత సబ్జెక్టు పీజీ లో 55 శాతం మార్కులు, ఎస్సీ ఎస్టీలకు 50 శాతం మార్కులు మార్కులు ఉండాలని తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ఈనెల 25 న శుక్రవారం సాయంత్రం 4:30 లోపు కళాశాలలో దరఖాస్తులు దాఖలు చేయాలన్నారు.

## ఘనంగా శీతల భవాని పండగ



*తుర్కపల్లి, జూలై 22 ప్రభాతవార్త*

త్తుర్కపల్లి మండలం రాంపూర్ తండాలో మంగళవారం శీతల భవాని పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శీతల అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పాడి పంటలు సమృద్ధిగా పండాలని, పిల్లాపాపలను చల్లగా చూడాలని అమ్మవారిని ప్రార్థించారు .ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బద్దు నాయక్, మాజీ సర్పంచ్ మహేందర్ నాయక్ ,బిజెపి మాజీ మండల పార్టీ అధ్యక్షుడు శత్రు నాయక్, హీరా లాల్, పట్టు, సంతోష్ ,నరేందర్ ,అమర్ ,శంకర్, తండావాసులు, మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## జికె సినీప్లేక్స్‌ను ప్రారంభించిన గుత్తా

*కొండమల్లేపల్లి,22జూలై,ప్రభాతవార్త:*



కొండమల్లేపల్లిలోని సాగర్‌రోడ్డులో విష్ణు కాంప్లెక్స్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన సినీప్లేక్స్‌ను మంగళవారం శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి,మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, దేవకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్‌లు రిబ్బన్‌కట్‌చేసి ప్రారంభించారు. హైద్రాబాద్ తరహాలో గ్రామీణ ప్రాంత ప్రజలకు సినిమా థియేటర్లను ఏర్పాటుచేసి వినోదాన్ని అందించడం మంచి విషయమని అన్నారు.ఈ కార్యక్రమంలో జికే సినీ ప్లేక్స్ యాజమాన్యం,కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు నాయిని మాధవరెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ డా.దూదిపాల వేణుధర్‌రెడ్డి, ఆలంపల్లి నర్సింహ,వడ్త్య దేవేందర్‌నాయక్,పార్లమెంట్ కోఆర్డినేటర్ ఎంఏ సిరాజ్‌ఖాన్, ఊట్కూరి వేమన్‌రెడ్డి,నాయిని మాధవరెడ్డి, కాసర్ల వెంకటేశ్వర్లు, కుంభం శ్రీనివాస్‌గౌడ్, సలహాదారుడు పసునూరి యుగేందర్‌రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్,బొడ్డుపల్లి సైదులు,కోట్ల జగదీష్,ఎంఏ ఖైసర్‌ఖాన్,చీదెళ్ల వెంకటేశ్వర్లు,తదితర నాయకులు పాల్గొన్నారు.

# మునుగోడు వార్త

## జడ్పీహెచ్ఎస్ గ్రంధాలయానికి పుస్తకాలు వితరణ



*చండూరు,22జూలై,ప్రభాతవార్త:*

చండూరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల గ్రంథాలయానికి ఆ పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు సుధీర్‌బాబు తెలుగు,ఆంగ్లం పుస్తకాలను బహుకరించారు.మంగళవారం ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు కట్ట మమతకు పుస్తకాలను అందజేశారు.ఈ పాఠశాలలో నెలకొల్పిన దాశరథి గ్రంథాలయంలో విద్యార్థులకు ఉపయోగపడే పలు విజ్ఞానదాయకమైన పుస్తకాల సేకరణ కార్యక్రమం ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు చేపట్టారు.అందులో భాగంగా మహాకవి దాశరథి కృష్ణమాచార్యుల జయంతిని పురస్కరించుకుని 7వేల రూపాయల విలువగల పుస్తకాలను సుధీర్‌బాబు చండూరు సాహితీమేఖల పక్షాన అందజేశారు.కార్యక్రమంలో గ్రంధాలయ నిర్వాహకులు వాసంతి,ఏ.రాజు, పాల్గొన్నారు.

## నేడు కీతవారిగూడెం శివాలయంలో ప్రత్యేక పూజలు

*గరిడేపల్లి, జూలై 22, ప్రభాతవార్త :*

మండలంలోని కీతవారి గూడెం గ్రామంలోని శివాలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ పూజారి శ్రీ రామయ్య శర్మ తెలిపారు. బుధవారం శివుడి జన్మ నక్షత్రమైన ఆరుద్ర నక్షత్రంతో కూడిన మాస శివరాత్రి కావడంతో దేవాలయంలో ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వామివారికి మహన్యాసకపూర్వకంగా ఏకాదశ రుద్రాభిషేకం, బిల్వార్చనము, సహస్రనామార్చనము, అమ్మవారికి కుంకుమ పూజ, నవవిధ హారతులు, విశేష పుష్పాలంకరణ, శ్రీ లక్ష్మీ ృ గణపతి రుద్ర నవగ్రహ వాస్తు హోమములు, పూర్ణాహుతి తదితర కార్యక్రమాలను దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. అరుదుగా వచ్చే ఈ మాస శివరాత్రి పర్వదినాన్ని భక్తులందరూ సద్వినియోగం చేసుకొని ఆలయంలో జరిగే కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.

## వాసవి మాత దేవాలయానికి ఆర్థిక సహాయం



*మఠంపల్లి. జులై 22 ప్రభాతవార్త :*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీ ృనరసింహస్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న ఆర్యవైశ్య అన్నదాన సత్రంలోని వాసవి మాత దేవాలయానికి వాసవి వనిత క్లబ్ లెజెండ్ అధ్యక్షులుపోలిశెట్టి ఝాన్సీ రాణి వెంకటేశ్వర్లు పుట్టినరోజు సంధర్భంగా 25 116 రూపాయలు మట్టపల్లి ఆర్యవైశ్య సత్ర కమిటీ సభ్యులకు మంగళవారం అందజేశారు. అనంతరం స్వీపర్లకి ఆర్యవైశ్య సత్రం మహిళ వంట వారికి పనివారికి స్వీపర్లకి రాజ్యలక్ష్మి ృ గోశాల స్వీపర్లకి 16 చీరల పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో తి ప్పిరి శెట్టి ప్రవల్లిక హరీష్, చల్ల నిత్యశ్రీ కరాలపాటి ఈశ్వరమ్మ పాపారావు,చిల్లంచర్ల గీత సోమిశెట్టి స్రవంతి ఆరేటి వెంకటలక్ష్మి ృ వీరవెల్లి పద్మావతి చేపూరి పావని కామిశెట్టి జయమ్మ

# కాంగ్రెస్ పాలనతోనే పేదవాడికి సంక్షేమ పథకాలు

### రేషన్ కార్డులో పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే వేముల వీరేశం



**చిట్యాల, జులై 22, ప్రభాతవార్త** కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనతోనే అర్హులైన పేదవానికి సంక్షేమ అందుతుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మంగళవారం స్థానిక బి ఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన నూతన రేషన్ కార్డులు, కళ్యాణ లక్ష్మి, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేసే కార్యక్రమంలో ఆర్డిఓ అశోక్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. గత ప్రభుత్వ పాలనలో కేవలం దరఖాస్తులకే తప్ప ఒక్క రేషన్ కార్డు కూడా కొత్తది ఇవ్వలేదని విమర్శించారు. దొరల పాలన పోయి ప్రజాపాలన వచ్చిన సందర్భంగా నూతన రేషన్ కార్డులు ఇస్తున్నామని ఆయన అన్నారు. చిట్యాల మండలానికి 1600 రేషన్ కార్డులు అందజేయడమే కాకుండా, 2000 యూనిట్లను పాత కార్డు లకు అదనంగా జమ చేశామని తెలిపారు. పేదవానికి బుక్కెడు అన్నం పెట్టడం కోసమని ఆనాడు కాంగ్రెస్ పార్టీ ఆహార భద్రత కార్యక్రమం చేపట్టిందని, ఇందిర ఇండ్లను కాంగ్రెస్ ప్రభుత్వమే అందజేస్తుందని తెలిపారు. చిట్యాల మండలానికి 500 కు పైగా ఇందిర ఇండ్లను మంజూరు చేసినట్లు ఆయన హర్షద్వానాల మధ్యన తెలిపారు. పట్టణంలో జాతీయ రహదారిపై రోడ్డు దాటే సమయంలో ప్రమాదాలకు గురై, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఫ్లైఓవర్ నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. హై స్కూల్ వద్ద, బస్టాండ్ వద్ద రోడ్డు దాటడానికి ఇబ్బందులకు ఏర్పడతాయని ప్రజలు దృష్టికి తీసుకురాగానే రెండు చోట్ల అండర్ పాస్ లను మంజూరు చేయించినట్లు ఆయన తెలిపారు. ధనిక రాష్ట్రంగా ఏర్పడ్డ తెలంగాణను, గత పాలకులు ఎనిమిది లక్షల కోట్ల అప్పు ను మిగల్చారని ఆవేదన వ్యక్తం చేశారు. గత పది సంవత్సరాలుగా జిల్లాలో మంత్రిగా పనిచేసిన వ్యక్తి నకరేకల్ నియోజక వర్గనికి ఏమి చేయలేదని విమర్శించారు. గత పాలకులు శివన్న గూడెం, ఐటిపాముల, డిండి, బ్రాహ్మణ వెల్లంల, పిల్లాయి పల్లి, ధర్మారెడ్డి పల్లి కాలువను పూర్తి చేయడంలో విఫలమయ్యారని, ప్రజాపాలన వచ్చిన తర్వాత యుద్ధ ప్రాతిపదికన పనులు ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. అనునిత్యం ప్రజల కోసం పనిచేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అండగా అందరూ ఉండాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. అంతరం నూతన రేషన్ కార్డులను, కళ్యాణ లక్ష్మి, ముఖ్య మంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. తహసిల్దార్ కృష్ణా నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డిసిసిబి వైస్ చైర్మన్ ఏసి రెడ్డి దయాకర్ రెడ్డి, చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నర్ర వినోద మోహన్ రెడ్డి, వెలిమినేడు సింగిల్ విండో చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, చిట్యాల మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య యాదవ్, గుడిపాటి లక్ష్మీ నరసింహ, డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు, క్నాట వెంకన్న, జనగాం రవీందర్ గౌడ్, ఎద్దులపురి కృష్ణ, మారగొని ఆంజనేయులు గౌడ్, ఏర్పుల పరమేష్, కోనేటి కృష్ణ, ఇబ్రహీం, బొబ్బలి రాంరెడ్డి, బెల్లి సత్తయ్య, ఎంపీడీవో విజయలక్ష్మి, నయాబ్ తాసిల్దార్ విజయ, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, సి.ఐ నాగరాజు, ఎస్ ఐ రవికుమార్ తదితరులు ఉన్నారు.




## విద్యార్థుల్లో చైతన్యం నింపిన యువ వికాస్!!

### గుండ్రాంపల్లి, వెలిమినేడులో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రేరణాత్మక కార్యక్రమం



**చిట్యాల రూరల్, జూలై 22, ప్రభాతవార్త :** చిట్యాల మండలం గుండ్రాంపల్లి, వెలిమినేడు గ్రామాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో లయన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ ఆదర్శ్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన యువ వికాస్ కార్యక్రమం విద్యార్థుల్లో నూతన చైతన్యాన్ని నింపింది. ఈ సందర్భంగా మోటివేషనల్ స్పీకర్ సాయి కిరణ్ విద్యార్థులకు విద్య, వ్యక్తిత్వ వికాసం, డ్రగ్స్ నిర్మూలన, భవిష్యత్తు లక్ష్యాలను చేరుకోవడానికి అవసరమైన మెలుకువలపై అవగాహన కల్పించారు. మంచి అలవాట్లు, సమయపాలన, ఆత్మవిశ్వాసం అనేవి విజయానికి బాటలు వేసేవని వివరించారు. గుండ్రాంపల్లిలో జరిగిన కార్యక్రమానికి మండల విద్యాధికారి పానుగోత్ సైదానాయక్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎంచుకున్న లక్ష్యాలను సాధించాలన్న తపన మన నుంచే రావాలని తెలిపారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, క్రమశిక్షణతో ముందుకు సాగితే ఎలాంటి విజయాన్నైనా సాధించవచ్చని సూచించారు. ఆయా పాఠశాల ప్రధానో పాధ్యాయులు అరెడ్ల వెంకట్ రెడ్డి, యానాల నర్సిరెడ్డి మాట్లాడుతూ ఈ తరహా కార్యక్రమాలు విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించేందుకు దోహదపడతాయని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ ఆదర్శ్ అధ్యక్షుడు రమేష్ పెండ్యాల, జెడ్సి విష్ణు కర్నాటి, క్లబ్ కోశాధికారి వెంకట్ రావు పనకంటి, మాజీ జెడ్సి ప్రభాకర్ సంధినేని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వీరేశం

*ప్రభాత వార్త కేతేపల్లి జూలై 22*



మంగళవారం నాడు కేతేపల్లి మండలానికి సంబంధించిన 540 రేషన్ కార్డులు, ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజ్యూరెన 39 చెక్కులను, కల్యాణ లక్ష్మీ కింద మంజ్యూరెన 30 మంది లబ్దిదారులకు అందజేసిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం,ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గడిచిన ప్రభుత్వంలో ఒక్క రేషన్ కార్డ్ కూడా ఇవ్వలేదు.ప్రజా పాలన ఇందిరమ్మ రాజ్యం వచ్చిన త్వరత అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇస్తున్నాం,ప్రజలకు మేలు చేయాలని ఉద్దేశంతోనే సన్నబియ్యం కార్యక్రమం చేపట్టడం జరిగింది,రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, సన్నబియ్యం ఇస్తుంటే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని అనేక అసత్య ప్రచారాలు చేస్తున్నారు బిఆర్ఎస్ వారు,గతంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తాం అన్నారు అవి రాలేదు ఇవ్వలేదు మన ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ నియెజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వం మంజురు చేసింది,ఈ రాష్టంలో పేద ప్రజల కోసం పని చేసేది కాంగ్రెస్ పార్టీ,పేద వారికి ఆహార భద్రత, ఇండ్ల ఇవ్వాలని రేషన్ కార్డు లు సన్నబియ్యం తీసుకవచ్చింది కాంగ్రెస్ బంగారు తెలంగాణ చేస్తాని చెప్పి, అప్పుల తెలంగాణ చేశారు, బిఆర్ఎస్ నాయకులు మీ కోసం నిరంతరంకష్టపడుతా, ప్రభుత్వ పథకాలు పేదలకు అందేలా చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో అశోక్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ గుత్తా మంజుల మాధవరెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ బోళ్ల వెంకట్ రెడ్డి, కేతపల్లి తహసిల్దార్ ఉదరగుడి రమాదేవి,ఎంపీడీవో శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు కంపసాటి శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోట పుల్లయ్య, వెంకట నర్సయాదవ్, బీరం జాన్ రెడ్డి మట్టి సల్మాన్ తదితరులు నాయకులు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వల్లాల ఆదర్శ పాఠశాలకు విచ్చేసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగళి శ్రీ పాల్ రెడ్డి

*శాలిగౌరారం. ప్రభాతవార్త. జూలై 22*



శాలిగౌరారం మండల పరిధిలోని అన్ని పాఠశాలల్లో శిళిగిగే గిళీ ఉపాధ్యాయ సభ్యత నమోదు కార్యక్రమాన్ని, శాలిగౌరారం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నిర్వహించడం జరిగిందిఈ కార్యక్రమానికి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగళి శ్రీ పాల్ రెడ్డి వల్లాల ఆదర్శ పాఠశాలలో ముఖ్య అతిథిగా హాజరైన, పలు ఉపాధ్యాయ సమస్యల గురించి మాట్లాడుతూ అందులో భాగంగా మోడల్ ఉపాధ్యాయుల సమస్యలైన 010, నోషనల్ ఇంక్రిమెంట్, పదోన్నతుల గురించి వీలైనంత త్వరగా పరిష్కారం అయ్యే విధంగా చూస్తానని ఉపాధ్యాయులకు నమ్మకం కలిగించారుఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి మేకల జాన్ రెడ్డి, సుంకరి భిక్షం గౌడ్,కాళం నారాయణ రెడ్డి, శాలిగౌరారం మండల అధ్యక్షులు పున్న శ్రీనివాసు, ప్రధాన కార్యదర్శి గుత్తా ప్రభాకర్ రెడ్డి, మరియు వల్లాల ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణమోహన్ ఉపాధ్యాయులు కుక్కడపు శ్రీనివాసు, సంధ్యారాణి, దామెర్ల కృష్ణయ్య, కేతేపల్లి శ్రీను, చంద్రశేఖర్ ,శ్రీరాములు,సంధ్య, సంగీత, సృజన, అనురాధ, మల్లేష్ ,జేబున్నీస, రవి,రాధ తదితరులు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ని ఘనంగా సత్కరించడం జరిగింది

## మినీ స్టేడియంలో వెలగని లైట్లతో మార్నింగ్ వాకర్స్ అవస్థలు

### మున్సిపాలిటీ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ స్పందించిన అధికారులు



**నకిరేకల్. ప్రభాతవార్త. జూలై 22** నకిరేకల్ పట్టణంలోని మినీ స్టేడియంలో వాకింగ్ చేసే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతి రోజు ఉదయం స్టేడియం లో వాకింగ్‌కి వెళ్తున్న మార్నింగ్ వాకర్స్ కు ప్రస్తుతం లైట్లపై ఆధారపడాల్సిన పరిస్థితి నెలకొంది. స్టేడియంలోని స్ట్రీట్ లైట్లు పని చేయకపోవడంతో చీకటిగా ఉండడంతో వాకర్స్ తీవ్ర అసౌకర్యాన్ని అనుభవిస్తున్నారు. "మేము ఆరోగ్యం కోసం ప్రతి రోజు వాకింగ్‌కి వస్తున్నాం. కానీ చీకట్లో వాకింగ్ చేయడం ప్రమాదకరంగా స్టేడియం మారిందని. కొన్నిసార్లు క్రిమి కీటకాలతో వాకర్స్ కి ప్రమాదం జరిగే అవకాశం ఉన్నది స్టేడియంలో వీధి కుక్కలు కూడా దాడి చేసే అవకాశాలు ఉన్నాయి" అని వాపోతున్నారు. మునిసిపాలిటీ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ స్పందన లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యను తక్షణమే పరిష్కరించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఓపెన్ జిమ్ముకు సంబంధించిన ఎక్విప్మెంట్స్ సరిగా పని చేయడం గతంలో స్టేడియంలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేశారు నాణ్యత లేని కారణంగా సరిగా పనిచేయడం కొన్ని వస్తువులు ఊడిపోయి దర్శనమిస్తున్నాయి స్టేడియంలో పరిసరాలను శుభ్రంగా ఉంచకపోవడం చెత్త చెదారంతో నిండుకొని ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని చిన్న వానజల్లు వచ్చినా బురదమయంతో ఇబ్బందులు పడుతున్నామని ముక్కు పిండి ఇంటి పన్నులు వసూలు చేసే మున్సిపాలిటీ వారు ప్రజల కోసం ఇలాంటి చిన్న చిన్న సౌకర్యాలు కల్పించలేకపోతున్నారని సమస్యలతో నిండుకున్న స్టేడియంను పట్టించుకునే నాధుడే లేడని లైట్లు వెల్గక పోవడంతో మహిళలు చీకట్లో వాకింగ్ చేయలేక ఇబ్బందులు పడుతున్నామని చీకట్లో దొంగల భయం కూడా ఉన్నదని మహిళ వాకర్స్ భయ పడుతున్నారు. తక్షణమే స్టేడియంలో లైట్లు పనిచేసేలా సరిచేసి ప్రజలకు సురక్షిత వాతావరణం కల్పించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులదేనని పలువురు మార్నింగ్ వాకర్స్ సూచిస్తున్నారు.

## విద్యాసంస్థల బందును విజయవంతం చేయాలి

**చిట్యాల, జులై 22, ప్రభాతవార్త** విద్యారంగంలోని ఉన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నేడు తలపెట్టిన విద్యాసంస్థల బందును జయప్రదం చేయాలని ఎస్ ఎఫ్ ఐ మండల కార్యదర్శి అరూరి ప్రణీత్ కోరారు. విద్యారంగంలోని సమస్యలు పరిష్కరించి పెండింగులో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# వన మహోత్సవం కింద మొక్కలు నాటడాన్ని వేగవంతం చేయాలి

### జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల కు అవసరమైన ఇసుక వివరాల పై నివేదిక సమర్పించాలి. పాఠశాలల్లో శానిటేషన్ ,ఆరోగ్య కమిటీలను ఏర్పాటు చేయాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.





**నల్గొండ. ప్రతినిధి. ప్రభాతవార్త జూలై 22** మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, బిసి సంక్షేమ ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎస్సీ ,ఎస్టీ సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ ,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు లు హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో వివిధ అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో ఆయా అంశాలపై సమీక్ష నిర్వహిస్తూ జిల్లాలో వనమహోత్సవం కింద మొక్కలు నాటే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని,ఈ అంశంపై ప్రతిరోజు పర్యవేక్షించాలని, ప్రత్యకించి ఈత చెట్లు ఎక్కువగా నాటాలని ఆదేశించారు.జిల్లాలో ఇందిరమ్మ ఇళ్లకు అవసరమైన ఇసుక వివరాలపై తక్షణమే నివేదిక సమర్పించాలని గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్ ను ఆదేశించారు. అలాగే ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ పెంచాలన్నారు.స్టోన్ క్రషర్ ధరలు నిర్ధారించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ను ఆదేశించారు. పాఠశాల పరిధిలో పారిశుద్ధం, ఆరోగ్యానికి సంబంధించి జిల్లా, మండల ,పాఠశాల స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఆయా సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలో, మహాత్మ జ్యోతిబా పూలే పాఠశాలల్లో అత్యవసరమైన సివిల్ పనులకు సంబంధించి ప్రతిపాదనలు పంపించాలని ఆర్సిఓలను ఆదేశించారు. ఆయా పాఠశాలలకు గుడ్ల సరఫరా విషయమై శుక్రవారం నాటికి టెండర్లను పూర్తిచేయాలని, అలాగే సంక్షేమ శాఖకు సంబంధించి ఎయిడ్స్ అప్లియన్సెస్ విషయంలో వివరాలు సమర్పించాలని సంక్షేమ అధికారిని చెప్పారు. అంతకు ముందు రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భూ భారతి కింద వచ్చిన దరఖాస్తులలో సాధ్యమైనన్ని ఆగస్టు 14 వరకు పరిష్కరించాలన్నారు.. ఇందిరమ్మఇండ్లకు సంబంధించి కొన్ని జిల్లాలలో ఇసుక. ఇబ్బంది ఉందని,ఇసుక అందుబాటులో ఉన్న జిల్లాలు ఇతర జిల్లాలకు ఇసుక సరఫరా చేయాలని చెప్పారు. ఇసుక కరణంగా ఎక్కడ ఇందిరమ్మ ఇండ్లు ఆగరాదన్నారు. ఒదిరమ్మ ఇండ్లకు నిరుపేదలనే ఎంపిక చేయాలన్నారు.డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు లబ్దిదారుల ను గుర్తించాలన్నారు. రాష్ట్ర బి సి సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ మహిళల ఉచిత బస్సు పథకం కింద 200 కోట్ల మహిళలు ప్రయాణం చేసి 6700 కోట్లు చెల్లించిన సందర్భంగా ఈ నెల 23 న రాష్ట్ర వ్యాప్తంగా సంబరాలు నిర్వహించాలన్నారు. అటవీశాఖ మంత్రి కొండా సురేఖ మాట్లా డుతూ వనమహోత్సవం కింద రాష్ట్ర వ్యాప్తంగా ఒకరోజు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి పెద్ద ఎత్తున మొక్కలు నాటలన్నారు.పెద్ద మొక్కలు నాటాలన్నారు. రాష్ట్ర ఎస్ సి ఎస్ టి ,సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ దివ్యంగుల కు ఎయిడ్స్ అప్లయెన్సెస్ కై లబ్ధిదారులను గుర్తించి జాబితా పంపాలన్నారు.అధన్పు కలెక్టర్లు జె.శ్రీనివాస్, నారాయణ్ అమిత్,సంబంధిత జిల్లా అధికారులు ఈ వీడియో కాన్ఫెరెన్సు కు హాజరయ్యారు.

# గంజాయి,డ్రగ్స్,బెట్టింగ్ యాప్సలకు విద్యార్థులు, యువకులు దూరంగా ఉండాలి

### శివరాంరెడ్డి డి.ఎ.స్పి నల్గొండ




**నల్గొండ టౌన్ జూలై 22, ప్రభాతవార్త:** గంజాయి, డ్రగ్స్ మరియు మత్తు పదార్థాలకు ఆన్లైన్ బెట్టింగ్స్, లోన్ యాప్ లకు విద్యార్థులు, యువకులు దూరంగా ఉండాలని నల్గొండ డిఎస్పీ శివర్నామరెడ్డి పిలుపునిచ్చారు. డి.వై.ఎఫ్.ఐ నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఈనెల 24 నుంచి ఆగస్టు02 వరకు నిర్వహించే సైకిల్ యాత్రకు సంబంధించిన పోస్టర్ ను డి.వై.ఎఫ్.ఐ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. సమాజ మార్పు కోసం, డ్రగ్స్ ను గంజాయిని అరికట్టాలని జిల్లా వ్యాప్తంగా సైకిల్ యాత్ర చేస్తున్న డివైఎఫ్ఐ కమిటీకి అభినందనలు తెలియజేశారు. ప్రస్తుతం సమాజాన్ని డ్రగ్స్ అనే మహమ్మారి పట్టిపీడిస్తుందని ఈ మహమ్మారిని అరికట్టడానికి పోలీస్ శాఖ అనేక రకాలుగా చర్యలు తీసుకుంటున్న సంగతి గుర్తు చేశారు. తెలిసి తెలియకుండా ఆన్లైన్ బెట్టింగ్ యాప్లలో డబ్బులు పెట్టి పోవడం వల్ల ఆత్మహత్యలు చేసుకుని అనేకమంది యువకులు 30ఏళ్ల లోపు వాళ్లు రాష్ట్ర వ్యాప్తంగా చనిపోయిన సంఘటనను గుర్తు చేశారు. ఎలాంటి లోన్ యాప్ లకు, బెట్టింగ్ యాప్ లకు విద్యార్థులు, యువకులు అలవాటు పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తు న్నామని తెలియజేశారు. విద్యార్థులు, యువకులు చెడు మార్గంలో ప్రయాణించడం వల్ల కుటుంబాలు చిన్నాభిన్నం అయిపోయి ఆర్థికంగా, మానసికంగా నష్టపోవడం జరుగుతుందని తెలియజేశారు. డ్రగ్స్ గంజాయిని రవాణా చేస్తున్న వారిపై, నిషేధిత యాప్లను ప్రమోట్ చేస్తున్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకొని వారిపై ఉక్కు పాదం మోపుతామని హెచ్చరించారు. మండలంలో ఎక్కడనైనా గంజాయి సేవిస్తున్నటువంటి సమాచారం ఉంటే నేరుగా పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నల్గొండ పట్టణ కార్యదర్శి గుండాల నరేష్, పట్టణ అధ్యక్షులు పాలాధి కార్తీక్, కమిటీ సభ్యులు జి.రఘువరన్, కిరణ్, సుక్మార్, తరుణ్, మహేష్ పాల్గొన్నారు.

# ఫేషియల్ రికగ్నిషన్ ముఖ గుర్తింపు తప్పనిసరి ఉండాలన్న కేంద్ర ప్రభుత్వ ఆదేశాలు వెనక్కి తీసుకోవాలి

**నల్గొండ టౌన్ జూలై 22 ప్రభాతవార్త:** నల్గొండ అంగన్వాడి ప్రాజెక్టు ఆఫీస్ వద్ద ప్రాజెక్టు మీటింగులో జూలై 1 నుండి కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన అంగన్వాడి కేంద్రాల్లో లబ్ధిదారులకు పోషకాహార పంపిణీకి ఫేషియల్ రికగ్నేషన్ ముఖ గుర్తింపు తప్పనిసరి ఉండాలని కేంద్ర ప్రభుత్వ ఆదేశాలు జారీ చేసింది. దీనిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే వెనక్కు తీసుకోవాలని ..తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ ) డిమాండ్ చేస్తుంది. నల్లగొండ ప్రాజెక్టు పరిధిలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని సమస్యలతో కూడుకున్న మెమొరండం స్థానిక దిదీశివీ కి మంగళవారం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సీఐటీయూ నల్గొండ టౌన్ కన్వీనర్ అవుట రవీందర్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన అంగన్వాడీ సెంటర్లలో పోషకాహార పంపిణీకి ఫేషియల్ రికగ్నిషన్ ముఖ గుర్తింపు తప్పనిసరిగా ఉండాలనే ఆలోచన ఆదేశాలు జారీ చేసి దీనివల్ల అంగన్వాడి సెంటర్లకు వచ్చే లబ్ధిదారులు వాళ్ల ఫేషియల్ రికగ్నేషన్ నెట్ ప్రాబ్లంతో తీసుకోకపోవడంతో రోజుల తరబడి లబ్ధిదారులకు సరైన పోషకాహారం ఇవ్వడంలో అంగన్వాడి సెంటర్లో టీచర్లు లబ్ధిదారులు ఇబ్బందులకు గురవుతున్నారని తెలియజేశారు. దీనిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే వెనుకకు తీసుకొని రిజిస్టర్ లో సంతకాలు పెట్టించుకుని ఫుడ్ ఇవ్వాలని, తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ ) డిమాండ్ చేస్తున్నది. నల్గొండ ప్రాజెక్టు పరిధిలో జనవరి 2025 నుండి జూన్ వరకు ఇంటి కిరాయిలు పెండింగ్లో ఉన్నాయి వాటి వెంటనే. చెల్లించాలి. అంగన్వాడీ కేంద్రాలకు రిపోర్టులు నమోదు చేయడానికి ప్రభుత్వ నుండి రికార్డులు ప్రభుత్వ సప్లై చేయాలి. అంగన్వాడీ కేంద్రాలలో వంట పాత్ర లేక 15 సంవత్సరాలు గడుస్తున్నా పాత వంట పాత్ర వండడం వల్ల పొందిన పదార్థాలు చెడిపోతున్నాయి కనుక వంట పాత్రలు ప్రభుత్వ సప్లై చేయాలి. మరియు గ్యాస్ స్టవ్లు రెగ్యులేటర్లు గ్యాస్ పైపులు కొత్తవి సరఫరా చేసి అంగన్వాడి సెంటర్లను మెరుగుపరిచే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ, టీచర్స్ !! హెల్పర్స్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కె విజయలక్ష్మి, ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు పి.సరిత, సముద్రమ్మ, స్వప్న, ప్రమీల, పి.లక్ష్మి, సునంద తదితరులు పాల్గొన్నారు



నల్లగొండ వార్త

# ఫుట్బాల్ ప్లేయర్స్ పేర్లు నమోదు చేసుకోవాలి

### ఉమ్మడి నల్గొండ జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొమ్మపాల గిరిబాబు వెల్లడి



**నల్గొండ టౌన్ జూలై 22, ప్రభాతవార్త:** ఉమ్మడి నల్గొండ జిల్లా ఫుట్బాల్ క్రీడాకారులు సీఆర్ఎస్, సీఎంఎస్ నందు నమోదు చేసుకోవాలని ఉమ్మడి జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొమ్మపాల గిరిబాబు తెలిపారు. ఈ సందర్భంగా నల్గొండలో ఆయన మాట్లాడుతూ.. 20252026 సంవత్సరంలో తెలంగాణ ఫుట్బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే సబ్ జూనియర్స్, జూనియర్స్, సీనియర్స్ విభాగాల్లో మరియు వివిధ వయసుకు సంబంధించిన ఫుట్బాల్ లీగ్స్ పోటీలో పాల్గొని నల్గొండ, యాదాద్రి భువనగిరి, సూర్యాపేట జిల్లాలకు చెందిన ఫుట్బాల్ క్రీడాకారులు, క్రీడాకారిణిలు సెంట్రల్ రిజిస్ట్రేషన్ సిస్టం మరియు కాంపిటీషన్ మేనేజ్మెంట్ సిస్టం నందు ndfanalgonda!!gmail.com ద్వారా తినీనీ పేర్లు నమోదు చేసుకోవాలని ఉమ్మడి నల్గొండ జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొమ్మ పాల గిరిబాబు మంగళవారం పట్టణంలోని మేకల అభినవ్ అవుట్ డోర్ స్టేడియంలో క్రీడాకారులకు తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి సమాజ సహకారం అవశ్యం

*కట్టంగూర్, జూలై 22, ప్రభాతవార్త,*



ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలతో పాటు తల్లిదండ్రుల సహకారం ఎంతో కీలకమని మండలంలోని యరసాని గూడెం ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చింత యాదగిరి అన్నారు. మంగళవారం యరసానిగూడెం ప్రాథమికోన్నత పాఠశాలలో గ్రామ యువత ఆకిటి వినోద్, ఆకిటి నవీన్, ఆకిటి మధు, భరత్, వారి కటుంబ సభ్యుల సహకారంతో వారి మాతృమూర్తి జ్ఞాపకార్థం పాఠశాల విద్యార్థులకు రూ.20 వేల విలువ గల షూస్, సాక్స్, బ్యాగులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడు తూ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే కాకుండా ఉచితంగా పాఠ్య పుస్తకాలు, వర్క్ బుక్స్, నోట్ పుస్తకాలు, రెండు జతల యూనిఫాంలు ఉచితంగా అందిస్తున్నదని, వీటికి తోడు సమాజసహకారం ఉంటే ప్రభుత్వ పాఠశాలలు మరింత బలోపేతమవుతాయన్నారు. దాతృత్వంతో 20 వేల రూపాయల విలువైన షూస్, సాక్స్, బ్యాగులతో పాటు విద్యార్థులకు స్నాక్స్ ను ఉచితంగా అందించిన ఆకిటి వినోద్ కుటుంబ సభ్యులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బుడిగెపాక శ్రీనివాస్, గాలి సంధ్యారాణి, శంకర్, తరాల పరమేశ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐ బాలకృష్ణని కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**డిండి, జూలై 22, ప్రభాతవార్త** డిండి పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ గా సిహెచ్ బాలకృష్ణ సోమవారం పదవీ బాధ్యతలు చేపట్టగా మంగళవారం డిండి మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు ఎస్సై బాలకృష్ణ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఎస్సై ని కలిసిన వారిలో డిండి మత్స్యశాఖ సొసైటీ చైర్మన్ మేకల కాశన్న, ఎంఎ ఖలీమ్, నల్లగుంతుల వెంకటయ్య, మూడవత్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సమరానికి సిద్ధం కావాలి: నియోజకవర్గ ఇన్చార్జి ఒంటెద్దు

**కాంగ్రెస్ పార్టీ విఫలమైన విధానాలే ప్రచార అస్త్రాలు**

**తెలంగాణ బిడ్డలకు బాకీపడ్డ సీఎం రేవంత్ రెడ్డి**

**అమలు నోచుకోని 6 గ్యారంటీలు వివాద రహిత**

**వ్యక్తులపై ఫోకస్ పెట్టండి**

*గరిడేపల్లి, జూలై 22, ప్రభాతవార్త :*

రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు బి.ఆర్.ఎస్ శ్రేణులు సిద్ధంగా ఉండాలని హుజుర్నగర్ నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ఇన్చార్జి ఒంటెద్దు నరసింహారెడ్డి పిలుపునిచ్చారు. గరిడేపల్లి లో మంగళవారం జరిగిన మండల బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. స్థానిక సమరానికి ప్రతి నాయకుడు, కార్యకర్త సిద్ధంగా ఉండాలని కోరారు. అధికార కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైన విధానాలనే ప్రచార అస్త్రాలుగా తీసుకొని గ్రామాల్లో ఇంటింటి ప్రచారం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 18 నెలలు అయినప్పటికీ ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో పూర్తిగా విఫలమైందని ఆయన ఆరోపించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు పరచడంలో సీఎం రేవంత్ రెడ్డి పూర్తిగా విఫలమై రాష్ట్రంలోని ప్రతి తెలంగాణ బిడ్డకు లక్షల రూపాయలు బాకీపడ్డాడని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో ఎవరికి వారు చేస్తున్న అర్థం లేని ప్రకటనతో రాష్ట్ర ప్రజలను అయోమయం పాలు చేస్తున్నారన్నారు. రాష్ట్ర మంత్రులు ఎవరికి ఎవరికివారు తనకు తోచినట్లు పొంతనలేని ప్రకటనలను గుప్పిస్తుండడం కాంగ్రెస్ పార్టీ అసమర్థత పాలనకి అద్దం పడుతుందన్నారు. రాష్ట్రంలో 70 లక్షల మంది రైతులకు రుణమాఫీ





చేయాల్సి ఉండగా కేవలం 22 లక్షల మంది రైతులకు 13700 కోట్లు చెల్లించి రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేతులు దులుపుకుందన్నారు. రుణమాఫీ పై రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలు అబద్ధమని నిరూపించేందుకు బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టంతో పూర్తి వివరాలు తెలుసుకున్నామని ఆయన వివరించారు. దీంతో రుణమాఫీపై చేస్తున్న కాంగ్రెస్ ప్రకటనలన్నీ అబద్ధమని రుజువైందన్నారు. ఇప్పటికీ 37 లక్షల మంది రైతులకు 37 వేల కోట్లు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం కల్లి బొల్లి కబుర్లు చెబుతూ తప్పించుకుంటుందని ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాల అమలులో ఘోరంగా ప్రజలను మోసం చేసిందని తెలిపారు. ఇక రైతు భరోసా, మహాలక్ష్మి ్మ తో పాటు హామీ ఇచ్చిన ఏ ఒక్క పథకాన్ని అమలు చేయలేక రేవంత్ రెడ్డి ప్రభుత్వం అబాసపాలైందన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో వీటినే ప్రచార అస్త్రాలుగా తీసుకొని బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు విరివిగా ప్రచారం చేసి ప్రజలను చైతన్యవంతులు చేయాల్సి న బాధ్యత ఉందన్నారు. గ్రామాలలో రాజకీయాలకు అతీతంగా ఉండే యువతను, వ్యక్తులను గుర్తించి వారికి పార్టీ నుంచి అవకాశం కల్పించే విధంగా శ్రేణులు పనిచేయాలని కోరారు. 42 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పిస్తాం అని చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వం మంత్రివర్గంలో, ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఇతర పార్టీ నియామకల్లో ఎందుకు అమలు చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లతో సంబంధం లేకుండా నాయకులు, కార్యకర్తలు అందరూ ప్రణాళిక బద్ధంగా ఎన్నికలను ఎదుర్కొని విజయం దిశగా సాగాలని ఆయన కోరారు. అన్ని మండలాల పార్టీ సమావేశాలు పూర్తయిన అనంతరం నియోజకవర్గస్థాయి పార్టీ సమావేశాన్ని నిర్వహిస్తామని ఆయన తెలిపారు. బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గుగులోత్ కృష్ణ నాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి, మండల పార్టీ నాయకులు గుత్తికొండ వెంకటరమణారెడ్డి, ఒక వంతుల పార్థసారథి, మా శెట్టి శ్రీహరి, పెండెం వీరయ్య గౌడ్, కడియం స్వప్న, కడప ఇసాక్, పిడమర్తి అంజి, వట్టి ఎల్లయ్య, మన్సూర్ అలీ ఎడవెల్లి వెంకటరెడ్డి, నల్లపాటి భాస్కర్, గుగులోతు హేమ్లా నాయక్, చామకూరి వీరయ్య, నట్టే సైదులు, రామ్ సైదులు తో పాటు పలువురు నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలను సంరక్షించండి పర్యావరణాన్ని పరిరక్షించండి



*నేరేడుచర్ల జూలై 22 ప్రభాతవార్త*

నాటిన మొక్కలను సంరక్షి ంచి పర్యావరణాన్ని పరిరక్షి ంచాలని నేరేడుచర్ల మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్ రెడ్డి కోరారు, ఆయన నేరేడుచర్లమున్సిపాలిటీలో 100 ప్రణాళికలో భాగంగా51వ రోజు మంగళవారం స్థానిక రామాపురంలో మొక్కలు నాటిన సందర్భంగా మాట్లాడుతూ పచ్చదనము పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని పేర్కొన్నారు, 6వ వార్డులోని రామాపురం రోడ్ ఏరియా యందు తడి చెత్త పొడి చెత్త తొ ఇంటిలో కంపోస్ట్ ఎరువు తయారు చేసుకోవడం గురించి అవగాహన కల్పించారు,డెంగ్యూ మలేరియాపై అవగాహన ర్యాలీ తీసి ప్రతి ఫ్రైడే ని డ్రైడే గా పాటించవల్సినదిగా వార్డు ప్రజలకు అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలోమున్సిపల్ కార్యాలయ అధికారులు, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, మెప్మా ఆర్ పి లు, ప్రజా ప్రతినిధులు, సమ భావన సభ్యులు వార్డు ప్రజలు పాల్గొన్నారు

## నేటి విద్యార్థి సంఘాల బంద్ కు డీవైఎఫ్ఐ మద్దతు




*హుజూర్ నగర్ టౌన్, జూలై 22, ప్రభాత్ వార్త :*

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీల్లో అపరి ష్కృతంగా వున్న సమస్యలను పరిష్కరించాలనీ, అలాగే ప్రయి వేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో అధిక ఫీజుల దోపిడీని అరికట్టా లని డిమాండ్ చేస్తూ వామపక్ష ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వ ర్యం లో బుధవారం చేపట్టను న్న రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థ ల బంద్ కు భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) రాష్ట్ర కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటించిందని జిల్లా డివైఎఫ్ఐ ఉపాధ్యక్షులు మీసాల వీరబాబు అన్నారు. మంగళవారం హుజూ ర్ నగర్ లోని సిపిఎం పార్టీ కా ర్యాలయంలో ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో అయన మాట్లాడు తూ అనేక ప్రభుత్వ పాఠశాలలో తర గతి గదులు లేక విద్యార్థులు ఇబ్బం దులు పడుతున్నారని, చాలాచోట్ల ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ప్రయి వేటు, కార్పొరేట్ విద్యా సంస్థల్లో ఫీజు ల దోపిడి నియంత్రణకు చట్టం తేవా లని అన్నారు. రాష్ట్రం లో విద్యాశాఖ కు మంత్రి లేకపోవడం వల్ల విద్యా రంగ సమస్యల పరిష్కారం కొరకు ఇబ్బందులు తలెత్తు తున్నాయని వెంటనే పూర్తి స్థాయి మంత్రి ని నియ మించాలని కోరారు. పెండింగ్ లో ఉన్న రూ. 8 వేల కోట్ల స్కాలర్షిప్ ల ఫీజు బకాయిలను విడుదల చేయా లని డిమాండ్ చేశారు. ఆర్టీసీ బస్సు ల్లో విద్యా ర్థులకు ఉచిత బస్ పాస్ సౌకర్యం కల్పించ డంతో పాటు ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలన్నారు. జాతీయ విద్య ప్రణాళిక 2020 తెలంగాణ లో అమలు చేయకుండా అసెంబ్లీలో తీర్మానం చేయాలని రాష్ట్ర ప్రభుత్వా న్ని కోరారు. బుధవారం హుజూర్ న గర్ పట్టణంలో జరిగే విద్యా సంస్థల బంద్ కు సహకరించాలని కోరారు ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షులు ఇందిరాల నరేష్,పట్టణ నాయకులు పవ న్, సతీష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు న్యాయ విజ్ఞాన సదస్సు

*హుజూర్ నగర్ టౌన్, జులై 22, ప్రభాతవార్త :*

పట్టణంలోని మైనార్టీ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో బుధవా రం సాయంత్రం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించనున్నట్లు మండల న్యాయ సేవాధికార సంస్థ ఇంచార్జ్ చైర్మన్ , జిల్లా ప్రధాన న్యాయ మూర్తి లక్షీ ్మ శారద మంగళవా రం ఒక ప్రకటన లో తెలిపారు. ఈ న్యాయ వి జ్ఞాన సదస్సు లో సీనియర్ సివిల్ జడ్జి రాధాకృష్ణ చౌహన్, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆయేషా సరీన, హుజూర్ నగర్ బార్ అసోసియేషన్ న్యాయవాదులు పాల్గొని విద్యార్థినులకు బాలికల, విద్య హక్కు చట్టం తో పాటు విని యోగ చట్టాలపై అవగాహన కలి గిస్తారని పేర్కొన్నా రు.

# అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలి

*గరిడేపల్లి, జూలై 22, ప్రభాతవార్త :*



మండలంలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు ప్రజలకు సంబంధించిన ప్రతి విషయంలో అప్రమత్తంగా ఉండాలని మండల తహసిల్దార్ బండ కవిత కోరారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల రెవెన్యూ కార్యాలయంలో మంగళవారం జరిగిన ప్రభుత్వ శాఖల అధికారుల సన్నాహక సమావేశంలో ఆమె మాట్లాడారు. వర్షాకాలం ప్రారంభం తో సీజనల్ వ్యాధుల పట్ల వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు. దీంతోపాటు గ్రామపంచాయతీ కార్యదర్శులు సిబ్బందితో గ్రామాల్లో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. గ్రామాల్లో ఎక్కడ కూడా మురుగు నీరు నిల్వ లేకుండా చూడాలని, దోమల వ్యాప్తి జరగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో సాగర్ ఎడమ ప్రధాన కాలువకు నీటిని విడుదల చేస్తారని, దీంతోపాటు కురుస్తున్న వర్షాలతో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు జాగ్రత్తలు సంబంధిత అధికారులు తీసుకోవాలని కోరారు, కాలువలకు సాగునీరు వదిలిన సమయంలో సమీప గ్రామాల ప్రజలకు సమాచారాన్ని అందించాలని సూచించారు. భారీ వర్షాలు కురిసినప్పుడు వాగులు వంకలు, పొంగి పొర్లిన సమయాల్లో సంబంధిత అధికారులు ఎటువంటి సంఘటనలు చోటు చేసుకోకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు. అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆమె కోరారు. విధుల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆమె కోరారు. సమావేశంలో మండల ప్రత్యేక అధికారి శ్యాంసుందర్, ఎంపీడీవో సరోజ, వ్యవసాయ అధికారి ప్రియతమ కుమార్, పి ఆర్ ఏ ఈ కళ్యాణ్, ఏఎస్ఐ గౌరీ శంకర్ గౌడ్, మండల వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, ఇరిగేషన్, ఆర్డబ్ల్యూఎస్, విద్యుత్ శాఖ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ గురుకులం పాఠశాల లో బోనాల సంబరాలు



*హుజూర్ నగర్ టౌన్, జూలై 22, ప్రభాతవార్త :*

హుజూర్ నగర్ పట్టణం లోని శ్రీ గురు కులం పాఠశాలలో ఆషాడ మాస బోనాల జాతర పురస్కరించుకొని విద్యార్థిని లు ఉపాధ్యాయినిలు బోనాల సంబరాలు నిర్వహించారు. కార్యక్రమం లో భాగంగా విద్యార్థిని, విద్యార్థు లు రాష్ట్రం లో రైతాంగానికి మే లు జరగాలని సమృద్ధిగా వాన లు కురిసి పాడి పంటలు బాగా ఉండా లని అందరికీ మేలు జరగాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ సంద ర్భంగా ప్రిన్సిపాల్ అనుముల ప్రియాం క మాట్లాడు తూ పండుగలు మన సంస్కృతి సాంప్రదాయాల కు ప్రతీక లని అందువల్ల ప్రతి ఒక్కరూ పండు గల అవగాహన వాటి అవశ్యక త తెలుసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్టులు ప్రద ర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. కార్యక్రమంలో విద్యా ర్థులు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

## ఆంజనేయ స్వామికి పంచామృత అభిషేకం


*హుజూర్ నగర్ రూరల్,జూలై 22,ప్రభాతవార్త*

మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలోని శ్రీ ఆది వరాహ లక్షి ్మ నరసింహ వేణుగోపాల స్వామి దివ్య క్షేత్రములో మంగళవారం క్షేత్రపాలకుడు శ్రీ ఆంజనేయ స్వామి వారికి పంచామృత అభిషేకము ఘనంగా నిర్వహించారు. ఉదయం అర్చకులు స్వామి వారికి 108 తమల పాకులచే ఆకుపూజ, గంధ సింధూరము, పానకం, వడపప్పు, పండ్లు, నారికేళము, పులిహోర, వడమాల, ప్రసాద నివేదనలతో పూలదండ అలంకరణ సహిత పూజా ,ప్రసాద వితరణ జరిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యరగాని గురవయ్య, ధర్మకర్తలు గంధం అంజయ్య, తిపిరిశెట్టి హరీష్ కుమార్, వేముల నరసింహారావు, కోలా కృష్ణ ప్రసాద్, పెనుబెల్లి హనుమంతరావు, మేరిగా కవిత, ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎంపీ లక్ష ్మణ రావు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారా చార్యులు, పి శ్రీనివాసచార్యులు,గింజల నరేందర్ రెడ్డి, వాసంతి ,పురం నాగరాజు,సురభి సైదులు,చిన్ను శ్రీనివాసరెడ్డి, సారెడ్డి వీరారెడ్డి,ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# కూలీలలో ఉత్సాహం నింపిన ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

మిర్యాలగూడ, జూలై 22 (ప్రభాతవార్త):





ప్రభుత్వకార్యక్రమాలతో బిజీ బిజీగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం లో క్షణం తీరిక లేకుండా సమీక్షలు, సమావేశాలు, పార్టీ కార్యక్రమాలు ఇలా నిత్యం బిజీ గా ఉండే ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బి ఎల్ ఆర్ మంగళవారం రైతు అవతారం ఎత్తారు. వివరాలు ఇలా ఉన్నాయి. మిర్యాలగూడ మండలం తక్కెళ్ళపాడు గ్రామంలో రైతులతో కలిసి నారు మడిని ట్రాక్టర్ తో దమ్ము చేసి మహిళా కూలీలతో నాటు వేసి పలువు రిని ఉత్సాహపరిచి స్వయంగా రైతులు ఎదుర్కొంటున్న కష్టాలను తెలుసుకున్న ఆయన సాగులో ఎదురవుతున్న ఇబ్బందులపై రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతే రాజుగా భావించిన కాంగ్రెస్ ప్రభుత్వం వారి సంక్షేమం కొరకు పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని, దీంతో రైతన్నల కళ్ళల్లో ఆనందం నిండుకుందన్నారు. రైతు భరోసా, రైతు రుణమాఫీ, 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్, పంటల బీమా, సన్న వడ్లకు బోనస్, పంటల నష్టపరిహారం తదితర రైతు క్షేమం కోరే ప్రభుత్వం కాంగ్రెస్ అన్నారు. సాగర్ ఆయకట్టులో ప్రత్యేక ప్రాధాన్యత గల మిర్యాలగూడ నియోజకవర్గాన్ని అన్నపూర్ణగా చేసిన ఘనత ఈ ప్రాంత రైతుల దన్నారు. అదే విధంగా సన్న బియ్యం. ఇందిరమ్మ ఇండ్లు, అర్హులైన పేదలకు రేషన్ కార్డులు, గృహ లక్ష్మీ పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ తదితర రైతు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. ప్రస్తుత వాన కాలం సీజన్ లో రైతులకు ఎరువుల కొరత లేకుండా చూడడంతో పాటు అధికారులు రైతు సంక్షేమం కొరకు పాటుపడేలా పని చేస్తానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులు, రైతు కూలీలు, అన్ని వర్గాల ప్రజలు అండదండగా ఉండి బాసటగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు గుండు నరేందర్ గౌడ్. బిక్షం.రామయ్య మురళి.వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మండల అధికారులతో ప్రత్యేక సమావేశం

### జిల్లా డిప్యూటీ కలెక్టర్ జి. వెంకటేశ్వర్లు

మాడుగులపల్లి, జూలై 22(ప్రభాత వార్త)



రైతులు వరి నాట్లు వేసే సీజన్ లో, ఫర్టిలైజర్ దుకాన దారులుయూరియా కొరతను సృష్టించి అధిక ధరలకు విక్రయించే అకాశం, ఉన్నందున మండలం లోని, ప్రతి ఫర్టిలజర్ దుకానాను నిత్యం తనిఖీ లు చేస్తుండా లని, మండల కేంద్రంలో ఇందుగుల రోడ్డులో ఉన్న పిఏసిఎస్ తిప్పర్తి, సేల్స్ పాయింట్ షాప్ వద్ద ఉన్న స్టాకు వివరాలను, రిజిస్టర్ లను,మాడుగులపల్లి వ్యవసాయ అధికారి శివరాం తో కలసి పరిశీలించిన, జిల్లా డిప్యూటీ కలెక్టర్, మండల స్పెషల్ ఆఫీసర్ జి. వెంకటేశ్వర్లు.అనంతరం మాడుగులపల్లి నూతన గ్రామ పంచాయతీ కార్యాలయంలో మండల అధికారులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి, ప్రస్తుత వర్షకాలం లో, సీజనల్ వ్యాధులపై ప్రభలే అవకాశం ఉన్నందున, అప్రమత్తం గా ఉండాలని, గ్రామాలలో శానిటేషన్ విషయం లో, డ్రైనేజీ ల విషయం లో తగు జాగ్రత్త లు తీసుకోవాలని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, యూరియా, ఎరువుల కొరత వంటి అంశాలపై, ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, ఫర్టిలైజర్ దుకాణా దారులు, ధరల సూచికను, షాప్ ముందు ఏర్పాటు చేయాలని, అధిక ధరలకు విక్రయించవద్దని, విక్రయించిన మందులకు, రసీదులివ్వాలని,రైతు వివరాలను నమోదు చేయాలనీ ఫర్టిలైజర్ దుకణా దారులకు సూచించారు, నిబంధన లు పాటించని, యాజమాన్యం పై చట్టపరమైన చర్యలు తీసుకోబడతయని తెలిపారు.కార్యక్రమం లో అయనవెంట మండల తహసీల్దార్ సరోజ పావని, మండల విద్యాధికారిని సి ఎచ్ వెంకటమ్మ, ఇంచార్జి ఎంపిడిఓ సంగీత, డిప్యూటీ తహసీల్దార్ కత్తుల సైదులు, పి ఎచ్ సి సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

## వెన్నెముకలో కనితిని తొలగించిన యశోద వైద్య బృందం

మిర్యాలగూడ జూలై 22 (ప్రభాతవార్త)




: ఐదు గంటల పాటు అరుదైన శస్త్రచికిత్స చేసి వెన్నెముకలో కనితిని యశోద వైద్య బృందం తొలగించినట్లు యశోద ఆసుపత్రి డైరెక్టర్ గోరుకంటి పవన్, కె శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ చిదురలు తెలిపారు. మంగళవారం నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని లక్ష్మీ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కన్సల్టెంట్ న్యూరో సర్జన్ డాక్టర్ శ్రీనివాస్ బోట్ల మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణానికి చెందిన గోన సరిత ఆరు నెలల నుంచి వెన్ను నొప్పితో బాధపడుతున్నారని, పని ఒత్తిడి వల్ల కలిగే సాధారణ నొప్పిగా భావించి నిర్లక్ష్యం చేసింది. నొప్పి తీవ్రత పెరిగి నడవలేని స్థితికి చేరిన ఆమెను యశోద ఆసుపత్రికి తీసుకొచ్చి నట్లు డాక్టర్ శ్రీనివాస్ బోట్ల తెలిపారు. రోగిని పరిశీలించిన వైద్య బృందం ఎంఆర్ఐ స్కాన్లో ఆమె వెన్న ముకలో కణతిని గుర్తించారు. నరాలకు వత్తిడి పెరిగి తీవ్రమైన నడుము నొప్పితో నడవలేక పోతున్నట్లు గుర్తించారు. అత్యాధునిక వైద్య పరికరాలతో ఐదున్నర గంటలు శ్రమించి అత్యంత క్లిష్టతరమైన శస్త్ర చికిత్స చేసి ఆమె వెన్నెముకలో ఉన్న కనితినితొలగించి ప్రాణాన్ని కాపాడినట్లు పేర్కొన్నారు. న్యూరో ఐసీయూ ఫిజియోథెరపీతో తిరిగి నడవగలిగే స్థితికి వచ్చారని తెలిపారు. శస్త్ర చికిత్స చేసిన మూడు రోజులకే తనకు నడిపించారని నాకు మళ్ళీ నడిచే అవకాశం కల్పించిన వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో పి.ఆర్.ఓ. ఏ. వాసు కిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చేనేత సంక్షేమ పథకాలను కార్మికులు సద్వినియోగం చేసుకోవాలి

చౌటుప్పల్, జూలై 22 (ప్రభాతవార్త)

చేనేత కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని రాష్ట్ర చేనేత, జౌళీ, హస్తకళల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయర్ అన్నారు. స్థానిక పద్మావతి ఫంక్షన్ హాల్లో మంగళవారం చేనేత కారనమకులకు అమలు చేసునతన్న తెలంగాణ నేతన్న భరోసా, తెలంగాణ నేతన్న భద్రత, పొదుపు, రుణమాఫీ పథకాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను నేతన్నలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. చేనేత కార్మికుడు ఏడాది కాలంలో కనిష్ఠంగా నాలుగు వార్పులు(28 చీరలు) నేసి వాటిపై తెలంగాణ హ్యాండ్లూం లేబుల్ అంటించి సహాయ సంచాలకులు కార్యాలయానికి తెలియజేస్తే ప్రతి కార్మికుడికి రూ.18 వేలు, సహాయకుడికి రూ.6 వేల చొప్పున వారి ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందన్నారు. కార్మికుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చేనేత జౌళిశాఖ అదనపు సంచాలకులు బి.శ్రీనివాస్‌రెడ్డి, సంయుక్త సంచాలకులు బి.ఇందుమతి, రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ బి.పద్మ, జిల్లా సహాయ సంచాలకులు ఎ.శ్రీనివాస్, జిల్లా సమాయ సంచాలకులు ఎస్.ద్వారక, డిఓలు, ఎడిఓలు, చేనేత కార్మికులు, నాయకులు గంజి మురళీధర్, గుర్రం నర్సింహా, గుండు వెంకటనర్సు, ముషం నరహరి, వర్కాల చంద్రశేఖర్, గణేష్, కర్నాటి వెంకటేశం తదితరులున్నారు.



## మిర్యాలగూడ వార్త

# నేటి యువత దాశరథి కృష్ణమాచార్యులను ఆదర్శంగా తీసుకోవాలి

### -ప్రధానోపాధ్యాయులు గుడిపాటి కోటయ్యయాదవ్



మిర్యాలగూడ, జూలై 22 (ప్రభాతవార్త)

దాశరధి కృష్ణమాచార్యులను నేటి యువత ఆదర్శంగా తీసుకొని సమాజంలో జరుగుతున్న అన్యాయాన్ని ఎదిరించాలనిపాఠశాల ప్రధానోపాధ్యాయులు గుడిపాటి కోటయ్యయాదవ్ అన్నారు. మంగళవారం మిర్యాలగూడ మండలం జప్తివీరప్పగూడెంజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దాశరధి కృష్ణమాచార్య శతజయంతి సందర్భంగా యన చిత్రపటానికి పూలమాలలు వేసినివాళులర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆంధ్ర మహాసభ కార్యకర్తగా తెలంగాణ ప్రాంత ప్రజల దోపిడికి,అణిచివేతకు, పీడనకు వ్యతిరేకంగా నిజాం నిరంకుశత్వంపై కలమెత్తిన కవి దాశరధి కృష్ణమాచార్య అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దామోదర్‌రెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, మాధవి, శ్రీనివాస్‌రెడ్డి, బలరాం,చంద్రకళ, రవికుమార్, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## యూరియాను అధిక రేట్లకు విక్రయిస్తే కఠిన చర్యలు

### -ఎరువుల గోదాముల్లో స్టాక్ బోర్డు నిర్వహించాలి

మిర్యాలగూడ, జూలై 22 (ప్రభాతవార్త)



పిఏసిఎస్ పరిధిలో ఉన్న ఎరువుల గోదాముల్లో స్టాక్ బోర్డులు, స్టాక్ రిజిస్టర్లు నిర్వహించాలనిమిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్అమిత్ అన్నారు. మంగళవారం మిర్యాలగూడ మండల కేంద్రంలోని పిఏసిఎస్‌నుఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడారు. మిర్యాలగూడ డివిజన్‌లో యూరియా కొరత ఎక్కడ లేదని, సరిపోను యూరియా ఉన్నందున,రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. రైతుల నుండి ఆదార్‌కార్డు తీసుకొని యూరియా ఇవ్వాలన్నారు. యూరియానుఎమ్మార్పీ ధరల కంటే అధిక ధరలకు విక్రయించినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వారి వెంట మండల వ్యవసాయాధికారి, ఇంచార్జి ఏడిఏ దీరావత్ సైదానాయక్, మిర్యాలగూడ తహశీల్దార్ సురేష్‌లున్నారు.

# కలిసికట్టుగా పనిచేద్దాం ...స్థానిక ఎన్నికలలో గులాబి జెండా ఎగరేద్దాం..

హుజూర్‌నగర్‌టౌన్ జూలై 22 ప్రభాతవార్త

రాబోయే స్థానిక ఎన్నికలలో హుజూర్‌నగర్ నియోజకవర్గంలో నాయకులు, కార్యకర్తలు అంతా సమిష్టిగా పనిచేసి గులాబిజెండా ఎగరేద్దామని బిఆర్ఎస్‌పార్టీ హుజూర్‌నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నర్సింహారెడ్డి అన్నారు. మంగళవారం హుజూర్‌నగర్ పట్టణంలోని శ్రీలక్ష్మిఫంక్షన్‌హాల్‌లో మా జీ జడ్పీటిసి కొప్పుల సైదిరెడ్డి ఆధ్వర్యంలో మండల ప్రధాన కార్యదర్శి అబ్దుల్ నబీ అధ్యక్షతన నిర్వహించిన హుజూర్‌నగర్ మండల పార్టీ ముఖ్య కార్య కర్తల ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థలైన సర్పంచ్, ఎంపిటిసి, జడ్పీటిసిల పాలన కాలం ఏడాదికిపైగా ముగిసి పోయినా నేటి వరకు ఎన్నికలు నిర్వహించలేని చేతగాని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. సకాలంలో ఎన్నికలు నిర్వహించక కేంద్రం నుంచి రావ లసిన రూ.1170 కోట్ల అభివృద్ధి పైసలు రాకుండా పోయాయన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సోనియా, రాహుల్‌గాంధీ వంటి జాతీయ నాయకులను ఎన్నికల సమయంలో తెచ్చి రాష్ట్రంలో ప్రకటించిన హామీలను అమలు చేయలేక మల్లగుల్లాలు పడుతుందని విమర్శించారు. కాంగ్రెస్‌పార్టీ వైఫల్యాలను గడప గడపకు తీసుకువెళ్లి స్థానిక ఎన్నికలలో పార్టీ గెలుపుకోసం కృషి చేయాలన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి కంటే కాంట్రాక్ట్ కమీషన్ల దోపిడీ



ఎక్కువైందని తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి 18 నెలల్లో 48 సార్లు ఢిల్లీ వెళ్లినా రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ ఇవ్వలేదని అన్నారు. పీఠం కాపాడుకోవడానికి రేవం త్‌రెడ్డి కుస్తీలు పడుతున్నారు తప్ప ప్రజా సంక్షేమం, అభివృద్ధి లేదన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో తిరిగి బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని కష్టకాలంలో పార్టీని వదిలి వెళ్లిన వారిని తిరిగి పార్టీలో చేర్చుకోమని అన్నారు. నాయకులు, కార్యకర్తలు వచ్చే స్థానిక ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీని గెలిపించేందుకు అవిశ్రాంతంగా కృషి చేయాలని, పార్టీ కోసం పని చేసిన వారికి తగిన గుర్తింపు, ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు డాక్టర్ కె.ఎల్.ఎన్.రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్, మాజీ సర్పంచ్‌లు గుజ్జుల సుజాత అంజిరెడ్డి, షేక్ అలీ, కీతా జయమ్మ ధనమూర్తి, పత్తిపాటి రమ్య నాగరాజు, గల్లా సైదులు, అద్దంకి సైదేశ్వరరావు, పల్లె నాగిరెడ్డి, చీకూరి రాజారావు, షేక్ అలీ, మల్లేపల్లి వీరబాబు, కామిశెట్టి వెంకటేశ్వర్లు, సారెడ్డి భాస్కర్‌రెడ్డి, సాముల మట్టారెడ్డి, ముక్కెర్ల మట్టయ్య, కట్టా స తీష్, లింగారెడ్డి, గోలి శ్రీను, నర్సింహారావు, తోట భిక్షం, చీకూరు నారాయణ, వీరమళ్ల సుందరయ్య, గొర్రె సూర్యనారాయణ, మాద్గుల పరుశురాం, కడియం అశోక్, దుగ్గి నర్సింహారావు, ఎండి. ముజీబ్, గండు సైదులు, వెంగళరావు, నర్సింహయ్యయాదవ్, మేడి రాము, బ్రహ్మారెడ్డి, జింకల శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, జోజిరెడ్డి సతీష్, పిచ్చిబాబు, రమేష్, వెంకన్న, కోటయ్య, కిరణ్, సీతారామయ్య, నాగేశ్వరరావు, లక్ష్మణ్, దావీద్, సుందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వైపరీత్యాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నేరేడుచర్ల జూలై 22... ప్రభాతవార్త

ప్రస్తుత వర్షాకాలంలో ప్రకృతి వైపరీత్యాల పట్ల అప్రమత్తంగా ఉండాలని నేరేడుచర్ల తహసిల్దార్ సురగి సైదులు సూచించారు, ఆయన మంగళవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ వర్షాల వలన వచ్చే వరదలతో ఎలాంటి ఇబ్బందులు ఏర్పడిన ఆయా శాఖల అధికారులు స్పందించి వెంటనే సమాచారం అందించాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సేవలందించాలని కోరారు, ప్రతినిత్యం అందుబాటులో ఉంటూ తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు, వరదలకు చెరువులు కుంటలు పొంగి పొర్లిన బుంగలు పడ్డ, కట్టలు తెగిపోయిన అప్రమత్తంగా ఉండి రైతులకు ప్రజలకు నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకోవాలన్నారు, అంటూ వ్యాధులు ప్రబలకుండా, పంటలు నష్టపోకుండా, విద్యుత్ సమస్యలు ఏర్పడకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆయా శాఖల అధికారులకు తెలిపారు, ఈ సమావేశంలో ఎం డి ఓ సోమసుందర్ రెడ్డి, ఎస్ఐ రవీందర్,



మండల వ్యవసాయ అధికారి జావేద్ , ట్రాన్స్కో ఎఇ పందిరి శ్రీనివాస్ ,పెంచికల్ దిన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సౌమ్యశ్రీ, పశువైద్యాధికారి నరేష్, ఎంపీ ఓ హరి సింగ్, ఏపిఎం శేఖర్, ఎన్ఎస్ పీ ఏఈలు శ్రీనివాస్ ,నవీన్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా దాశరథి శతజయంతి సంబరాలు

నేరేడుచర్ల జూలై 22 ప్రభాతవార్త

మహాకవి దాశరధి కృష్ణమాచార్య శతజయంతి ఉత్సవాన్ని నేరేడుచర్ల లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు, బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనంజయ నాయుడు, బి ఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు రాపోలు నవీన్ లు దాశరధి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం మాట్లాడుతూతెలంగాణ కోటి రతనాల వీణ అంటూ తెలంగాణ గొంతుకను తన సాహిత్య ద్వారా వినిపించిన మహాకవి దాశరధి కృష్ణమాచార్య అని అన్నారు, దాశరధి తెలంగాణ నిజాం నవాబు పట్ల చిన్న వయసు నుంచి



తిరగబడే తత్వంతో తన కలంతో ప్రజలను జాగృతి పరచారని అన్యాయాలు, అక్రమాల మీద ఆయన కురిపించిన కవిత సౌరభాలు మహోన్నతమైన అవినీతిపై అక్షర శస్త్రాలను సంధించి నూతన సమాజాన్ని కాంక్షి ంచిన ఉద్యమ ధీరుడు అని తెలంగాణను తట్టి లేపే విధంగా తన సాహిత్యాన్ని పరుగులు తీయించి ఏనాడు వెన్నుచూపని తన సాహసోపేతమైన ప్రయాణంలో అనేక అవమానాలు అనేక చిత్రహింసలు భరించి కలంతో సమాజాన్ని జాగృతంచేసిన ఉద్యమ నేత అని పేర్కొన్నారుఈ కార్యక్రమంలో ఇన్ చార్జి ప్రిన్సిపల్ వెంకటరమణ అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, ఎస్.కె ఇంతియాజ్, ఏఐఎస్ఎఫ్ నాయకులు కొమర్రాజు వెంకట్, తక్కెళ్ళ నాగార్జున పంగా నరసింహారావు అమరవరపు సాగర్ కనిక జాషువా సంస్కృతి నవ్య అనూష దీప స్వాతి

## నేడువిద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలి

నేరేడుచర్ల జూలై 22 ప్రభాతవార్త

ఈనెల 23 వ తెదిన జరగబోయే విద్యాసంస్థల బంద్ ను విజయవంతం చేయాలని హుజూర్ నగర్ డివిజన్ పి డి ఎస్ యు నాయకులు మాతంగివిజయ్ మంగళవారం కోరారు, ప్రైవేట్ కాలేజీలో ఫీజుల దోపిడి ని అరికట్టాలని, ప్రభుత్వం ప్రవేటు కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల నియంత్రణ చట్టం తీసుకొస్తామన్న హామీ అమలుపై చేపట్టిన విద్యాసంస్థల బంద్ ను విజయవంతం చేయాలని కోరారు ఈకార్యక్రమంలో ఒగ్గు అన్వేష్, షేక్ దావీద్, ఎం గణేష్, జి రోహిత్ సాయి, ఎం సాయిరాం




## హుజూర్ నగర్




## ఘనంగా హనుమా చాలీసా పారాయణములు



మేళ్లచెరువు జూలై 22 ప్రభాతవార్త

స్థానిక శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో, శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవిభూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీకోదండ రామాలయంలో మంగళవారం శ్రీహనుమా చాలీసా పారాయణములు, అభిషేకములు, సహస్రనామ అర్చనలు, హారతులు, దైవనామ స్మరణ భజనలు, కీర్తనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అ త్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో శెట్టి రాజకుమార్, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, బట్టర్ శేషు, స్వర్ణ యాజివెంకటనారాయణ, వామదేవ శివాచార్య, మారేపల్లి పవన్‌కుమారాచార్యులు, అధిక సంఖ్య లో భక్తులు పాల్గొన్నారు.

## వెల్లటూరులో సిసి కెమెరాలను ప్రారంభించిన సిఐ రజితారెడ్డి

మేళ్లచెరువు జూలై 22 ప్రభాతవార్త



మండలంలోని వెల్లటూరు గ్రామంలో మంగళవారం 12 సిసి కెమెరాలను సిఐ రజితారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ పరమేష్‌తోపాటు మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## ఎర్రగట్టుతండాలో వన మహోత్సవం

మేళ్లచెరువు జూలై 22 ప్రభాతవార్త



మండలంలోని ఎర్రగట్టుతండా గ్రామంలో మంగళవారం వన మహోత్సవం కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. భారీ సంఖ్యలో మొక్కలను నాటారు. పర్యావరణ పరిరక్షణకు శ్రద్ధగా మొక్కలు నాటాలని, పెంచాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాలలో గ్రామ కార్యదర్శి షేక్ మోసిన్, భూక్య సైదా, దారావత్ సేనతోపాటు మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామపెద్దలు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## 29న శ్రీ గౌరీ రేణుక వాసవి బసవ లింగేశ్వర స్వామి దేవాలయం ఉత్సవాలు

*రాజాపేట, జూలై 22 ప్రభాతవార్త*

రాజపేట మండల ఆర్యవైశ్య సంఘం కు ఆహ్వానం పలుకుతూ కైలాసపురం ఆలయ వ్యవస్థాపక అర్చక స్వాములు అంజయ్య స్వామి మంగళవారం ఆహ్వాన పత్రికను అందజేశారు. మండల ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి, రఘునాథపురం పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పల సిద్ధి లింగం కు ఆహ్వాన పత్రికను అందజేసి కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు. ఈనెల 29వ, తేదీ మంగళవారం రోజు శ్రీ గౌరీ రేణుక వాసవి బసవ లింగేశ్వర స్వామి దేవాలయం లో ఉదయం నుండి రాత్రి వరకు విశేష కార్యక్రమాలు జరుగుతాయని వివరించారు. శ్రీ జగేంద్ర మహాప్రభు పాలేంద్రముని, శ్రీ లక్ష్మీ ౄ నారాయణ స్వామి వారి దివ్య ఆశీస్సులతో నాగుల పంచమి, బోనాల పండుగ, శ్రీశ్రీశ్రీ లక్ష్మీ ౄనారాయణ స్వామి వారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించ నున్నట్లు వివరించారు. శ్రీశ్రీశ్రీ లక్ష్మీ ౄనారాయణ కళ్యాణోత్సవం అనంతరం గౌరీ రేణుక వాసవి మాతలకు లక్ష కుంకుమార్చన నిర్వహిస్తున్నట్లు భక్తుల అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## కొత్త రేషన్ కార్డుల పంపిణీ



*రాజాపేట, జూలై 22 ప్రభాతవార్త*

ప్రజా పాలనలో రేషన్ కార్డుల ఎంపిక గతంలో ఎన్నడు లేని విధంగా రికార్డు స్థాయిలో జరిగిందని కాంగ్రెస్ శ్రేణులు అన్నారు. మంగళవారం రఘునాథపురం పంచాయతీ కార్యాలయం కొత్త రేషన్ కార్డు ప్రొసీడింగ్ లబ్ధిదారులకు పంపిణీ గ్రామపంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యదర్శి పవన్ కుమార్, రఘునాథపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బింగి రమేష్ నేత, రాష్ట్ర కిసాన్ సెల్ కార్యదర్శి బుడిగ పెంటయ్య గౌడ్, తాజా మాజీ సర్పంచ్ గాడిపల్లి శ్రావణ్ కుమార్, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి చల్లూరు చిన్న పోశయ్య, రాజాపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బల్ల మహేష్ నేత, గ్రామ శాఖ యూత్ అధ్యక్షులు కటకం ప్రశాంత్, ఆడేపు సత్యనారాయణ, బింగి గణేష, రచ్చ నర్సింహులు, బల్ల మురళి, వెంగల్ దాస్ వెంకటేష్, వెంగల్ దాస్ సిద్దులు, కలకుంట్ల భాస్కర్, కలకుట్ల సంపత్, తమ్మల నరసమ్మ, గవ్వల లక్ష్మి ౄ, కలకుంట్ల లక్ష్మి ౄ, బత్తెమ్ అశోక్, తమ్మలి అశోక్, బల్ల హరీష్, బింగి నరేందర్, సామల పరమేష్, కటకం శివ, ఉచ్చేంతల స్వామి పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో 11వ, శ్రీమద్ భగవద్గీత జ్ఞాన మహా యజ్ఞం

*రాజాపేట జూలై 22 ప్రభాతవార్త*



బేగంపేట గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం వరకు హరే రామ హరే కృష్ణ భక్తబృందం ఆధ్వర్యంలో 11వ, శ్రీమద్ భగవద్గీత జ్ఞాన మహా యజ్ఞం ఆధ్యాత్మికంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ యజ్ఞంలో భగవద్గీతలోని మొత్తం 18 అధ్యాయాలన్నీ పారాయణ చేయబడి, ప్రతి శ్లోకానికి "ఓం నమో భగవతే వాసుదేవాయ స్వాహా" అనే మంత్రంతో ప్రత్యేక హోమం నిర్వహించారు. చెడదీపు శ్రావణి - సత్యనారాయణ పుణ్య దంపతులు వ్యవహరించగా, యజ్ఞానంతరం హైదరాబాద్ వాస్తవ్యులైన కోటి ధనలక్ష్మి ౄ - మధుల సహకారంతో భక్తులం దరికీ అన్నప్రసాద వితరణ చేపట్టారు. చెడదీపు అంబాబాయ్, కుసుమ జయమ్మ, నెమిల అంజమ్మ, వీరమని, జెల్ల ఊర్మిళ, సింగిరెడ్డి సుమతి, గుజ్జ భాగ్య, కాముని విజయ, వెంగల్దాస్ రామచంద్రం, కాసుల దిలీప్, ఇంద్రారెడ్డి యజ్ఞాన్ని విజయవం తంగా నిర్వహించారు. భవిష్యత్తులో ప్రతి ద్వాదశినాడు ఇలాంటి జ్ఞాన యజ్ఞాలను నిర్వహిస్తూ ఆధ్యాత్మిక వికాసాన్ని కొనసాగిస్తామని నిర్వాహకులు తెలిపారు.

## క్షేత్రపాలక ఆంజనేయ స్వామికి విశేష పూజలు

*యాదగిరిగుట్ట, జూలై 22 ప్రభాతవా*

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ ౄనరసింహస్వామి వారి సన్నిధిలో మంగళవారం క్షేత్ర పాలకుడైన శ్రీ ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విష్ణు పుష్కరిణి ఆవరణలో గల ఆంజనేయ స్వామికి అర్చక బృందం మన్య సూక్త పారాయణముతో అభిషేకం నిర్వహించారు. సింధూరంతో అలంకరించిన స్వామివారికి వివిధ రకాల సుగంధం వెదజల్లే ద్రవ్యాల పూలమాలలతో అలంకరించి నాగవల్లి దలార్చన నిర్వహించారు. ఆకు పూజలో భక్తులు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులు శ్రీ లక్ష్మీ ౄనరసింహస్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

## హానర్ ఆఫ్ డాక్టరేట్ అవార్డును అందుకున్న శారజీపేట వాసి.

*.ఆలేరు జులై 22 ప్రభాతవార్త*



యుూఎస్ యూనివర్సిటీ ద్వారా హానర్ ఆఫ్ డాక్టరేట్ అవార్డును ఆలేరు మండలం శారాజిపేట గ్రామానికి చెందిన చిలుకు స్వామి అందుకున్నారు. రైల్వేలో సికింద్రాబాద్ డివిజన్లో ట్రాక్మెన్ గా జాబ్ చేస్తూ సెక్యూర్స్ ప్రెసిడెంట్గా ఎన్నికై సోషల్ సర్వీసులో సేవల గాను గ్రామంలో 2006 సంవత్సరంలో మిత్రా యువజన సంఘం స్థాపించి ఎయిడ్స్, శ్రమదానం, రక్తదానం, రక్తదాన శిబిరాలు పలు సేవ కార్యక్రమాలను గుర్తించి డ్రీమ్ అచీవ్మెంట్ అవార్డు ఇన్ 2025 యూఎస్ యూనివర్సిటీ ద్వారా హానర్ ఆఫ్ డాక్టరేట్ అవార్డు ప్రధానం చేశారు. ఈ అవార్డు రావడం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కంతి నాగరాజు, పి ఏ సీ ఎస్ డైరెక్టర్ చిలుక కిష్టయ్య, గ్రామస్తులు, హర్షాన్ని వ్యక్తం చేశారు

## ఓపెన్ స్కూల్ అడ్మిషన్లకు ముగుస్తున్న గడువు

*తుర్కపల్లి ,జూలై 22 ప్రభాతవార్త*

ఓ్టపెన్ స్కూల్ అడ్మిషన్లకు ఈనెల 31 వరకు ముగుస్తుందని తుర్కపల్లి ఓపెన్ స్కూల్ స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ ఆర్ శ్రీనివాస్, అసిస్టెంట్ కోఆర్డినేటర్ పి బిక్షమయ్య లు తెలిపారు. మంగళవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వారు మాట్లాడుతూ మండలంలోని యువతీ, యువకులు చదువును మధ్యలో ఆపేసిన వారు ఓపెన్ స్కూల్ ద్వారా వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పదవ తరగతిలో ప్రవేశాలను పొంది ఉత్తీర్ణులయ్యే సువర్ణ అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. పదవ తరగతిలో ప్రవేశాన్ని పొందగోరు వారు జనన ధ్రువీకరణ పత్రము, ఆధార్ కార్డు తో పాటు రెండు ఫోటోలతో సంప్రదించాలని కోరారు. ఈ నెల 31 తో గడువు ముగుస్తుందని అన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం



*యాదగిరిగుట్ట, జూలై 22 ప్రభాతవార్త*

స్థానిక సమస్యలపై నిలదీసి పోరాటాలు చేయాలని, అన్ని స్థానాలలో బిజెపి పోటీ చేసి స్థానిక సంస్థల ఎన్నికల విజయం సాధించాలని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఇక్కడి సన్నిధి హోటల్ లో బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పార్టీ సమావేశంలో మాట్లాడుతు రాష్టంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో యాదాద్రి జిల్లా అధిక స్థానాలు విజయకేతనం ఎగరవేయాలని స్థానిక సమస్యలపై ఉద్యమబాట పట్టాలని మండల పరిధిలో ప్రజలు ఎదుర్కొన్న సమస్యలపై నిరసన నిర్వహించాలని జిల్లా లో అన్ని స్థానిక ఎన్నికలలో విజయం సాధించాల ని పిలుపు నిచ్చారు. స్థానిక ఎన్నికల సంస్థలు జిల్లా ప్రభారీ చాడా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల విజయం సాధించే విధంగా ప్రతీ మండల కేంద్రంలో వర్క్ షాప్ నిర్ణహించాలని, రాష్ట్ర పార్టీ ఇచ్చే కార్యక్రమలతో ప్రజలలోకి వెళ్ళాలని, స్థానికంగా బీజేపీ పార్టీ బలపడితేనే ముందుకు పోతుందని, పార్టీ విజయం కోసం ప్రతీ కార్యకర్త ఒక సైనికులుగా పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నిక జిల్లా కన్వీనర్ పాశం భాస్కర్, జిల్లా కార్యదర్శి కాదూరి అచ్చయ్య ,యాదగిరిగుట్ట పట్టణ, మండల అధ్యక్షులు కర్రె ప్రవీణ్, గుంటిపల్లి మహేశ్వరి సత్యన్నారాయణ, రాష్ట్ర జిల్లా నాయకులు రచ్చ శ్రీనివాస్, వేముల అశోక్ , పడమటి జగన్మోహన్ రెడ్డి, చందా మహేందర్ గుప్తా, చందుపట్ల వెంకటేశ్వర రావు, బోయపల్లి గోపాల్ రెడ్డి, జైనపల్లి శ్యామ్ సుందర్ రెడ్డి, పట్నం శ్రీనివాస్, పన్నల చంద్రశేఖర్ రెడ్డి, కొప్పుల యాదిరెడ్డి, యటపెంటయ్య సోమనర్సయ్య ,ఇంద్ర రెడ్డి, డి. ఎల్. ఎన్. గౌడ్, పక్కిర్ రాజేందర్ రెడ్డి, కిషన్ నాయక్, పట్నం కపిల్, బుగ్గ దేవేందర్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు, పాల్గొన్నారు.

## నేడు విద్యార్థులకు ఉచితంగా బూట్ల పంపిణీ

*రాజపేట జూలై 22 ప్రభాతవార్త*

మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులందరికీ బుధవారం ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చే ఉచితంగా బూట్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఎంఈఓ చందా రమేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని ఒకటో తరగతి నుండి పదవ తరగతి వరకు విద్యనభ్యసిస్తున్న ప్రభుత్వ పాఠశాలలోని సుమారు 2300 మంది విద్యార్థులకు ఈ బూట్ల పంపిణీ కార్యక్రమాన్ని మండల కేంద్రమైన రాజాపేట లోని ఉన్నత పాఠశాలలో చేపడుతున్నట్లు ఆయన చెప్పారు.




## ఆలేరును రెవిన్యూ డివిజన్ గా యుద్ధ ప్రాతిపదికన ప్రకటించాలి.



*.ఆలేరు జులై 22 ప్రభాతవార్త*

ఆ్తలేరును రెవిన్యూ డివిజన్ గా యుద్ధ ప్రాతిపదిక ప్రకటించాలని ఆలేరు రెవిన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ కన్వీనర్ పసుపునూరి వీరేశం, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి జనార్ధన్ లు అన్నారు మంగళవారం పట్టణం లో సాధన కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ. గత బిఆర్ఎస్ ప్రభుత్వం నుంచి నేటి కాంగ్రెస్ ప్రభుత్వం వరకు ఆలేరు రెవెన్యూ డివిజన్ గా ప్రకటిస్తామని చెప్పడమే తప్ప అమలు చేసింది లేదని ఎంతసేపు ఆలేరు ప్రజలను మోసం చేయడమే లక్ష్యంగా ఎంచుకున్నారని కాంగ్రెస్ ప్రభుత్వమైన ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం 100 రోజుల్లోనే రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీ ప్రకారం ఆలేరును రెవిన్యూ డివిజన్ గా యుద్ధ ప్రాతిపదికనా ప్రకటించాలని లేనట్లయితే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి సభ్యులు చెక్క వెంకటేష్, ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు బిక్షపతి, ఎండీ సలీం, మాజి మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, ఇక్కిరి శ్రీనివాస్, కళ్ళేపు ఆడవయ్య, గంగుల శ్రీనివాస్, మొరిగాడి వెంకటేష్, పూల నాగయ్య, పట్టణ సెక్రటరీ జెనరల్ కుండే సంపత్, పంతం కృష్ణ, జింకల రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



*ఆలేరు జులై 22 ప్రభాతవార్త*

ఆ్తలేరు పట్టణం ఒకటో వార్డుకు చెందిన శాగ లక్ష్మి ౄ అనారోగ్యంతో మృతి చెందడంతో ఆమె కుటుంబానికి బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి సారాబు సంతోష్ గుప్తా 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ వార్డు అధ్యక్షుడు కటకం మల్లేశం ,మహిళా అధ్యక్షురాలు సుజాత, యూత్ అధ్యక్షుడు ఏలగల వంశీ, ఎస్ కే మహమూద్ ,బొట్ల రంజిత్, బాలరాజు, హైదర్ పాల్గొన్నారు

## అచ్యుతానందన్ ఆశయ సాధన కృషి చేయాలి

*తుర్కపల్లి, జూలై 22 ప్రభాతవార్త*

క్త్రామేడ్ అచ్యుతానందన్ ఆశయ సాధనకు కృషి చేయాలని సిపిఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండల కేంద్రంలో సిపిఎం పార్టీ కార్యాలయంలో కామ్రేడ్ అచ్యుతానందన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేరళ మాజీ ముఖ్యమంత్రి కమ్యూనిస్ట్ అచ్యుతానందన్ కమ్యూనిస్టు ఉద్యమంలో అత్యుత్తమ నాయకుడని, ఆయన్ను కోల్పోవడం బాధాకరమని అన్నారు. కేరళ అసెంబ్లీకి 7 పర్యాయాలు ఎన్నికయ్యారని, రెండు పర్యాయాలు ప్రతిపక్ష నాయకునిగా పని చేశారని, 2006 నుండి2011 వరకు ముఖ్యమంత్రిగా పని చేశారని అన్నారు. ఆయన పదవీకాలం అంతా శ్రామికులు, పేదలకు సంక్షేమం కోసమే పని చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కొక్కొండ లింగయ్య, సిఐటియు మండల కన్వీనర్ వెంకటేశం, నాయకులు బరిగే రాములు, సోమెల్ల గణేష్, జ్వాలా నాయక్ పాల్గొన్నారు

# విద్యారంగ సమస్యలపై దశలవారీ పోరాటాన్ని విజయవంతం చేయండి

## డిటిఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పబ్బతి వెంకటేశ్వర్లు

మోతె ... జూలై 22 (ప్రభాతవార్త)..

ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలపై ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే దశలవారీ పోరాటం విజయవంతం చేయాలని ఉపాధ్యాయులకు డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పబ్బతి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మంగళవారం మోతె మండలంలోని వివిధ పాఠశాలల్లో డిటిఎఫ్ సభ్యత్వాలను సేకరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలాకాలంగా అపరిష్కృతంగా ఉన్నటువంటి ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వాలు సాచివేత వైఖరి అవలంబిస్తున్నాయని సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 23,24 తేదీలలో మండల తహసీల్దార్ ల ద్వారా ముఖ్యమంత్రి కి వినతి పత్రాలు సమర్పిస్తామని, ఆగస్టు 1న జిల్లా కేంద్రాల్లో ధర్నాలు నిర్వహిస్తామని, ఆగస్టు 23న హైదరాబాద్ లో రాష్ట్రస్థాయి మహాధర్నా నిర్వహిస్తామన్నారు. ఉపాధ్యాయుల ప్రమోషన్లు బదిలీల షెడ్యూల్‌ను తక్షణమే విడుదల చేసి, ఈనెలాఖరులోగా ప్రక్రియను పూర్తి చేయాలని, నూతన జిల్లాలకు డిఈఓ పోస్టులను, ప్రతి రెవెన్యూ డివిజన్‌కు డిప్యూటీ ఈఓ, నూతన మండలాలకు యంఈఓ పోస్టులను మంజూరు చేసి, ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీసు రూల్స్ ను రూపొందించి, ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, ఉపాధ్యాయుల పెన్షన్ల, వివిధ రకాల బిల్లులను వెంటనే విడుదల చేయాలని, ప్రాథమిక పాఠశాలలకు 5571 పియస్ హెచ్‌యం పోస్టులను మంజూరు చేయాలని, పండిట్, పిఈటిల అప్ గ్రేడేషన్ ప్రక్రియ పూర్తి అయినందున జిఓ 2,3,9,10 లను రద్దు చేసి జిఓ 11,12 ల ప్రకారం పదోన్నతులు కల్పించాలని,



ఉపాధ్యాయుల సర్దుబాటు మార్గదర్శకాలను సవరించాలని, వివిధ జిల్లాల్లో జరిగిన స్పైసీ డిప్యూటేషన్లను వెంటనే రద్దు చేయాలని, 317 జిఓ బాధిత ఉపాధ్యాయులకు స్థానికత ఆధారంగా సొంత జిల్లాలకు తీసుకురావాలని, గురుకుల టైం టేబుల్ సవరించాలని, కెజిబివి, మోడల్ స్కూల్స్ టీచర్ల సమస్యలను పరిష్కరించాలని, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాలపు జీతాన్ని వెంటనే చెల్లించాలని, కే జి బి వి, యూ ఆర్ ఎస్, సమగ్ర శిక్ష, కాంట్రాక్టు ఉద్యోగులకు కనీస వేతనం అమలు చేయాలని, మోడల్ స్కూల్, గురుకుల సిబ్బందికి 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని, గిరిజన సంక్షేమ, ఆశ్రమ పాఠశాలలోని పండిట్, పిఇటి పోస్టులను అప్ గ్రేడ్ చేసి వెంటనే పదోన్నతులు ఇవ్వాలని, ఉపాధ్యాయులను పర్యవేక్షణ అధికారులుగా నియమించాలనే ఉత్తర్వులను ఉపసంహరించాలని, విద్యారంగంలో ఎన్ జి ఓ జోక్యాన్ని నివారించాలని, అన్ని జిల్లాలకు శానిటేషన్ గ్రాంట్స్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి సిహెచ్ సింహాద్రి మండల అధ్యక్ష కార్యదర్శులు పరమేష్, వీరాంజనేయులు, జిల్లా కౌన్సిలర్ వెంకన్న, ఆడిట్ కమిటీ సభ్యులు నాగయ్య, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు బెల్టులు షూస్ పంపిణీ

మద్దిరాల/జులై22:(ప్రభాత వార్త):

మండల పరిధిలోని మామిండ్ల మడవ గ్రామంలో మంగళవారం నాడు అంకితం చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మల్లు సంజీవరెడ్డి సరస్వతి జ్ఞాపకార్థంగా వారి కుమారుడు సుధీర్ రెడ్డి గ్రామంలోని పాఠశాల పిల్లలకు షూస్ బెల్టులు పంపిణీ చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ అంకితం చారిటబుల్ ట్రస్ట్ మానవ సేవలో ఒక కాంతి దీపం విద్యార్థులు కష్టపడి చదివి పెద్ద స్థాయికి చేరుకోవాలని విద్య అనే ఆభరణం జీవితాన్ని వెలుగు నింపే దీప స్తంభం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ముక్కాల వెంకటరమణారెడ్డి మల్లు కపోతం రెడ్డి వెంకట్ రామ్ రెడ్డి ఉపేందర్ రెడ్డి దయాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



## అంకితం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో టై బెల్టు షూ పంపిణీ

తుంగతుర్తి . జూలై 22.(ప్రభాతవార్త)..

కొత్తగూడెం గ్రామంలో అంకితం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ముక్కాల వెంకటరమణారెడ్డి తన అమ్మమ్మ భీమిరెడ్డి యశోదమ్మ జ్ఞాపకార్థం ప్రాథమిక ,ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు టై, బెల్టు, షూ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అంకితం చారిటబుల్ ట్రస్ట్ వారు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉండాలనే ఉద్దేశంతో పాఠశాల విద్యార్థులకు టై, బెల్టు , షు పంపిణీ చేశామని అన్నారు. వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ గ్రామం చరిత్రలో లిఖించు బడిన గ్రామంగా చెప్పు కోవచ్చునని అన్నారు. ఈ గ్రామానిలో ఎంతోమంది ఉద్దండులు ఉన్నత స్థానానికి చేరారని అన్నారు. ప్రస్తుతం విద్యార్థులు కూడా ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని ముందుకు సాగాలని అన్నారు. గ్రామంలో పేరుగాంచిన నాయకులు ఉన్నారు .వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు



వెళ్లాలని గ్రామ ప్రతిష్టను నిలబెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంకితం చారిటబుల్ ట్రస్ట్ నాయకులు మల్లు సుధీర్ రెడ్డి ,మల్లు కపోతం రెడ్డి, మల్లు ఉపేందర్ రెడ్డి, మల్లు దయాకర్ రెడ్డి,దావేపల్లి సింగా రెడ్డి ,గోలి కేశవరెడ్డి ,మెంత బోయిన సింహాద్రి, వెంకటేష్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాటి సుధీర్ రెడ్డి ,శ్రీను ,ఉపాధ్యాయులు ప్రభాకర్ ,వెంకట మల్లు, పర్వీనా ,నాగలక్ష్మి మ్మ ,లక్ష్మీ మ్మ బాయి ,శారద ,ప్రాథమిక పాఠశాల చైర్మన్ పార్వతమ్మ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మహాకవి దాశరథి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

తుంగతుర్తి. జూలై 22. ప్రభాత వార్త:



మహాకవి దాశరథి కృష్ణమాచార్య ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీఆర్ఎస్ మండల పార్టీఅధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో దాశరథి కృష్ణమాచార్య శతజయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడుతూ. నిజాం పాలనపై తిరుగుబాటు చేస్తూ అనేక రచనలు దాశరథి రాశారన్నారు. నా తెలంగాణ కోటి రతనాల వీణ అనే నినాదంతో తెలంగాణ ఉద్యమానికి ప్రేరణనిచ్చిన గొప్ప కవి, రచయిత దాశరథి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గుండగాని రాములు గౌడ్, గోపగాని రమేష్ గౌడ్, తునికి సాయిలు గౌడ్, కొండగడుపుల నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

తిరుమలగిరి జూలై 22 (ప్రభాతవార్త).

కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని, పార్టీ లేనిది ప్రభుత్వం లేదని, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఏఐసిసి కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ అన్నారు. తిరుమలగిరిలో మంగళవారం నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం కావాలంటే ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత నాయకులు కార్యకర్తలు పైన ఉందని అన్నారు. 29 రాష్ట్రాల్లో ఎక్కడా లేనివిధంగా ఇన్ని సంక్షేమ పథకాలు అందించిన ఘనత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానిదే అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో కుటుంబ పాలన, అరాచక పాలన, నియంతృత్వ పాలన సాగిందని ఆరోపించారు. గత పది సంవత్సరాల్లో ఏలిన పాలకులకు ఆర్థిక క్రమశిక్షణ లేక రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని విమర్శించారు. ఆర్థిక వ్యవస్థ మొత్తం చిన్నాభిన్నమైందన్నారు. రాష్ట్రం అప్పుల



పాలైన టీఆర్ఎస్ పార్టీ మాత్రం దేశంలోనే అత్యధిక ధనవంతమైన పార్టీగా నిలిచిందన్నారు. త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో 100!! కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం సాధించాలని తెలిపారు. ఈ సమావేశంలో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, మహిళా అధ్యక్షురాలు అనురాధ, గుడిపాటి నరసయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై నరేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పేరాల వీరేష్, పాటు తిరుమలగిరి మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ జమీలాల్, పిఎసి ఎస్ చైర్మన్ పాలెపు చంద్రశేఖర్, వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సంక్షేమమే తపస్ లక్ష్యం

తుంగతుర్తి. జూలై 22. ప్రభాత వార్త



సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ ఉపాధ్యాయుల సంక్షేమమే లక్ష్య ్యంగా తపస్ పనిచేస్తుందని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు శ్రీమతి పర్వతం సంధ్యారాణి అన్నారు. మంగళవారం మండలం లో ఉన్న వివిధ పాఠశాల ఉపాధ్యాయులతో సభ్యత్వ నమోదు కార్యక్రమాలు చేపట్టి మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి అన్నారు .పెండింగ్లో ఉన్న అన్ని రకాల బిల్లులను వెంటనే చెల్లించాలి అన్నారు. జిహెచ్ఎం పదోన్నతుల షెడ్యూలు వెంటనే ప్రకటించాలి అన్నారు. తపస్ సభ్యత్వ నమోదు అభియాన్ లో జిల్లా బాధ్యులు గుండు ఆంజనేయులు, మండల అధ్యక్షులు గుర్రం పాపిరెడ్డి, ప్రధాన కార్యదర్శి పిన్నపురెడ్డి కార్తీక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలి

సూర్యాపేట టౌన్, జూలై 22, (ప్రభాతవార్త:

స్థానిక సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘం మాదిగ విద్యార్థి సమాఖ్య జిల్లా కన్వీనర్ పండింటి నవీన్ మాదిగ ఆధ్వర్యంలో పెండింగ్ స్కాలర్షిప్లను వెంటనే విడుదల చేయాలని నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు యాతాకుల రాజన్న మాదిగ హాజరై మాట్లాడుతూ మహాజన నేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్రంలో గత నాలుగు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ల వలన విద్యార్థులు కాలేజీలలో హాస్టల్లో బాగా ఇబ్బందులకు గురవుతున్నారని, వెంటనే పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ లో విడుదల



చేయాలని లేని పక్షంలో మాదిగ విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో భవిష్యత్తులో తీసుకుపోయే నిర్ణయానికి ప్రభుత్వమే మూల్యం చెల్లించక తప్పదని అన్నారు. పేద విద్యార్థులకు స్కాలర్షిప్ ద్వారానే వాళ్ళ చదువు భవిష్యత్తు కొనసాగుతుందని, కనుక వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు సమన్వయకర్త చింతలపాటి చిన్న శ్రీరాములు మాదిగ, మారపల్లి సావిత్ర మాదిగ మరియు భాను,గోపి, మనవిగ్నేష్. రోహిత్, నిఖిల్. వెంకటేష్. సుధీర్. అఖిల్. కుమార్. విష్ణు. అజయ్. మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## సాహితి యోధుడు "దాశరథి

"మిర్యాలగూడ, జూలై 22(ప్రభాత వార్త

తెలంగాణ విముక్తి కోసం, దుర్మార్గులైన రజాకార్ల ను ఎదురించుటకు, అక్షరాయుధం తో పోరాడిన సాహితీ యోధుడు దాశరథి కృష్ణమాచార్య, స్థానిక మిర్యాలగూడ గ్రంథాలయం లో ఆయన 100 జయంతి ని పురస్కరించుకొని దశరథి చిత్ర పటానికి పూలమాలవేసి జె జె లు పలికిన గ్రంథాలయపాఠకులు, ఈ సందర్భంగా లైబ్రేరియన్ శ్యామ్ సుందర్ మాట్లాడుతూ, తెలంగాణ విముక్తి కోసం తన కలం తో, ప్రజలను చైతన్య పరులను చేసిన గొప్ప సాహితీ వేత్త అని, ఆయన రుద్ర వీణ, తిమిరం తో సమరం, అగ్ని దారా,వీర తెలంగాణ వంటి రచనలు చేశాడని, తెలుగులో అనేక సినిమాలకు ఆణిముత్యాల లాంటి పాటలు రాశారాని మాట్లాడారు. వారి వెంట కస్తూరి ప్రభాకర్,పాఠకులు చిట్యాల రమేష్, వెంకటేష్, రాముడు,ఉష మొదలగువారున్నారు.

# చేయూత పెన్షన్ దారుల మహాగర్జనను జయప్రదం చేయాలి

**ఇచ్చిన హామీ ప్రకారం చేయూత పెన్షన్ లను**

**పెంచాలి.ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ**

*భువనగిరి రూరల్ జూలై 22 ప్రభాతవార్త*



:కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు 6 వేలు, వృద్దులు, వితంతువులు,ఒంటరి మహిళలు, నేత, గీత,బీడీ కార్మికులతో పాటు అన్ని రకాల చేయుత పెన్షన్లను రూ.4 వేలకు పెంచాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. భువనగిరి పట్టణంలోని ఎ ఆర్ గార్డెన్స్ లో మంగళవారంవికలాంగుల, వృద్ధుల, వితంతువుల,వికలాంగుల, చేయూత పెన్షన్ దారులు నిర్వహించిన జిల్లా మహాసభకు ముఖ్య అతిథిగా హాజరైన మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ " ఎమ్మార్పీఎస్ ఉద్యమం మాదిగల కోసమే ఏర్పడిన అనేక సామాజిక సమస్యల మీద పోరాటం చేస్తూ అన్ని వర్గాల ప్రజల పక్షాన పోరాడుతుందని అన్నారు.ఎస్సీ ఎస్టీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు,తెల్లరేషన్ కార్డులకు రూ 6 కిలోల బియ్యం పెంపు, మహిళ అత్యాచారాల నిరోధానికి 36 ఫాస్ట్ ట్రాక్ కోర్టులు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ అక్ట్ పునరుద్ధరణ మొదలగు వాటి మీద పోరాడి పాలకుల మెడలు వంచి సాధించడం జరిగిందని అన్నారు. నేడు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమానికి శ్రీకారం చుట్టామని అన్నారు.ఆగస్టు 13 న లక్షలాది మంది పెన్షన్ దారులతో మహా గర్జనను నిర్వహించి తాడోపేడో తేల్చుకుంటామని అన్నారు.ప్రతి గ్రామం నుండి చేయూత పెన్షన్ దారులు స్వచ్ఛందంగా కదలి రావాలని పిలుపునిచ్చారు.రేపటి నుండి ప్రతి గ్రామంలో నూతన ఎమ్మార్పీఎస్ కమిటీలను ఏర్పాటు చేసి దండోరా జెండా ఆవిష్కరణలు చేయాలని ఉద్యమ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి గడ్డం కాసీమ్,జిల్లా అధ్యక్షులు ధరణికోటనర్సింహ్మా,ఎమ్మార్పియస్ జిల్లా ఇంచార్జీ బిర్రు మహేందర్ మాదిగ,కో ఇంచార్జీ పల్లెర్ల సుధాకర్ మాదిగ,ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగఎమ్మార్పియస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్మాదిగ,ఎమ్మార్పియస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ,దళిత ఐక్య వేదిక చైర్మన్ భట్టు రాంచంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేయాలి

*చౌటుప్పల్, జూలై 22 ప్రభాతవార్త*




రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి.పాషా డిమాండ్ చేశారు. స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టిన లబ్దిదారులకు బిల్లుల చెల్లింపుల్లో జాప్యం జరుగుతుందని, జాప్యం లేకుండా ఇందిరమ్మ ఇండ్ల బిల్లులను వెంటనే చెల్లించాలన్నారు. రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం లబ్దిదారుల ఎంపిక ప్రక్రియను వెంటనే చేపట్టాలన్నారు. రాగీరు కిష్టయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గంగదేవి సైదులు, చీరిక సంజీవరెడ్డి, తడక మోహన్, బొజ్జ బాలయ్య, చింతల సుదర్శన్, బోయ యాదయ్య, అంతటి అశోక్, ఆదిమూలం నందీశ్వర్, పొట్ట శ్రీనివాస్, పల్లె మధుకృష్ణ, బోదాసు వెంకటేశం, జక్కిడి దేవేందర్‌రెడ్డి, మీసాల శ్రీను, ఎలమంచిలి సంజీవ, కొంతం సుశీల, రొడ్డ సోని, చెరుకు లక్ష్మమ్మ తదితరులున్నారు.

## వరద నీటిలో మునిగిన పంటలకు పరిహారం అందించాలి

*సంస్థాన్‌నారాయణపురం, జూలై 22 ప్రభాతవార్త*

వర్షపు నీటిలో మునిగిన పంటలకు ప్రభుత్వం పరిహారం అందించాలని బిఆర్ఎస్ నాయకులు అందోజు శంకరాచారి డిమాండ్ చేశారు. జనగాం గ్రామ పరిధిలోని ఆరెగూడెంలో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మల్లేరు కుంట నిండటంతో సుమారుగా 30 ఎకరాల్లో సాగు చేసిన పత్తి పంట నీట మునిగిపోగా పంటలను మంగళవారం ఆయన సందర్శించి పరిశీలించారు. ముంపులో మునిగిన పంటలకు పరిహారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వంగూరి శ్రీనివాసులు, ప్రభు, దామోదర్, మల్లేశం, శంకర్, నర్సింహా, జోకు లింగస్వామి, రమేష్ తదితరులున్నారు.



## ప్రభుత్వ పథకాలలో అనర్హులకు చోటు లేదు

**మిర్యాలగూడ. ఎమ్మెల్యే బిఎల్ఆర్.**



*మిర్యాలగూడ. జూలై 22 ప్రభాతవార్త:*

పేదల సంక్షేమం అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలలో అనరులకు చోటు దక్కకుండా చూడాలని బత్తుల లక్ష్మారెడ్డి( బి ఎల్ ఆర్ ) అన్నారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయ ఆవరణలో మంగళవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో కలిసి నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన వారందరికీ రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, దీనిపై ఎవరూ ఆందోళన చెందవలసిన పని లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కొరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం,రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు తదితర పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. నియోజకవర్గానికి నూతనంగా 15 వేల రేషన్ కార్డులు వచ్చాయని, రేషన్ కార్డులు రానివారు ఇప్పుడు కూడా దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. అవినీతి రహిత సమాజం కోసం పనిచేస్తున్న తాను లంచగొండితనం, అవినీతి, పైరవీలకు వ్యతిరేకమన్నారు.ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం పేదలకు రేషన్ కార్డుల ద్వారా అందిస్తున్న సన్న బియ్యం పక్కదారి పడితే బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు సబ్ కలెక్టర్ అమిత్ నారాయణన్ మాలే పాటి మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలో ఇప్పటివరకు 11 691 కొత్త రేషన్ కార్డులు జారీ చేయగా, 14,465 మంది సభ్యులను రేషన్ కార్డులలో చేర్చడం జరిగిందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ నాగార్జున జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ పరిధిలో నిర్వహిస్తున్న ఎరువుల షాపును ఆకస్మికంగా తనిఖీ చేసి చెరువుల వివరాలను, నిలువలను రిజిస్టర్ ను అంతర్జాలంలో సరి చూసుకున్నారు. ఆ తర్వాత ఆమె మండలములోని అవంతిపురం గ్రామంలో ఉన్నతీకరించిన గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల జూనియర్ కళాశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థులకు వడ్డిస్తున్న భోజనంతో పాటు వంటగదిని, వంటలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ హరీష్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్.తహా శీ ల్దార్ సురేష్ కుమార్. ఎంపీడీవో శేషగిరి శర్మ.డిటి రజనీకాంత్. ఆర్ ఐ లు ఠాగూర్ రామకృష్ణ. సత్యనారాయణ. ప్రిన్సిపాల్ సరిత తదితరులున్నారు.




## ఘనంగా తీస్ పండుగ

*. బొమ్మలరామారం జులై 22 ప్రభాతవార్త:*



ఘనంగా తీజ్ పండుగను మంగళవారం ఘనంగా నిర్వహించారు అనంతరం ఊరు పెద్దలు మాట్లాడుతూ పెళ్లి కాని యువతులు ఆషాడ మాసంలో తొమ్మిది రోజులపాటు గోధుమలతో నియమనిష్ఠలతో పూజలు నిర్వహించి 9వ రోజు గ్రామంలోని గ్రామదేవతలకు ముక్కులు చెల్లించుకుంటారని తద్వారా అధిక పంటలు పడి ప్రజలందరికి లాభం చేకూరే విధంగా పూజలు చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాజన్ నాయక్ శ్రీను నాయక్ బిచ్చు నాయక్ బలరాం నాయక్ దేవేందర్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు...

## చౌటుప్పల్ మండలానికి తాగునీటిని అందించాలి

*చౌటుప్పల్, జూలై 22 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మండలానికి తాగునీటిని అందించేందుకు ప్రాజెక్టును వెంటనే పూర్తి చేసి తాగునీటిని అందించాలని ఎమ్మెల్సీ నెలికంటి సత్యం అన్నారు. మంగళవారం స్థానిక సిపిఐ మండల కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ హైద్రాబాద్‌కు కూతపెట్టు దూరంలో ఉన్న చౌటుప్పల్ మున్సిపాలిటీలో తాగునీరు లేక ప్రజలు ఇబ్బందులకు గురౌతున్నారన్నారు. మిషన్ భగీరథ పథకంలో భాగంగా చౌట్పుల్‌లో ఫైలాన్ పార్కును సైతం గత ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, మంచినీటిని అందించలేదన్నారు. 2011 జనాభా లెక్కను దృష్టిలో పెట్టుకుని మున్సిపాలిటీలో 30 వేల జనాభా ఉందని కేటాయింపులు చేశారన్నారు. కానీ నేడు మున్సిపాలిటీలో లక్ష జనాభాకు పెరిగిందన్నారు. ప్రస్తుతం ఉన్న జనాభా లెక్కను దృష్టిలో పెట్టుకుని తాగునీటిని అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా పిల్లాయిపల్లి కాలువ ద్వారా మూసీ జలాలను అన్ని గ్రామాలకు అందించాలన్నారు. లక్కారం, తంగడపల్లి, మల్కాపురం, ఖైతాపురం, నాగారం, పీపల్‌పహాడ్ గ్రామాల చెరువులకు డిండీ పథకం ద్వారా నీటిని మల్లించి చెరువులను నింపాలన్నారు. మండలానికి సాగు, తాగునీటిని అందించేంత వరకు తమవంతు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకరానున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య, మండల కార్యదర్శి పల్లె శేఖర్‌రెడ్డి, పగిళ్ల మోహన్‌రెడ్డి, ఉడుత రామలింగం, బద్దుల సుధాకర్ యాదవ్, రొండి నర్సింహా, కొండూరు వెంకటేశం, నీలం భిక్షపతి, దాసరి అంజయ్య, కాకి పాండు, బోయ మంకులు, దాసరి కృష్ణ, దాసరి యాదయ్య తదితరులున్నారు.

## పంతంగి టోల్‌ప్లాజా వద్ద గోవులను తరలిస్తున్న వాహనం పట్టివేత

*చౌటుప్పల్, జూలై 22 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మండలం పంతంగి టోల్‌గేట్ వద్ద అక్రమంగా హైద్రాబాద్‌కు మహేంద్రా బొలెరో వాహనంలో తరలిస్తుండగా పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తున్న సమయంలో మంగళవారం పట్టుకున్నారు. కోదాడ సంతలో కొనుగోలు చేసి బహదూర్‌పురకు తరలిస్తున్నారని, పట్టుబడిన పశువులను రాజపేట గోశాలకు తరలించారు. ఈ మేరకు వాహన డ్రైవర్ బానోతు సురేందర్‌పై కేసు నమోదు చేసి ధర్యాప్తు జరుపతున్నామని పోలీసులు తెలిపారు.

# చిరస్మరనీయుడు దాశరథి కృష్ణమాచార్యులు

*సూర్యాపేట టౌన్, జూలై 22, ప్రభాతవార్త:*

నా తెలంగాణ కోటి రత్నాలవీణ నినాదంతో ప్రజలలో తెలంగాణ స్ఫూర్తిని జ్వలింపజేసిన మహనీయుడు డాక్టర్ దాశరథి కృష్ణమాచార్యులు అని పూర్వ అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్, సీనియర్ న్యాయవాది జె. శశిధర్ అన్నారు. మంగళ వారం దాశరథి కృష్ణమాచార్యుల జయంతి సందర్భంగా వివేక ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్పందన డిగ్రీ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథి గా పాల్గొని ప్రసంగించారు. శ్రామికుల, అణగారిన వర్గాలకోసం నవ సమాజానికై పరితపించిన మహోన్నతమైన వ్యక్తి అని, ఆయన నేటి సమాజానికి ఆదర్శనీయుడనికొనియాడారు. వివేక ఫౌండేషన్ అధ్యక్షులు తీకుళ్ళ సాయిరెడ్డి మాట్లాడుతూ 1947 లో భారత దేశానికి స్వాతంత్రం వచ్చినప్పటికి, తెలంగాణలో మాత్రం నిజాం నిరంకుశ పాలనలో, రజాకార్ల ఆరాచకాలతో ప్రజలను నానా ఇబ్బందులకు గురించేస్తున్న సమయంలో, రజాకార్లకు వ్యతిరేకంగా తన రచనల ద్వారా




ప్రజా చైతన్యం కలిగించి, జైలుజీవితం గడిపిన మహనీయుడు దాశరథి అన్నారు. ఈ కార్యక్రమంలో స్పందన డిగ్రీ కళాశాల డైరెక్టర్స్ అచ్యుతరామశర్మ, తీగల వేణు, వివేక ఫౌండేషన్ ఉపాధ్యక్షులు శేరి శ్రీనివాస్ రెడ్డి, నాగిరెడ్డి, భాషపంగు సునీల్, ధనుంజయ చారి, అశోక్ తదితరులు పాల్గొని పుష్పాంజలి గడించారు..

## రైతులను ఇబ్బందిపెడితే కఠిన చర్యలు తప్పవు

**రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

*సూర్యాపేట జులై 22 ప్రభాతవార్త :*

సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సీఎస్ రామ కృష్ణా రావు, ఇతర కార్యదర్శులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భూ భారతిదరఖాస్తుల తిరస్కారానికి సరైన కారణాలు చూపాలన్నారు. ఆగస్టు 15 నాటికి అన్ని దరఖాస్తులు పరిష్క రించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో పేదవాడికి ఏసమస్యా రాకూడదని స్పష్టం చేశారు. లబ్దిదారులకు దగ్గరలోని రీచ్ ల నుండి ఉచిత ఇసుక ఇవ్వాలని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల ఆలోచనలు, ఆకాంక్షలకు అనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రూపుదిద్దుకున్న భూభారతి చట్టం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, పకడ్బందీగా అమలు చేయాల్సిన బాద్యత జిల్లా కలెక్టర్లదేనని మంత్రి స్పష్టం చేశారు. భూ సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన అద్భుతమైన భూ భారతి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసినప్పుడే దాని ఫలితాలు సామాన్యులకు అందుతాయని అన్నారు. మూడు దఫాలుగా నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించడానికి సామాన్యులను ముఖ్యంగా రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తప్పవని, సస్పెండ్ చేయడానికైనా వెనుకాడబోమని హెచ్చరించారు. క్షేత్రస్థాయిలో రైతులను ఇబ్బంది పెడితే చర్యలు తప్పవని, సమస్యలు పునరావృతం కాకుండా చూడాలని కలెక్టర్లకు సూచించారు. రెవెన్యూ సదస్సుల్లో 8.65 లక్షల దరఖాస్తులు వచ్చాయని ఇందులో ప్రధానంగా సాదాబైనామా, సర్వేనెంబర్ మిస్సింగ్, అసైన్డ్ ల్యాండ్ , అసైన్డ్ ల్యాండ్ రెగ్యులరైజేషన్, సక్సెషన్ కు సంబంధించి సుమారు 6 లక్షల దరఖాస్తులు వచ్చాయని వీటిని ఐదు విభాగాలుగా విభజించి ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలన జరిపి ఆగస్టు 15వ తేదీలోగా పరిష్కరించాలన్నారు. సాదాబైనామాల అంశం ప్రస్తుతం కోర్టు పరిధిలో ఉందని కోర్టు తీర్పుకోసం వేచిచూడకుండా దరఖాస్తులను పరిశీలించి పరిష్కారం కోసం సిద్దం చేసుకోవాలన్నారు. జిల్లాల్లోని అసైన్డ్ల్యాండ్, లబ్దిదారుల వివరాలను ఈ నెల 30వ తేదీ లోగా ప్రభుత్వానికి పంపించాలని కలెక్టర్లకు సూచించారు. దరఖాస్తుల సంఖ్యను తగ్గించుకోవడానికి ఇష్టం వచ్చిన రీతిలో తిరస్కరించకూడదని, తిరస్కారానికి గల కారణాలను లిఖిత పూర్వకంగా స్పష్టంగా దరఖాస్తుదారునికి తెలియజేయాలని సూచించారు. ఇందుకు సంబంధించి రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ఈ నెల 27వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా జీపీవోలకు , జె ఎన్ టి యు ఆధ్వర్యంలో లైసెన్స్ డ్ సర్వేయర్లకు పరీక్ష పరీక్ష సజావుగా నిర్వహించాలన్నారు.

## చలో కలెక్టరేట్ ఉద్రిక్త

*భువనగిరి రూరల్ జూలై 22 ప్రభాతవార్త :*

పెండింగ్ లో ఉన్న ఎనిమిది వేల మూడు వందల కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వేలాది మంది విద్యార్థులతో చలో కలెక్టరేట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాల నుంచి వేల కోట్ల స్కాలర్షిప్ పెండింగ్లో ఉన్నా విడుదల చేయడంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని, గత పది సంవత్సరాలు పాలించిన బి ఆర్ఎస్ ప్రభుత్వం విడుదల చేయకుండా కాలయాపన చేసి ప్రభుత్వ విద్యారంగాన్ని బ్రస్టు పట్టించింది, నూతనంగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్నా అతి గతి లేదని,. విద్యార్థుల మీద పోలీసులు లాఠి చార్జ్ చేయడం సిగ్గుచేటు అని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇలాంటి



చర్యలు మానుకోవాలని లేనియెడల విద్యార్థులే ప్రతిఘటించాల్సిన పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు, కాసుల నరేష్, ఈర్ల రాహుల్ ,జిల్లా సహాయ కార్యదర్శి తీగుళ్ల శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు పుట్టల ఉదయ్, ధరావత్ జగన్, బుగ్గ ఉదయ్, ఈర్ల కార్తీక్, ఎండి నేహాల్, హిందు రాణి, గాయత్రి, శ్రావణ్ రెడ్డి, మైసూర్ల నరేందర్ మహేష్, సతీష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్రమాలపై సమగ్ర విచారణకు ఆదేశించాం

*భువనగిరి ,జులై 22 ప్రభాతవార్త:*

కొనుగోలు కేంద్రాలకు దాన్యం తేకపోయినా తెచ్చినట్లు రికార్డులు సృష్టించి ప్రభుత్వ నిధులను కాజేసిన బాధ్యులు ఏ స్థాయిలో ఉన్న ఉపేక్షించకుండా క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ జి .వీరారెడ్డి హెచ్చరించారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు.. బోగస్ రైతుల పేర్లు సృష్టించి జిల్లా అధికార యంత్రాంగాన్ని తప్పుదారి పట్టించిన సంఘటనలో బాధ్యులు ఎవరున్నారో విచారణలో బయటపడుతుందన్నారు. ఇటువంటి సంఘటనలు వలిగొండ మండలం తో పాటు బీబీనగర్ ,రామన్నపేట, చౌటుప్పల్, బుదాన్ పోచంపల్లి మండలాల్లో ఉన్నాయని విలేకరులు ఆయన దృష్టి కి తీసుకుపోగా దాన్యం కొనుగోలు వివరాలపై ప్రత్యేక విచారణ జరిపించి చర్యలు తీసుకోవడం తీసుకోవడం జరుగుతుందన్నారు. ధాన్యం తూకం వేసి మిల్లులకు పంపించే ట్రక్ షీట్లలో బోగస్ రైతు ల పేర్లు ఎందుకు నమోదు చేశారో, దాని వెనక ఎవరెవరి ప్రమేయం ఉందో, అందుకు బాధ్యులైన వారిని గుర్తించే పనిలో సంబంధిత శాఖల అధికారులు ఉన్నారన్నారు. రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసిన రికార్డుల మేరకు సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపే పనిలో నిమగ్నం అవడంతో అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి

## నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారోత్సవం

*భువనగిరి రూరల్ జూలై 22 ప్రభాతవార్త:*

భువనగిరి ఇన్నర్ వీల్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం మంగళవారం పట్టణ కేంద్రంలోని వివేరా హాల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా చైర్మన్ కె స్వర్ణ లత హాజరై నూతన కమిటీ తో ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రెసిడెంట్ గా ఈ లావణ్య, వైస్ ప్రెసిడెంట్ గా డాక్టర్ అశ్లేష సెక్రటరీగా వెంకమ్మ, ట్రెజరర్ గా పి స్వాతి, జాయింట్ సెక్రటరీగా భాగ్య, ఐఎస్ఓగా సుభాషిణి, ఎడిటర్ గా ఉమాదేవి ప్రమాణం చేశారు. అనంతరం నూతన కమిటీ ఆధ్వర్యంలో వికలాంగులకు సైకిల్ లు, ఆశ వర్కర్ లకు చీరాల పంపిణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ జయశ్రీ, సునీత, సుమిత్ర, రోటరీ, రెడ్ క్రాస్ సభ్యులు పాల్గొన్నారు.



## పలు మృతుల కుటుంబాల పరామర్శ

*.నూతనకల్.. జూలై 22 ప్రభాతవార్త*



..మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు కనకటి లక్ష్మయ్య, మండల పరిధిలోని తాళ్ళసింగారం గ్రామానికి చెందిన మాజీ రైతు కో ఆర్డినేటర్ గుండు లింగయ్య, యడవల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు బొడ్డు వెంకన్న మాతృమూర్తి, బిఆర్ఎస్ నాయకులు పిట్టల సూర్య కుమార్, గాజుల వెంకటయ్య, లింగంపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు కొరివి వీరయ్య లు ఇటీవల మృతి చెందగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ పరామర్శలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్, నాయకులు ఎస్ ఏ రజాక్, గాజుల తిరుమలరావు, గుగులోతు నర్సింగ్ నాయక్, మందడి సోమిరెడ్డి చూడి లింగారెడ్డి, కొచ్చర్ల బాబు, మహేశ్వరం మల్లికార్జున్, రేసు వెంకటేశ్వర్లు, బత్తుల విద్యాసాగర్, ఉప్పుల వీరు యాదవ్, కనకటి మహేష్, బిక్కి బుచ్చయ్య, ముగుల్ల వెంకన్న, మల్లయ్య, నరేష్, మృతుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాల నేపథ్యంలో మండల అధికారుల సమీక్ష సమావేశం

*నూతనకల్.. జూలై 22 ప్రభాతవార్త.*



.రానున్న వర్షాల నేపథ్యంలో మండల అధికారులతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించినట్లు మండల తహసిల్దార్ శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న ఒకటి రెండు రోజులలో వర్షాలు ఎక్కువగా కురిసే అవకాశం ఉన్నందున మండల అధికారులంతా గ్రామాలలో ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టేందుకు అధికారులతో దిశా నిర్దేశం చేసినట్లు వారు తెలిపారు. చెరువులు ఎంతవరకు నిండినవి, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, గ్రామాలలో శానిటేషన్, ఆరోగ్యం, రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాలపై సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో మండల అభివృద్ధి అధికారి సునీత, ఎంపీ ఓ శశికళ, ఎస్ హెచ్ ఓ, ఎం ఏ ఓ, మెడికల్ ఆఫీసర్, పి ఆర్ ఏ ఈ, ఇరిగేషన్ ఏఈ, హౌసింగ్ ఏఈ, అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు కాంగ్రెస్ మరోసారి మోసంమే

### మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్,

*భువనగిరి ,జూలై 22 ప్రభాతవార్త:*

తెలంగాణలో బీసీలకు న్యాయం చేయాలన్న విషయంలో కాంగ్రెస్ పార్టీ చూపిస్తున్న ద్వంద్వ వైఖరిపై బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్ తీవ్రంగా విమర్శించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశం నుంచి బీసీ డిక్లరేషన్ వరకు ప్రతి దశలోనూ కాంగ్రెస్ మోసపూరిత ధోరణి అవలంబించిందని ఆయన తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. బోనాల పండుగ సందర్భంగా మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ నివాసంలో నిర్వహించిన సమావేశంలో అందుబాటులో ఉన్న బీసీ నేతలతో కేటీఆర్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బీసీల పట్ల అనుసరిస్తున్న వైఖరి, విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా బిక్షమయ్యగౌడ్ మాట్లాడుతూకాంగ్రెసు ఉద్దేశపూర్వకంగా బీసీలను మోసం చేస్తోందని, కులగణన జీఓ నుంచి గణన ప్రక్రియ వరకూ కాంగ్రెస్ పార్టీ తప్పులు చేసి బీసీల సంఖ్యను తక్కువగా చూపించిందని ఆరోపించారు. “తాము తీసుకువచ్చిన చట్టానికి న్యాయస్థానాల్లో ఆమోదం లభించదని ముందే తెలిసినా మరోసారి ఆర్డినెన్స్ పేరిట కొత్త డ్రామాను ఆరంభించిందని ఆయన మండిపడ్డారు. బీసీ డిక్లరేషన్ పేరుతో ఇచ్చిన హామీల్లో ఒక్కటీ అమలు చేయకుండా కాంగ్రెస్ తీవ్ర అన్యాయం చేస్తోందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల కోసం తీసుకొచ్చిన పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసి, వాటి స్థానంలో కొత్త పథకాలు ప్రారంభించకపోవడం ద్వారా బీసీలపై నిస్పృహ చూపుతోందని నేతలు పేర్కొన్నారు. ఈ తీరు బీసీలకు నష్టం కలిగించే విధంగానే ఉందని విమర్శించారు. కులగణన అంశాన్ని శాస్త్రీయంగా చేపట్టాలని చెప్పే కాంగ్రెస్ పార్టీ.. తెలంగాణలో చేసిన లోపభూయిష్ట సర్వేను జాతీయ నమూనాగా చెప్పి, కేంద్రానికి తప్పుదోవ పట్టించడమే కాకుండా, జాతీయ స్థాయిలో అబద్ధాల ప్రచారానికి తెరలేపిందని ఆయన ఆరోపించారు.

# లింగ నిర్ధారణ చట్ట రీత్యా నేరం

**..అర్హత లేని ,హాస్పిటల్స్, డయగ్నస్టిక్ సెంటర్ లు నిర్వహించరాదు.**

**ప్రైవేట్ హాస్పిటల్ జన్మించిన వారి వివరాలు హెచ్ ఎం ఐ ఎస్ పోర్టల్ లో నమోదు చేయాలి**

**.జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.జిల్లా జడ్జి ,లక్ష్మి శారద.**

సూర్యాపేట జూలై 22 ప్రభాతవార్త:

లింగ నిర్ధారణ చేయటం చట్ట రీత్యా నేరమని అది ఎవరు చేసిన, ఎవరు సహకరించిన చట్టరీత్యా తీవ్ర పరిణామాలకి గురి కావాల్సి వస్తుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్ నందు నిర్వహించిన డిస్ట్రిక్ట్ రిజిస్ట్రేషన్ ఆధారిటీ కమిటీలో జిల్లా జడ్జి లక్ష్మి శారద, జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పి సి పి ఎన్ డి టి చట్టం, క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్ ల ప్రకారం అర్హత లేని వారు హాస్పిటల్స్, డయాగ్నస్టిక్ సెంటర్ లు నిర్వహించరాదు అని ఆదేశించారు. వైద్య అధికారులు తనిఖీ లు చేసినప్పుడు అర్హత లేని వారు నిర్వహిస్తే ఆ సెంటర్ అనుమతి రద్దు చేయాలని అలాగే ఎక్విప్మెంట్ సీజ్ చేయాలని సూచించారు.జిల్లాలో 44 స్కాన్ సెంటర్ లు



పని చేస్తున్నాయని, అర్హత లేకుండా నిర్వహిస్తున్న మూడు స్కాన్ సెంటర్ లను సీజ్ చేయటం జరిగిందని వారిని చట్టం ప్రకారం కోర్ట్ కి అప్పగించాలని ఆదేశాలు ఇవ్వటం జరిగింది.క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్ ప్రకారం బిల్డింగ్ అనుమతులు, ఫైర్ డిపార్ట్మెంట్ అనుమతులు ఉన్న వాటికే హాస్పిటల్ కి అనుమతి ఇవ్వాలని, ధరల పట్టిక ప్రతి హాస్పిటల్ లో అలాగే డయాగ్నస్టిక్ కేంద్రాలలో ప్రదర్శించాలని సూచించారు.ప్రైవేట్ హాస్పిటల్ లో జన్మించిన వివరాలు హెచ్ ఎం ఐ ఎస్ పోర్టల్ లో ప్రతి ఒక్కరి వివరాలు నమోదు చేయాలని సూచించారు.జిల్లా జడ్జి లక్ష్మి శారద మాట్లాడుతూ గర్భస్రావం చేస్తున్నా హాస్పిటల్స్ లను, లింగ నిర్ధారణ చేస్తున్నా స్కానింగ్ సెంటర్ లను అధికారులు గుర్తించి వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని, పి సి పి ఎన్ డి టి యాక్ట్ పై ప్రజలకి లీగల్ అవేర్నెస్ కల్పిస్తామని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పి రవీందర్ రెడ్డి, డి ఎం హెచ్ ఓ పి చంద్రశేఖర్, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ జి, పి ఓ డి ఆర్ ఎ చంద్రశేఖర్, పినాజియా, ఐ ఎం ఎ మెంబర్ ఆనంద్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**. మండల ప్రత్యేక అధికారి సీతారాం నాయక్**

మోతె..జూలై 22 ప్రభాత వార్త..



వానకాలం సీజన్ లో అన్ని శాఖల అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలనిమండల ప్రత్యేక అధికారి సీతారాం నాయక్ అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల్ లెవెల్ ఆఫీసర్లు , గ్రామ పంచాయతీ కార్యదర్శుల తో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు . భారీ వర్షాలు, వరదల వల్ల గాని.. సీజనల్ వ్యాధుల వల్లగాని ఎక్కడ ఎలాంటి ప్రాణ ,ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ అని, అర్హులందరికీ పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వెంకన్న, ఎంపీడీవో ఆంజనేయులు, వైద్య అధికారి డాక్టర్ రాజేష్, ఇరిగేషన్ ఏఈలు పంచాయతీరాజ్ ఏఈ , మిషన్ భగీరథ ఏఈ , రూరల్ వాటర్ సప్లై ఏఈ, వెటర్నరీ డాక్టరు, మెడికల్ ఆఫీసర్, గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు

# సంక్షేమ ఫలాలు నిజమైన పేదల దరికిచేర్చాలి

**వీడియో కాన్ఫరెన్స్ లో స్పష్టం చేసిన రాష్ట్ర మంత్రులు**

భువనగిరి, జూలై 22 ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పలు అభివృద్ధి,సంక్షేమ పథకాలు పేద ప్రజలకు చేరే విధంగా తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం ఉదయం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వివిధ శాఖల ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు, విభాగాధిపతులతో అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షి ంచారు....ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ముఖ్యకార్యదర్శులు నదీమ్, ఎన్. శ్రీధర్, దానకిషోర్, నవీన్‌మిట్టల్, యోగితారాణా, క్రిస్టినా చొంగ్తూ, కార్యదర్శులు లోకేశ్‌కుమార్, జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్, విపి గౌతమ్, పిసిసిఎఫ్ సువర్ణ, ఇ.శ్రీధర్, సృజన, ఇతర అధికారులు పాల్గొన్నారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, భూభారతి, వివిధ రెసిడెన్షియల్ స్కూళ్లలో భోజన, మౌలిక వసతుల ఏర్పాటు, వనమహోత్సవంలో మొక్కలు నాటడడం,మహాలక్ష్మి పథకం తదితర అంశాలపై సమీక్ష చేశారు. రాష్ట్ర మంత్రులు వివిధ అంశాల వారీగా జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వ లక్ష్యాల మేరకు కలెక్టర్లు, అధికారులు నిర్విరామంగా కృషి చేయాలని తెలిపారు.

ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాపాలనలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టిందని, క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్లు, అధికారులు ముఖ్య పాత్ర పోషించాలని, పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న ఎన్నో పథకాల ఫలితాలను వారికి అందే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, దానికనుగుణంగా కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని మంత్రులు స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి ఆదేశాలకనుగుణం సాంఘిక, బిసి, మైనారిటీ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, హాస్టళ్లలో నిర్వాహణపై ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి వారంలో ఒక్కరోజు అధికారులందరూ ఆ హాస్టళ్లలో బస చేయాలని కలెక్టర్లను మంత్రులు ఆదేశించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లకు వీటి నిర్వాహణపై పలు సూచనలు చేశారు. ఇళ్ల నిర్మాణంలో ఇసుక కొరత లేకుండా కలెక్టర్లు తగు చర్యలు తీసుకోవాలని, ఇసుక రవాణాలో లబ్ధిదారుడినికి ఉచితంగా అందజేయాలని, ఇసుక రవాణా విషయంలో లబ్ధిదారునికి ఎలాంటి భారం కలుగకుండా చూడాలని కలెక్టర్లను మంత్రి ఆదేశించారు. ప్రతి వారం దీనిపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రగతిని సమీక్షి స్తానని మంత్రి తెలిపారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయిలో విరివిగా మొక్కలు నాటాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, జెడ్పీ సీఈవో శోభారాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, హౌసింగ్ పీడీ విజయసింగ్, జిల్లా వైద్యాధికారి మనోహర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాలను పరిశీలించిన కలెక్టర్

మిర్యాలగూడ. జూలై 22 ప్రభాతవార్త



ఎమ్మార్పీ ధరల కంటే అధిక ధరలకు ఎరువులను అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరించారు. మంగళవారం సాయంత్రం మిర్యాలగూడ పట్టణంలోని పలు ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టాకు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఎరువుల దుకాణంలో స్టాక్ బోర్డు, ధరల పట్టిక ఉంచాలని సూచించారు. రైతులకు ఇబ్బంది లేకుండా యూరియా అందించాలన్నారు. ఈపాస్ ద్వారానే యూరియా రైతులకు ఇవ్వాలని కోరారు. ఆమె వెంట సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, తాసిల్దార్ సురేష్ కుమార్ ఇన్చార్జి ఏడిఏ సైదా నాయక్, ఏవోలు రుసేంద్రమని తదితరులు ఉన్నారు.

# అర్హులందరికీ రేషన్ కార్డులను అందిస్తాం

**దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ, తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీ కాంగ్రెస్సే**

**కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు నిజమైన న్యాయం : మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి**

చౌటుప్పల్, జూలై 22 ప్రభాతవార్త

కొత్త రేషన్ కార్డుల కోసం ఏళ్ల తరబడి ఎదురు చూస్తున్న లబ్ధిదారులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని, అర్హులైన ప్రతి పేదోడికి రేషన్ కార్డును అందించేందుకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతుందని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీకి చెందిన లబ్ధిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిన నూతన రేషన్ కార్డులను మంగళవారం ఎమ్మెల్సీ నెలికంటి సత్యం, జెసి వీరారెడ్డిలతో కలిసి రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం తెచ్చింది కాంగ్రెస్సే.. తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించింది కాంగ్రెస్ పార్టీనే అన్నారు. ప్రతి అర్హుడికి రేషన్ కార్డును అందించి సన్నబియ్యం ఇచ్చి వారి కడుపు నింపాలన్నదే మా లక్ష్యమన్నారు. గత ప్రభుత్వం రేషన్ కార్డుపై నాణ్యత లేని దొడ్డు బియ్యం ఇచ్చేదని, లబ్ధిదారులు తినక దళారుల చేతుల్లోకి వెళ్లేదన్నారు. నేడు సన్నబియ్యం పంపిణీ చేస్తున్న నాటి నుంచి దళారి వ్యవస్థను అరికట్టడం జరిగిందన్నారు. గత ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడం కోసం పాటుపడుతుందన్నారు. ఈ సందర్భంగా మహిళా సంఘాలకు వివిధ బ్యాంకుల ద్వారా మంజూరు అయిన రూ.10 కోట్ల రుణాలను వారు పంపిణీ చేశారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి అర్హుడికి సంక్షేమ పథకాలను అందించేలా అధికారులు పాటుపడాలన్నారు. ఎమ్మెల్సీ నెలికంటి సత్యం మాట్లాడుతూ గత ప్రభుత్వం కొత్త రేషన్ కార్డు ఇవ్వకపోవగా ఉన్న కార్డులో సైతం కుటుంబ సభ్యుల పేర్లు ఎక్కించలేదన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం పేదల అవసరాలను గుర్తించి రేషన్ కార్డులను మంజూరు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జీ.వీరారెడ్డి, ఆర్డీఓ వెల్మ శేఖర్‌రెడ్డి, తహశీల్దార్ వీరాబాయి, మున్సిపల్ కమిషనర్ గుత్తా వెంకటరాంరెడ్డి, ఆర్ఐలు బాణాల రాంరెడ్డి, సుధాకర్‌రావు, మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, సీనియర్ నాయకులు పబ్బు రాజుగౌడ్, చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, కొయ్యడ సైదులుగౌడ్, కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, బాబా షరీఫ్, బొబ్బిళ్ల మురళి, అంతటి బాలరాజు, బోడిగె బాలక్రిష్ణగౌడ్, కాంకెట్టి భాస్కర్‌గుప్తా, మొగుదాల రమేష్‌గౌడ్, కంచరకుంట్ల రాంరెడ్డి, చింతల సాయిలు, బోయ దేవేందర్, సుర్వి నర్సింహా, బొంగు జంగయ్యగౌడ్, బత్తుల విప్లవ్‌కుమార్, పస్తం గంగరాములు, పాశం సంజయ్‌బాబు, తడక కిరణ్, గోశిక రవి, గుండు మల్లయ్యగౌడ్, కొండూరు వెంకన్న, కానుగుల వెంకటయ్య, గుర్రం నర్సింహా, ఊదరి నర్సింహా తదితరులున్నారు.

